ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 172 పేజీలు : 10+4 వెల : 6.50



రెండోరోజూ మణిపూర్‌పై దద్దరిల్లిన పార్లమెంటు 2లో

లలిత సంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇకలేరు 2లో




వరద ప్రవాహం పెరగడంతో కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసిన దృశ్యం



శుక్రవారం భద్రాచలం వద్ద నిలకడగా వరద గోదావరి

## భారీ వర్షసూచన

### 24న మరో అల్పపీడనం

### జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఈ నెల 24వ తేదీన ఇంకో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. తాజాగా ఒడిశా తీర ప్రాంతాన్ని ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో గురువారం ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ≫2

# గేటెత్తిన వరద..

### మూసీ, కడెం, హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తివేత

### స్వర్ణజలాశయం, కాళేశ్వరంలో పెరుగుతున్న నీటిమట్టాలు

### మంజీర, హరిద్రా నదులలో ఉధృతంగా వరద

**హైదరబాద్ జులై 21 ప్రభాతవార్త :** కుండపోత భారీ వర్షాలతో తెలంగాణలోని వాగులు వంకలు ఉరకలెత్తి ప్రవహిస్తుండటంతో నీటిపారుదల ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. గోదావరి నది కందకుర్తి నుంచి ఉగ్రరూపంలో కదలి వస్తున్నది. కందకుర్తి త్రివేణిసంగమం కలిసే చోట మంజీరా, హరిద్ర నది నుంచి వరద పోటేత్తున్నది. దీనితో ఎస్సారెస్పీకి 92,590 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఎస్సారెస్పీ గరిష్ట నీటి మట్టం 1091 అడుగులు కాగా 1076.10 అడుగులకు ప్రస్తుత నిలువ చేరింది. శుక్రవారం మధ్యాహ్నాం వరకు 42.452 టిఎంసిల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉంది. కడెంనారాయణరెడ్డి జలాశయంగేట్లు మొరాయించడంతో 18 గేట్లకు గాను తొమ్మిది గేట్లు మాత్రమే తెరిచారు. ఇందులో మూడు గేట్లు స్థానిక యువత సహకారంతో హ్యాండిల్ ద్వారా ఎత్తగలిగారు. గేట్లుఎత్తే సమయంలో సిబ్బందిపై ఒక్కసారి తేనెటీగలు దాడిచేయడంతో నీటిపారుదల సిబ్బంది ముగ్గురికి గాయాలైనాయి.

శుక్రవారం ఉదయంనుంచి పెద్ద ఎత్తున కడెం ప్రాజెక్టుకు అత్యధికంగా వరద వస్తున్నది. శుక్రవారం మధ్యాహ్నాం వరకు ఒకలక్షా 70వేల క్యూసెక్కుల వరద వస్తుండటంతో అదే స్థాయిలో దిగువకు వరదను వదిలి వేస్తున్నారు. నిర్మల్‌జిల్లా స్వర్ణ జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతుంది ప్రస్తుతం 1177 అడుగు మట్టంలో నీరు వచ్చిచేరింది. గరిష్ట నీటిమట్టం 1189అడుగులు స్వర్ణలో నీరు నిల్వ చేసేసామర్థ్యం కలిగి వుంది. శ్రీపాద ≫2



## అన్ని జలాశయాల వద్ద భద్రత పెంపు

### మంత్రులు, ఉన్నతాధికారుల సమీక్షలో సిఎం ఆదేశం

### విద్యాసంస్థలకు నేడు కూడా సెలవు

# ముంపు ప్రాంతాలపై సదా అప్రమత్తం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జు లై21:** గత మూడు రోజులుగా అల్పపీడనం, షియర్ జోన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ వర్షాలకు గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వల్ల 43 అడుగులను దాటి... మొదటి ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేశారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో జలకళ సంతరించుకుని... గేట్లను ఎత్తి నీటిని దిగువకు పంపిస్తున్నారు. దీంతో దిగువ ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిలో వరదల పరిస్థితి, భద్రాచలం వద్ద ముంపు పరిస్థితిపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆరా తీశారు. ప్రాణహిత తదితర నదలు ద్వారా కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో చేరుతున్న వరద గురించి సిఎం ఆరాతీశారు. కాగా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, భద్రాచలం వద్ద వరదను అంచనా వేస్తూ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వుంటూ సహాయక చర్యలకోసం సిద్ధంగా ఉన్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సిఎం కెసిఆర్‌కు వివరించారు. శని, ఆది వారాలలో కూడా భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సిఎం ఆదేశించారు.

సిఎం వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి, సిఎస్ శాంతికుమారి,వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పువ్వాడ అజయ్‌తో ఫోన్‌లోమాట్లాడిన సిఎం... భద్రాచలంవద్ద పరిస్థితినిఅడిగి తెలుసుకున్నారు. వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశం ≫2

# ఫాంహౌస్‌లోనే కెసిఆర్ అరెస్టు తథ్యం



శుక్రవారం బిజెపి కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డికి స్వీట్ తినిపిస్తున్న బండి సంజయ్. చిత్రంలో తరుణ్‌చుగ్, రఘునందన్‌రావు తదితరులు

### కుటుంబ, అవినీతి సర్కారుకు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం

### 24న డబుల్‌బెడ్ ఇళ్లకోసం ధర్నా, 25న ఇందిరా పార్కు వద్ద నిరసన

### రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జులై 21 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబాన్ని ఫాంహౌజ్‌లోనే అరెస్టు చేస్తామని... ఆ సమయం ఆసన్నమైందని, రోజులు లెక్క పెట్టుకోవాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హెచ్చరించారు. వెయ్యి మంది కెసిఆర్‌లు... లక్ష మంది ఓవైసీలు, రాహుల్ గాంధీలు వచ్చినా 2024లో మోడీ గెలుపును అడ్డుకోలేరని ధీమా వ్యక్తంచేశారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంటి నుంచి భారీ కాన్వాయ్‌తో బయలుదేరి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత అంబర్‌పేటలోని మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు చింతల, ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్‌తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత బషీర్‌బాగ్ శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్‌బినగర్ స్టేడియం ఎదురుగా ఉన్నబాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి నివాళులు అర్పిం ≫2

## గెస్టు లెక్చరర్లను కొనసాగించాలి

### కొత్తగా జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్టు లెక్చరర్లను యధావిధిగా కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. కొత్తగా గెస్టు లెక్చరర్లను కొనసాగించడం కోసం ఇంటర్ విద్య కమిషనర్ కొత్తగా జారీ చేసిన మార్గదర్శకాలను రద్దు చేసి.. ఇప్పటి వరకు కొనసాగిన గెస్టు లెక్చరర్లను యధావిధిగా కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కొత్తగా గెస్టు లెక్చరర్లను తీసుకోవడం కోసం ఇంటర్ విద్యా కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేయడంతో.. తాము గత 10 సంవత్సరాలుగా గెస్టు ≫2


## వివేకా హత్యకు అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర

### ఛార్జిషీటులో వెల్లడించిన సిబిఐ, 259వ సాక్షిగా షర్మిల

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్యకు కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కలిసి కుట్ర పన్నారని సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో వుంది. గత జూన్ నెల 30వ తేదీన ఈ ఛార్జిషీట్‌ను సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేయగా దీనికి సంబంధించిన విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.

ఈ ఛార్జిషీట్‌లో అనేక అంశాలను ప్రస్తావించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో వై.ఎస్ షర్మిల వాంగ్మూలాన్ని తీసుకోవడంతో పాటు ఆమెను 259వ సాక్షిగా పరిగణించారు. ఆమెతో పాటు ఎపి సిఎం జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి, ఎపి విశ్రాంత సిఎస్ అజయ్ కల్లాం సహా మరికొందరి సాక్ష్యాలను సిబిఐ తన ఛార్జిషీట్‌లో పొందు పరిచింది. వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో గత నెల దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని అంశాలు రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్నాయి.

వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిల పాత్ర వుందని మొదటి నుంచి చెబుతూ వచ్చిన సిబిఐ దీనికి అనుగుణంగానే ఛార్జిషీట్‌లో వీరి గురించి అనేక వివరాలను పొందుపరచింది. వివేకా హత్యకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారనేది ముమ్మాటికీ వాస్తవమని, ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద వున్నాయని సిబిఐపేర్కొంది. వివేకా హత్యకు కుట్ర పన్నడంతో పాటు సాక్ష్యాల చెరిపివేతకు అవినాష్‌రెడ్డి, భాస్కర్ రెడ్డిలు పాల్పడ్డా ≫7




మహిళలపై దుశ్చర్యలకు నిరసనగా మణిపూర్‌లో గిరిజనులు శుక్రవారం భారీ ప్రదర్శన జరిపిన దృశ్యం

# రెండోరోజూ మణిపూర్‌పై దద్దరిల్లిన పార్లమెంట్

**న్యూఢిల్లీ,జులై 21:** మణిపూర్ ఘటనపై రెండోరోజుకూడా పార్లమెంటు ఉభయసభలు దద్దరిల్లాయి. మొట్టమొదటిసారి లోక్‌సభలో ప్రతిపక్ష కూటమి తరపున ఇండియా ప్లకార్డులప్రదర్శన నిర్వహించారు. మణిపూర్ ఘటనపై సమగ్ర చర్చజరగాలని ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు పదేపదే నిరసన తెలిపారు. దీనితో ఉభయసభలు రెండోరోజుకూడా వాయిదాపడ్డాయి. సభాప్రారంభం కాగానే విపక్ష పార్టీలసభ్యులు వెంటనే లేచి నిలుచుని నిరసనప్రకటించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ మణిపూర్ హింసపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. అయినా కూడా విపక్ష సభ్యులు కాంగ్రెస్, డిఎంకె, వామపక్షాలకు చెందినసభ్యులు నినాదాలుచేస్తూ స్పీకర్‌వైపు చూసి మాట్లాడుతూ మణిపూర్‌లో రక్తపాతం జరుగుతోందని ధ్వజమెత్తారు. స్పీకర్ జోక్యంచేసకుని విపక్ష సభ్యులు నినాదాలుచేయకూడదని, వీటివల్ల సమస్యకు పరిష్కారం లభించదని అన్నారు. సభ సజావుగా సాగడం మీకు ఇష్టం లేదా, ప్రశ్నోతరాల సమయం మీకు అవసరం లేదా అని స్పీకర్ ఓం బిర్లాప్రకటించారు. ఈతరహా విధానం మంచిది కాదని, చర్చలద్వారానే పరిష్కారం లభిస్తుందని అన్నారు. సభలో సభ్యులు నినాదాలు చేస్తుండగానే ఓంబిర్లా రక్షణ మంత్రిని మాట్లాడాలనికోరారు. రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో డిప్యూటి నేతగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఆయన మాట్లాడుతూ మణిపూర్ సంఘటనలపై చర్చకు తాము సిద్ధమేనని చెప్పారు. అఖిలపక్ష సమావేశంలో కూడా తాను చర్చలు జరగాల్సిందేనని చెప్పానని, అయితే ప్రతిపక్షం అనవసరంగా సమస్యలు సృష్టిస్తోందని మండిపడ్డారు. మణిపూర్ పరిస్థితిపై చర్చలకు తాము సిద్ధమేనని చెప్పినా ప్రతిపక్షాలు నిరసన తెలుపుతున్నాయని అన్నారు. మణిపూర్‌పట్ల ప్రతిపక్షం సీరియస్‌గా పరిగణించడంలేదని తెలుస్తోందని, కేవలం రాజకీయంకోసమే ఇలా వ్యవహరిస్తున్నాయని ప్రకటించారు. విపక్షాలు మణిపూర్ పరిస్థితిని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విపక్షాలకు చర్చ అవసరం లేనట్లుగా ఉందని, స్పీకర్ ఓంబిర్లా చెప్పారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం అయిన వెంటనే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకువచ్చి నినాదాలు చేసారు. లోక్‌సభలోప్రధాని ఉండాలని వారు డిమాండ్‌చేసారు. స్పీకర్‌స్థానంలో ఉన్న రాజేంద్ర అగ్రవాల్ మాట్లాడుతూ సభ్యులు వెంటనే తమతమ స్థానాలకు వెళ్లాలనికోరారు. నిరసనలో భాగంగాసభ్యులు ప్లకార్డులు కూడాప్రదర్శించారు. ఎంతోముఖ్యమైన, సున్నితమైన సమస్య అని సభలో చర్చిద్దామని పేర్కొన్నారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రహ్లాద్‌జోషి కూడా చర్చకు సిద్ధమేననిప్రకటించారు.

# ఫాంహౌస్‌లోనే కెసిఆర్ అరెస్టు తథ్యం

≫ చిన తరువాత ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, పబ్లిక్ గార్డెన్ వద్ద ఉన్న సర్థార్‌వల్లబాయ్ పటేల్ విగ్రహానికి నివాళులుఅర్పించారు. గన్‌పార్కు వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి అక్కడి నుంచి పార్టీ కార్యాలయానికి వెళ్లారు. వేదపండితుల ఆశీర్వచనం మధ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై విమర్శలు గుప్పించారు. నయా నిజాం తరహాలో పాలన చేస్తున్నారంటూ దుయ్యబట్టారు. కుటుంబ, అవినీతి సర్కారుకు వ్యతిరేకంగా మా పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటే అందుకే హస్తం పార్టీకి విలువైన స్థలం పార్టీ భవనం కోసం ఇచ్చిందన్నారు. తెలంగాణాకు మేం ఏం చేశామో, మూడు గంటల పాటు ప్రజెంటేషన్ ఇచ్చామని, దీనిపై ఇప్పటి వరకు సమాధానం లేదన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఇవాళ కేంద్ర మంత్రిగా నాల్గవ సారి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ తనకు అవకాశం కల్పించిందన్నారు. వెయ్యిమంది కెసిఆర్‌లు, లక్ష మంది ఓవైసిలు వచ్చినా, వేల మంది రాహుల్‌గాంధీలు వచ్చిన మోడిని ఢీ కొట్టలేరు, బిజెపిని ఓడించలేరన్నారు. తెలంగాణలో జన ప్రభంజనం రానుంది, నిశ్శబ్ద విప్లవం వస్తుందన్నారు. ఇందులో బిఆర్ఎస్, కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ఆటమొదలైందని, బిఆర్ఎస్‌ను ఓడించాలని తెలంగాణ ప్రజలు ఫిక్స్ అయ్యారన్నారు. అమరవీరుల ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పాటే మా లక్ష్యం అన్నారు. సిద్ధాంతం దేశం కోసం పనిచేసే పార్టీ అందుకే ప్రజల నుంచి మద్దతు యేటేటా పెరుగుతుందన్నారు. రజాకార్లను తరిమిన తెలంగాణ గడ్డ ఇదని, నీ డబ్బు, అధికారం, పోలీసులు మా పోరాటాన్ని ఆపలేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానిన ఆబిడ్స్ చౌరస్తాలో పాతరేసేవరకు నిద్రపోయేది లేదన్నారు. కష్టపడి పనిచేసే బిజెపిలో ఏదో ఒక రోజు తప్పకుండా అవకాశాలు వస్తాయన్నారు. ప్రజా సమస్య లపై ఎన్నిసార్లు అరెస్టైనా, జైళ్లకు వెళ్లినా అలిసి పోలేదన్నారు. మోడీ నాయకత్వాన్ని ప్రపంచ కోరు కుంటుందన్నారు. ప్రతి కార్యకర్త అందుకు గర్వపడి విశ్వాసంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంద న్నారు. అవినీతికి వ్యతిరేకంగా, కుటుంబ పార్టీలకు వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. 1200 మంది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానాలు చేసుకుని యావత్తు తెలంగాణ పోరాడితే వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలోకి వెళ్లిందన్నారు.

బాటసింగారంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిశీలనకు వెళ్తాం అంటే హౌజ్ అరెస్టు చేస్తున్నారన్నారు. హౌజ్ అరెస్టు సంస్కృతి దేశంలో ఎక్కడా లేదు, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను బిఆర్ఎస్ సర్కారు కాలరాస్తుందన్నారు. మేము అందరం పోరాటాలు చేస్తేనే, నువ్వు కుర్చీలో కూర్చున్నావ్ కెసిఆర్ అన్నారు. పార్లమెంటులో మా ఎంపిలు మద్దతు ఇస్తే ఖుర్చీలో కూర్చున్నావన్నారు. కెసిఆర్ కుటుంబాన్ని ఫాంహౌజ్‌లో అరెస్టు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం రానున్న రోజుల్లో అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 24న డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ధర్నాకు పిలుపునిస్తున్నామని, 25న ఇందిరా పార్కు వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపడతామన్నారు. 2018 నుంచి కొత్త పెన్షన్లు రాలేదని, పెన్షన్లు ఇచ్చే వరకు బిజెపి పోరాటంచేస్తుందన్నారు. తొమ్మిది సంవత్సరాలు రేషన్ కార్డులు ఇచ్చే సోయి లేదని, సిఎం కెసిఆర్‌కు ఇది దేశానికి ఆదర్శమా అంటూ పిలుపునిచ్చారు. 100 రోజుల్లో ప్రతి రోజు ప్రజల పక్షాన మేము నిలబడి వారి మద్దతు కూడగడతామన్నారు. నేను అధ్యక్షుడిని మాత్రమే అందరం కలిసి పోరాటంచేస్తామన్నారు.



శుక్రవారం వలిగొండ మండలంలోని మూసీ నది వంతెనపై ప్రవహిస్తున్న వరదనీరు

# గేటెత్తిన వరద..

≫ ఎల్లంపల్లి ప్రాజెక్టు 15.37 టిఎంసిల నీరు ఉంది. దీని గరిష్ట నీటి నిల్వసామర్థ్యం 20.175 టిఎంసిలు. ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో గోదావరి వరద కారణంగా 9.980 అడుగులో నీటి మట్టం నిలిచి వుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్మీ బ్యారేజికి ప్రాణహిత నుంచి 4,87,560 క్యూసెక్కుల వరద నీరు వస్తుంది, అదే స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజిలో 3.2 టిఎంసిల నీటినిల్వను క్రమంగా తగ్గిస్తున్నారు. అన్నారం బ్యారేజి రెండు గేట్లు ఎత్తి 1024 క్యూసెక్కుల నీరు కిందకు వదులుతున్నారు, పార్వతి బ్యారేజిని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సందర్శించారు. భద్రాచలంలో గోదావరి ప్రవాహం కొనసాగుతున్నది. అయితే క్రమంగా తగ్గిపోతున్నదని అధికారులు చెబుతున్నారు. భద్రాచలంలో గురువారం రాత్రి 44.30 అడుగుల ఎత్తులో ప్రవహించిన గోదావరి లక్ష్మీ సమ్మక్క బ్యారేజిల నుంచి నీటి ప్రవాహం తగ్గడంతో శుక్రవారం మధ్యాహ్నం 42.7 అడుగులకు చేరింది. నిజామ్ సాగర్‌కు 28500 క్యూసెక్కులు వరద వస్తున్నది. 17.802 టిఎంసిల గరిష్ట నీటి నిలువ సామర్థ్యం కలిగిన నిజామ్ సాగర్ ప్రాజెక్టుకు 6.014 టిఎంసి నీరువచ్చి చేరింది. కౌసాల్ నాలా ప్రాజెక్టులో1.237 టిఎంసిలకు గాను 0.890 టిఎంసిల నీరు వరదతో వచ్చిచేరింది. హిమాయత్‌సాగర్ నిండుకుండలా మారింది. రెండు గేట్లు ఎత్తి 700 క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. హిమాయత్‌సాగర్‌కు 1200 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోవుంది. ఈ జలాశయంలో 1761.2 అడుగుల నీరు వుంది. ఉస్మాన్ సాగర్‌లో కూడా వరద వస్తున్నది 1790 అడుగల గరిష్ట నీటి మట్టం వుండాల్సివుండగా ఇక్కడ ప్రస్తుతం 1784.7 అడుగుల నీరు వుంది.

యాదాద్రి భువనగరి జిల్లాలతో పాటు హైదరాబాద్ పరిసరాల్లో కురుస్తున్న వర్షాలతో మూసి నది కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనితో నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలం వద్ద మూసి ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతోంది. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. మూసి ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 645అడుగులు కాగా 642.20 అడుగులకు నీరు చేరింది. నీటిపారుదల శాఖ అధికారులు 4గేట్లు రెండు ఫీట్ల మేరకు పైకి ఎత్తి దిగువకు 4977 కూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేని వర్షాలతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల జలదిగ్బంలో చిక్కుకుంది. ఆలయ సమీపంలో వున్న వనదుర్గా ప్రాజెక్టు పొంగి పొర్లుతున్నది. వరదనీటిలో కూడా అర్చకులు గర్భగుడిలోకి వెళ్ళి అమ్మవారి నిత్యపూజలు చేశారు.

# రాష్ట్రంలో భారీగా ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు ప్రారంభం

## విధివిధానాల కోసం రామకృష్ణారావు అధ్యక్షతన కమిటీ : సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జులై21:** రాష్ట్రంలో వరిధాన్యం దిగుబడి మరో కోటీ టన్నులకు పెరిగి 4 కోట్ల టన్నులకు చేరుకునే అవకాశాలుఉన్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర వ్యవసాయ విధానంలో భాగంగా ఫుడ్ ప్రాసెస్ కంపెనీలను స్థాపించాలని నిర్ణయించినట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇందులో భాగంగా మిల్లింగ్ కెపాసిటీని పెంచే దిశగా రాష్ట్రంలో కొనసాగుతున్న మిల్లులకు అదనంగా మరిన్ని అధునాతన రైస్ మిల్లులను అందుబాటులోకి తెచ్చి రాష్ట్ర వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ పునరుద్ఘాటించారు. ఇందుకు సంబంధించి శుక్రవారంనా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సిఎం కెసిఆర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిల్వ ఉన్న 1 కోటీ 10 లక్షల టన్నుల వరిధాన్యం, 4లక్షలటన్నుల బియ్యాన్ని తీసుకోకుండా ఎఫ్‌సిఐ పలురకాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతున్నదని పేర్కొన్నారు. అదీగాక ఇప్పుడు మరింత వరి ధాన్యం దిగుబడి కానున్న పరిస్థితుల్లోమ రైతు పండించినమ వరి పంటను పలు రకాల ఆహార ఉత్పత్తులుగా మలిచి, ఇతర రాష్ట్రాలకు,ఇతర దేశాలకు ఎగుమతి చేసి రైతుకు మరింత లాభం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిమ విధి విధానాల ఖరారు కోసం కమిటీని సిఎం ప్రకటించారు. అర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షులుగా, సిఎం కార్యదర్శి స్మితా సబర్వాల్,ఐటీ ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్,సివిల్ సప్లయ్స్ కమిషనర్ అనిల్‌కుమార్, టిఎస్ ఐపిసి ఎండీ నర్సింహారెడ్డి సభ్యులుగా కొనసాగుతారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:21/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 689123
2nd Prize Rs.7000/- 76110
3rd Prize Rs.3500/-
14261 22915 27554 31521 33756
53639 58742 65129 67622 72590
4th Prize Rs.200/-
0253 0347 0982 1327 1362 2827 4109
5172 5670 6170
5th Prize Rs.100/-
0781 0833 2729 3340 3503 4384 7699
7867 7887 8453
6th Prize Rs.50/-
0004 0980 3107 4436 5822 7171 9115
0078 1408 3444 4449 5858 7174 9138
0081 1667 3468 4453 5865 7292 9252
0091 1698 3483 4594 5891 7592 9268
0115 1783 3522 4636 5898 7618 9328
0190 1797 3759 4772 6067 7637 9535
0214 2040 3761 4873 6174 7725 9574
0313 2362 3777 4898 6177 8142 9612
0331 2583 3792 4943 6549 8150 9686
0395 2615 3875 5253 6563 8170 9763
0517 2877 4165 5349 6775 8203
0565 3006 4298 5434 6834 8532
0694 3010 4333 5600 6890 8627
0791 3046 4345 5665 6922 8974
0954 3100 4348 5783 6993 9072

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 193852
2nd Prize Rs.7000/- 44580
3rd Prize Rs.3500/-
03989 16892 28665 32125 57800
60379 62803 66174 69763 88806
4th Prize Rs.200/-
0221 1129 1375 5166 5427 6323 6485
7167 8501 8564
5th Prize Rs.100/-
1439 2342 2599 3270 3527 4447 6284
9012 9546 9826
6th Prize Rs.50/-
0435 2373 3570 5031 6290 7395 8975
0576 2381 3597 5082 6466 7559 9253
0612 2562 3678 5113 6587 7646 9260
0642 2573 3779 5156 6601 7740 9265
1012 2645 3801 5260 6691 7751 9331
1081 2648 4018 5312 6764 7805 9473
1183 2780 4107 5320 6801 7910 9711
1185 2915 4243 5366 6861 7978 9750
1695 2931 4286 5542 6917 8286 9804
1697 3004 4585 5549 7016 8322 9811
1762 3089 4687 5577 7037 8366
1926 3152 4774 5592 7039 8432
1976 3352 4890 5641 7042 8509
2113 3473 4954 5879 7375 8754
2116 3528 4972 6188 7386 8814

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:21/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 756779
2nd Prize Rs.7000/- 36171
3rd Prize Rs.3500/-
08617 13264 21296 35833 54745
63480 64671 69735 77615 81449
4th Prize Rs.200/-
0055 0931 1015 1582 2551 2709 3233
3713 5505 8257
5th Prize Rs.100/-
1195 1360 1581 2533 2807 4794 7845
9185 9383 9451
6th Prize Rs.50/-
0015 1483 2338 3187 5154 6664 9169
0090 1508 2339 3207 5204 6731 9270
0116 1529 2355 3354 5215 6798 9418
0262 1653 2397 3688 5222 6813 9542
0368 1879 2515 3689 5586 7387 9696
0421 1904 2604 4030 5617 7413 9705
0700 1969 2779 4095 5781 7476 9736
0734 1992 2790 4312 5951 7791 9830
0908 2127 2825 4343 6046 7835 9895
0911 2163 2872 4400 6093 7857 9972
0985 2219 2941 4470 6188 7910
1171 2223 3075 4508 6201 7948
1244 2274 3080 5018 6220 7982
1403 2276 3124 5034 6255 7987
1425 2326 3151 5080 6392 8761

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 417544
2nd Prize Rs.7000/- 87246
3rd Prize Rs.3500/-
04233 13252 45319 49172 50881
57380 59700 73606 75325 96766
4th Prize Rs.200/-
0762 0830 1141 1507 3326 3691 4403
6581 9453 9852
5th Prize Rs.100/-
0817 1154 1619 2553 2723 6149 6409
8086 8779 9937
6th Prize Rs.50/-
0075 1335 2820 4215 6598 7443 9289
0275 1356 3138 4435 6606 7457 9520
0297 1424 3192 4485 6630 7532 9581
0353 1550 3323 4697 6814 7578 9702
0419 1770 3354 4789 6820 7624 9747
0497 1969 3458 4941 6931 7762 9889
0546 2102 3482 5143 6959 7921 9929
0679 2126 3489 5256 6998 7955 9971
0718 2176 3586 5385 7000 8228 9975
0990 2178 3602 5885 7039 8322 9995
1018 2466 3623 5923 7057 8375
1030 2511 3682 6224 7102 8430
1163 2608 3761 6450 7136 8623
1210 2798 3972 6588 7144 8637
1322 2808 4161 6589 7296 8646

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:21/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 888118
2nd Prize Rs.7000/- 70612
3rd Prize Rs.3500/-
00732 02165 09113 25891 32541
32857 39517 40629 74136 75960
4th Prize Rs.200/-
1243 2469 2739 3384 3501 4245 4520
5055 7080 8387
5th Prize Rs.100/-
0479 1028 1077 2788 4379 5249 5528
7186 7203 8428
6th Prize Rs.50/-
0025 1671 3037 3729 5071 7201 8835
0104 1739 3072 3787 5119 7227 9018
0289 2065 3150 3912 5391 7271 9082
0398 2077 3201 4021 5431 7325 9131
0418 2085 3310 4197 5479 7402 9383
0800 2143 3333 4237 5486 7448 9489
0808 2177 3343 4317 5558 7518 9563
0860 2187 3356 4493 5745 7624 9623
0926 2466 3367 4496 6113 7852 9654
1081 2627 3386 4570 6316 7930 9957
1144 2677 3499 4796 6323 7973
1214 2859 3601 4801 6334 8052
1254 2862 3603 4896 6420 8290
1617 2932 3617 4931 6477 8760
1643 3017 3619 5049 7017 8834

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 429836
2nd Prize Rs.7000/- 32820
3rd Prize Rs.3500/-
20454 21601 22377 25404 31523
35278 44465 55446 55948 58043
4th Prize Rs.200/-
1018 1491 2178 2505 3751 4373 4515
4997 6459 6650
5th Prize Rs.100/-
2398 3196 6537 7032 7372 7483 7736
8735 9642 9663
6th Prize Rs.50/-
0020 2124 3048 4876 6001 7512 9043
0236 2339 3050 5023 6194 7548 9120
0369 2381 3155 5060 6226 7664 9485
0452 2451 3247 5161 6364 7704 9503
0540 2550 3306 5266 6383 7763 9545
0587 2567 3318 5288 6431 7799 9607
1061 2613 3380 5290 6668 7953 9627
1091 2678 3674 5386 6698 8024 9809
1094 2696 3723 5514 6739 8192 9877
1322 2734 3762 5712 6758 8345 9961
1447 2821 3912 5744 6984 8573
1472 2878 3986 5787 7210 8601
1660 2887 4153 5835 7259 8750
1732 2914 4506 5878 7448 8911
1800 2964 4575 5942 7475 8965

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:21/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 797375
2nd Prize Rs.7000/- 18070
3rd Prize Rs.3500/-
30366 37858 50434 54236 58892
62019 63506 83686 84172 92770
4th Prize Rs.200/-
0016 1993 3551 4703 5230 5702 6826
7469 7498 9261
5th Prize Rs.100/-
0127 0720 0908 1732 2851 4223 4710
5208 6180 8322
6th Prize Rs.50/-
0079 1936 3487 4865 5959 7262 8646
0270 2280 3505 5063 6030 7443 8749
0402 2352 3542 5077 6116 7461 8898
0655 2375 3571 5091 6190 7531 9082
0670 2476 3658 5308 6266 7584 9444
0762 2481 3827 5510 6358 7590 9445
1165 2534 3886 5552 6388 7662 9467
1173 2561 3900 5562 6455 7738 9578
1267 2705 4071 5579 6533 7742 9780
1332 2806 4144 5621 6682 7854 9927
1385 2858 4542 5756 6785 8089
1696 2949 4553 5767 6800 8153
1766 2950 4765 5797 6866 8314
1848 3348 4806 5848 7128 8412
1906 3404 4841 5953 7162 8436

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 548542
2nd Prize Rs.7000/- 66863
3rd Prize Rs.3500/-
05691 19796 25008 26862 27289
48957 68812 77807 81706 98566
4th Prize Rs.200/-
1511 2339 5097 5130 5303 5481 5687
5907 5953 6068
5th Prize Rs.100/-
2603 3045 3774 5536 6213 8077 8489
8829 9243 9317
6th Prize Rs.50/-
0169 1244 2948 4518 6420 8057 9400
0204 1277 3002 4526 6458 8149 9444
0218 1376 3009 4576 6644 8212 9478
0269 1433 3214 4594 6694 8213 9479
0276 1541 3301 4645 6777 8294 9621
0487 1556 3421 4708 6856 8330 9641
0598 1788 3468 4822 7001 8472 9648
0817 1848 3577 5100 7111 8500 9768
0865 2095 3765 5154 7138 8616 9815
0879 2124 3771 5656 7180 8882 9916
0965 2338 3813 5803 7370 8884
1040 2439 3887 5911 7710 8899
1109 2495 4307 6044 7829 8921
1110 2756 4504 6062 7873 8978
1241 2775 4515 6130 8035 9195

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:21/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 422838
2nd Prize Rs.7000/- 35919
3rd Prize Rs.3500/-
07082 09165 22817 49472 52265
58823 74474 77283 81198 88783
4th Prize Rs.200/-
0825 0910 1375 1952 6747 7175 7811
8075 9443 9911
5th Prize Rs.100/-
0563 2769 3688 3772 4485 4567 5748
6205 8941 9816
6th Prize Rs.50/-
0088 1569 3227 4599 6258 7738 8927
0127 1603 3365 4643 6404 7766 9136
0295 1685 3425 4646 6554 8048 9163
0429 1927 3555 4721 6587 8070 9388
0520 1989 3581 4821 6763 8164 9644
0568 2081 3846 4833 6801 8278 9739
0736 2176 3929 4875 6951 8281 9809
0746 2499 4038 5252 7151 8285 9910
0749 2527 4107 5601 7171 8366 9947
0872 2582 4111 5636 7198 8574 9984
1012 2846 4227 5820 7446 8606
1223 2977 4338 6083 7466 8621
1427 3031 4363 6181 7566 8758
1460 3077 4413 6236 7599 8781
1482 3154 4588 6243 7688 8888

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 137479
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
03678 10907 14676 22808 27427
34064 37204 80138 95282 99762
4th Prize Rs.200/-
0878 3254 4046 5627 6774 7450 7835
8476 8938 9574
5th Prize Rs.100/-
0073 2913 3141 3486 6993 7665 8672
8724 8731 9589
6th Prize Rs.50/-
0053 1581 4009 5140 6815 8123 9256
0284 1802 4025 5181 6894 8130 9282
0409 1937 4061 5259 6895 8292 9315
0477 1943 4067 5422 6939 8385 9364
0756 2024 4161 5426 7079 8437 9458
0822 2039 4219 5461 7155 8482 9500
0895 2125 4508 5538 7196 8577 9691
0903 2204 4589 5596 7339 8583 9878
0916 2468 4617 5709 7409 8696 9894
1084 2616 4792 5800 7412 8698 9923
1142 2623 4981 6007 7423 8701
1235 2877 4991 6058 7504 8841
1287 3446 5015 6108 7652 9156
1358 3665 5046 6279 7780 9165
1393 3819 5125 6471 7836 9209

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:21/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 948972
2nd Prize Rs.7000/- 72438
3rd Prize Rs.3500/-
15508 26330 37216 37860 48631
59406 61703 72808 83320 94105
4th Prize Rs.200/-
0902 3038 3342 4640 5560 5912 5947
6631 8451 9887
5th Prize Rs.100/-
0701 0928 1187 1434 1867 3460 5718
5998 7572 7672
6th Prize Rs.50/-
0027 1270 2972 4716 6439 7749 9187
0144 1350 3014 4740 6501 7781 9420
0154 1508 3160 4866 6629 7831 9531
0163 1606 3282 5090 6725 8144 9687
0212 1634 3429 5259 6769 8156 9846
0395 1731 3491 5309 6884 8309 9852
0413 1788 3629 5528 7083 8362 9867
0574 1805 3726 5651 7253 8444 9898
0775 1868 3915 5690 7257 8817 9963
0907 1904 3968 5848 7333 8843 9980
0908 1991 4328 5877 7413 8854
1023 2240 4331 5896 7562 8861
1026 2256 4419 5970 7603 8865
1051 2846 4536 6036 7666 8924
1193 2957 4551 6342 7744 9131

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 725932
2nd Prize Rs.7000/- 47934
3rd Prize Rs.3500/-
14508 25371 36377 47226 58876
69712 71527 82270 82585 93405
4th Prize Rs.200/-
1372 1422 2136 2601 2746 3174 3826
6379 7540 8934
5th Prize Rs.100/-
0613 2891 3234 3537 3555 5143 7595
7644 7871 8327
6th Prize Rs.50/-
0096 1387 2848 4573 5991 7855 9255
0119 1390 2869 4613 6042 8039 9305
0148 1439 2979 4650 6096 8144 9326
0206 1497 3001 4665 6162 8226 9360
0324 1618 3049 4901 6168 8359 9512
0388 1660 3123 4994 6227 8375 9687
0536 1726 3175 5192 6633 8414 9710
0660 1729 3345 5225 6744 8502 9820
0668 1839 3368 5385 7125 8516 9853
0743 2058 3700 5388 7172 8892 9952
0955 2193 3832 5590 7290 9055
1047 2421 4178 5657 7351 9140
1112 2447 4332 5735 7527 9142
1198 2505 4389 5746 7602 9174
1265 2587 4492 5772 7662 9191

# అప్రమత్తం

≫ చారు. రాష్ట్రంలో వానలు,వరద పరిస్థితులపై సిఎం కెసిఆర్ సమీక్షలో అన్ని జలాశయాల వద్ద భద్రత పెంచాలని, ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులను,అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వర్ష బీభత్సం,ప్రాజెక్టుల వద్ద ప్రవాహం, గ్రామాల్లో చెరువుల పరిస్థితి గురించి అధికారులంలో సిఎం కెసిఆర్ చర్చించారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలకు ప్రభుత్వం శనివారం కూడా సెలవు ప్రకటించింది. గురువారం, శుక్రవారం విద్యా సంస్థలకు సెలవు ఇచ్చారు. జిహెచ్‌ఎంసి పరిధిలోని విద్యాసంస్థలకు మాత్రమే శనివారం సెలవు అని గురువారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే శుక్రవారంకూడా రాష్ట్ర వ్యాప్తంగా విస్తా రంగా వర్షాలు కురుస్తుండటంతో మరో 48 గంటలపాటు ఇదేపరిస్థితి ఉంటుందన్న వాతావరణ శాఖ అంచనాల మధ్య విద్యాశాఖ శనివారం కూడా విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో వరుసగా మూడు రోజులు ప్రభుత్వం సెలవులు ఇచ్చినట్లయింది.

# త్వరలో రెండో పిఆర్సీ, మధ్యంతర భృతి!

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పనున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే గుడ్‌న్యూస్ వినిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలపై తెలంగాణ సర్కార్ దృష్టి పెట్టింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండో పీఆర్సీని అమలు చేసేందుకు కెసిఆర్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం నెలాఖరులో ప్రత్యేక కమిటీ కూడా వేయనున్నట్లు సమాచారం. రిటైర్డ్ ఐఎఎస్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ జీతభత్యాల అధ్యయనం కోసం వేతన సవరణ కమిషన్‌ను (పిఆర్సీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని భావిస్తోంది. అలాగే ఐఆర్ (ఇంటెరిమ్ రిలీఫ్)పైన కూడా దృష్టి సారించింది. దీనికి సంబంధించి త్వరలోనే ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమావేశాన్ని నిర్వహించనున్నారు.

రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి వేతన సవరణ కమిషన్‌ను 2018 జూలైలో ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ చేసిన సిఫారులను పరిగణలోకి తీసుకుని 30 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించింది. ఆ కమిషన్ గడువు గత నెలాఖరుతో ముగిసింది. దీంతో కొత్త వేతన సవరణ కమిషన్ ఈ నెల 1వ తేదీ నుండి కొత్తగా అమల్లోకి రావాల్సి ఉంది. గడువు సమీపిస్తున్నా కొత్త వేతన సవరణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో ఉద్యోగ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పొరుగుతున్న ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వేతన సవరణ కమిషన్‌ను ప్రకటించింది. దీంతో తెలంగాణలోని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ నెల చివరిలోగా ఉద్యోగ, ఉపాధ్యా వర్గాలకు సంబంధించిన సంఘాల ప్రతినిధులతో మాట్లాడి వేతన సవరణ, అదే సమయంలో ఇంటెరిమ్ రిలీఫ్ పైనా సీఎం ఒక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

# భారీ వర్షసూచన

≫ 13 జిల్లాలకు ఆరెంజ్, 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసింది. మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. మరికొన్ని జిల్లాల్లో ఒక మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. భారీ వర్షాలతో పాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా గడచిన 24 గంటల్లో 9.3 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను అత్యధికంగా సగటున 47.1 మిల్లీ మీటర్లు నమోదైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో 52.2 మిల్లీ ఈమటర్లు, ఆసిఫాబాద్‌లో 39.9 మిల్లీ మీటర్లు, మంచిర్యాలలో 41.1 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 53.2 మిల్లీ మీటర్లు, నిజామాబాద్‌లో 32.1 మిల్లీ మీటర్లు, జగిత్యాలలో 65.5 మిల్లీ మీటర్లు, పెద్దపల్లిలో 51.7 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 58.2 మిల్లీ మీటర్లు, కొత్తగూడెంలో 46.2 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్‌లో 35.1 మల్లీ మీటర్లు, వరంగల్‌లో 56.4 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 38.9 మిల్లీ మీటర్లు, కరీంనగర్‌లో 69.9 మిల్లీ మీటర్లు, సిరిసిల్లాలో 55.4 మిల్లీ మీటర్లు, కామారెడ్డిలో 48.5 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 60.2 మిల్లీ మీటర్లు, మెదక్‌లో 80.3 మిల్లీ మీటర్లు, సిద్దిపేట్‌లో 46.6 మిల్లీ మీటర్లు, జనగామ్‌లో 40.3 మిల్లీ మీటర్లు, భువనగిరిలో 41.8 మిల్లీ మీటర్లు, మల్కాజిగిరిలో 77.1 మిల్లీ మీటర్లు, హైదరాబాద్‌లో 71.8 మిల్లీ మీటర్లు, రంగారెడ్డిలో 75.4 మిల్లీ మీటర్లు, వికారాబాద్‌లో 79.3 మిల్లీ మీటర్లు, మహబూబ్‌నగర్‌లో 85 మిల్లీ మీటర్లు, గద్వాల్‌లో 28 మిల్లీ మీటర్లు, వనపర్తిలో 44.8 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూల్‌లో 21.5 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 19 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 28.5 మిల్లీ మీటర్లు, ఖమ్మంలో 28.3 మిల్లీ మీటర్లు, ములుగులో 42.8 మిల్లీ మీటర్లు, నారాయణ్‌పేట్ జిల్లాలో 70.8 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది.

# గెస్టు లెక్చరర్లను కొనసాగించాలి

≫ లెక్చరర్లుగా పనిచేస్తున్నామని.. ఇప్పుడు తమను కాదని కొత్తగా నియామకాలు చేపట్టడం కోసం మార్గదర్శకాలు జారీ చేశారని.. అలా కాకుండా తమను కొనసాగించేలా చూడాలని కోరుతూ గెస్టు లెక్చరర్లు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. కేసును విచారించిన జస్టిస్ మాధవి దేవి గత కొన్నేళ్లుగా పనిచేయించుకుని ఇప్పుడెందుకు మళ్లీ కొత్తవారిని ఎంపిక చేస్తున్నారని గవర్నమెంట్ ప్రాసిక్యూటర్‌ను ప్రశ్నించగా.. వారి నియామకాలు సరైన పద్ధతిలో జరగలేదని చెప్పగా అలా అయితే గతంలో ఎందుకు వీరినే కొనసాగించారని ప్రశ్నించారు. ఒక తాత్కాలిక ఉద్యోగిని తొలగించి మరొక తాత్కాలిక ఉద్యోగిని నియమించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించినట్టు అవుతుందని వెంటనే 1654 మంది గెస్ట్ లెక్చరర్లను యధావిధిగా కొనసాగించాలని ఇంటర్ విద్య కమిషనర్‌ను, ప్రభుత్వాన్ని ఆదేశించారు. హైకోర్టు తీర్పు పట్ల గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కోడి మహేష్ కుమార్, ఉపాధ్యక్షుడు బాబురావు, కోశాధికారి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనసాగించాలని ఉత్తర్వులిచ్చినా గెస్ట్ లెక్చరర్ల పట్ల మొండి వైఖరితో కొత్త నోటిఫికేషన్‌ను వేసిన ఇంటర్ విద్య కమిషనర్, అధికారులకు ఇది చెంపపెట్టని వారు పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

22-7-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
చవితి ఉ.05-54; పుబ్బ మ.02-30
వర్జ్యం రా.10-21 ల 12-05
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** భూ, గృహ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం:** అనుకోని ధన ప్రాప్తి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. విద్యార్థులకు విజయం.

**ధనుస్సు:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. స్వల్ప ధన నష్టం.

**కుంభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మీనం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కడెం ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద నీరు

మొరాయిస్తున్న 4 గేట్లు.. భయాందోళనలో ప్రజలు

ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం: ప్రజాప్రతినిధులు

ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించిన కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు ఉగ్రరూపం దాలుస్తున్నాయి. కడెం వాగు ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో కడెం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. వరద ఉధృతికి తగ్గట్టుగా ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి దిగువకు వరద నీరు పంపేందుకు ప్రయత్నించిన కడెం ప్రాజెక్ట్ అధికారులకు మళ్లీ షాక్ తగిలింది. ప్రాజెక్ట్ లెవల్ 695 అడుగులు దాటడంతో వరద నీటిని కిందికి వదిలే ప్రయత్నంలో ఆరు గేట్లు మొరాయించాయి. దీంతో షాక్‌కు గురైన సిబ్బంది హుటాహుటిన మాన్యువల్‌గా గేట్లను ఎత్తే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ముగ్గురు సిబ్బందిపై తేనేటిగలు దాడి చేశాయి. అయినా సిబ్బంది గేట్లను ఎత్తేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. గత ఏడాది వరద మహూగ్ర రూపంతో కడెంను ముంచెత్తడటంతో ప్రాజెక్ట్ ప్రమాదం నుండి అదృష్టావశవాత్తు బయటపడింది. ఆ సమయంలో పాడైన మూడు గేట్లను మరమ్మత్తులు చేసినా ఫలితం లేనట్టుగానే తెలుస్తుంది. వరుసగా కురుస్తున్న వర్షాలతో దాదాపు రెండు లక్షల క్యూసెక్కుల వరద ప్రాజెక్ట్‌కు పోటేత్తడంతో గేట్లను ఎత్తే సమయంలో ఆరు గేట్లు మొరాయించాయి. గత వరదలతో పూర్తిగా దెబ్బతిన్న 2,3,18వ నెంబర్ గేట్లు మరమ్మత్తులు చేసిన కౌంటర్ బెడ్లు పూర్తి కాకపోవడంతో ఈ సారి ఈ గేట్లను ఎత్తలేమని చేతులెత్తేసిన అధికారులు. ఇదే సమయంలో 6,8,12,16 నెంబర్ గేట్లు గాను 14 గేట్లను ఎత్తి 155169 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. అధికారులు వరద 3.50 లక్షల క్యూసెక్కులు దాటితే మిగిలిన గేట్లు ఎత్తకపోతే ప్రమాదం తప్పదన్న ఆందోళన కడెం ప్రాజెక్ట్ అధికారుల్లో కనిపిస్తుంది. ప్రమాదం పొంచి ఉందని తెలిసి కూడా ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఆగ్రహాన్ని వెలిబుచ్చుతున్నారు. గత సంవత్సరమే ప్రమాదపు అంచుల దాకా వెళ్లి బ్రతికి బట్ట కట్టామని, ఇది పాలకుల నిర్లక్ష్యమా అధికారులుదా.

**కడెం ప్రాజెక్ట్ వరదను పరిశీలించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్**

నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్ట్‌కు భారీ వరద రావడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్ అక్కడికి వెళ్లి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అధికారులను, ప్రజాప్రతినిధులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ ముప్పు గ్రామాల్లోని ప్రజలను అలర్ట్ చేయాలని చెప్పారు. 12 గేట్ల ద్వారా నీటిని వదలడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు వచ్చే రెండు రోజులు వర్షాలు ఎక్కువ ఉన్నందు వల్ల సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, యువత చురుకుగా ఉండాలని కోరారు. వారి వెంట ప్రజాప్రతినిధులు వారి వ్యక్తిగత సిబ్బంది సమాయక చర్యలో పాల్గొన్నారు. వారి వెంట నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గర్వించదగ్గ బిడ్డ దాశరథి కృష్ణమాచార్య: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 21:** తెలంగాణ మహోన్నత కవి, ఉర్దూ, తెలుగు, ఇంగ్లీష్ భాషా పండితుడు దాశరథి కృష్ణమాచార్య 99వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారి సేవలను స్మరించుకున్నారు. 'నా తెలంగాణ కోటీ రతనాల వీణ' అంటూ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంతో తన సాహిత్యంతో ప్రజల్లో చైతన్య జ్వాల రగలించిన దాశరథి కృష్ణామాచార్యులు, తెలంగాణ జాతి గర్వించదగ్గ బిడ్డగా సిఎం కొనియాడారు. సాహిత్యంలోని పలు ప్రక్రియల్లో విశేష కృషి చేసి తెలుగు భాషా సాహిత్యాన్ని దాశరథి సుసంపన్నం చేశారని సిఎం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఏటా దాశరథి కృష్ణామాచార్య జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు తెలుగు సాహిత్యంలో విశేష కృషి చేసిన కవులకు దాశరథి కృష్ణమాచార్య పురస్కారాన్ని ప్రధానం చేస్తున్నదని సిఎం తెలిపారు. 2023 సంవత్సరానికిగాను ఆయాచితం నటేశ్వర శర్మకు దాశరథి పురస్కారాన్ని ప్రకటించిన విషయాన్ని సిఎం గుర్తు చేసుకున్నారు. దాశరథి కృష్ణమాచార్యుల ఆశయాల మేరకు ముందుకు సాగుతున్నామని సిఎం అన్నారు. తెలంగాణను సాధించడంలోనూ రాష్ట్ర ప్రగతిని కొనసాగించడంలోనూ వారి స్ఫూర్తి ఇమిడి ఉన్నదని సిఎం తెలిపారు. తెలంగాణ ప్రత్యేక అస్తిత్వంతో, ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తూ ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని సిఎం అన్నారు.

## నేటి జెఎన్‌టియు పరీక్షలు వాయిదా

జులై 24, ఆగస్టు 1న నిర్వహణ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** జేఎన్‌టీయూ పరిధిలో నేడు(శనివారం) నిర్వహించాల్సిన పరీక్షలను వాయిదా వేసింది. జులై 22న జరగాల్సిన బీటెక్, బీ ఫార్మసీ 4వ సంవత్సరం మొదటి సెమిస్టర్, 3వ సంవత్సరం మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ పరీఓలను ఫార్మా డీ 3వ సంవత్సరం పరీక్షలను వాయిదా వేశారు. వాటిని ఈ నెల 24న ఫార్మా డీ పరీక్షలను నిర్వహించనుండగా.. మిగిలిన పరీక్షలను ఆగస్టు 1న నిర్వహించనున్నట్టు యూనివర్సిటీ రిజిస్ట్రార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నాగాలాండ్ ఏడుగురు ఎన్సీపి ఎమ్మెల్యేలు అజిత్‌పవార్‌కే మద్దతు



**కోహిమా, జులై 21:** నాగాలాండ్ అసెంబ్లీలో ఎన్సీపీ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడుగురు ఎమ్మెల్యేలు తిరుగుబాటు ప్రకటించారు. వీరంతా కూడా ఇపుడు అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. ఈశాన్యరాష్ట్రంలో ఎన్సీపీ ఎన్నికల్లో పోటీచేసిన సంగతి తెలిసిందే. ఈపార్టీతరపున పోటీచేసినవారిలో ఏడుగురు ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఎన్సీపీలో ఇటీవల చెలరేగినపరిణామాలతో వీరంతా కూడా అధికారంలో ఉన్న అజిత్ వర్గానికే మద్దతిస్తామని ప్రకటించారు. ఎన్సీపీ అజిత్‌వర్గం జాతీయ ప్రతినిధి బ్రజ్‌మోహన్ శ్రీవాస్తవ మాట్లాడుతూ నాగాలాండ్ యూనిట్ అధ్యక్షుడు వాంట్‌హంగ్ ఒడియో న్యూఢిల్లీకి వచ్చి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌ప్రఫుల్ పటేల్‌ను కలిసారని, మహారాష్ట్ర అధ్యక్షుడు సునీల్ తత్కారేను కూడా కలిసి తమ మద్దతుప్రకటించారన్నారు. ఒడియో ఏడుగురు ఎమ్మెల్యేలతోపాటు అందరు కార్యవర్గనేతలఅ ఫిడవిట్లను సునీల్‌కు అందచేసారన్నారు. పటేల్ వీరందరినీ సాదరంగా ఆహ్వానించి ఎన్‌సిపిని నాగాలిండ్‌లో జిల్లా యూనిట్లతోపాటు క్షేత్రస్థాయినుంచి పటిష్టం చేయాలని సూచించారు.

# 24 గంటలు గడువిస్తున్నా..

- రుజువు చేయకపోతే ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలి
- తప్పడు ఆరోపణలతో తమాషాలు చేస్తే బాగుండదు
- బిజెపి ఎంపి అరవింద్‌ను హెచ్చరించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 21:** తనపై ఆరోపణలు చేస్తున్న బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్‌కు 24 గంటలపాటు సమయం ఇస్తున్నామని, ఆ లోగా ఆరోపణలను రుజువు చేయకపోపోతే పులాంగ్ చౌరస్తాలో ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తే బాగుండదని అరవింద్‌ను ఆమె హెచ్చరించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మీడియాతో చిట్‌చాట్ చేశారు. ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తుందని, అందుకే ఎన్నో కార్యక్రమాలు చేసుకోగలుగుతున్నామని తెలిపారు. గతంలో పాలించిన పార్టీలు కమీషన్లకు కక్కుర్తి పడేదని, బిఆర్ఎస్ పార్టీలో ఆ పరిస్థితి లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో రింగ్ రోడ్డును పూర్తి చేయలేకపోయారని అన్నారు. తనతో పాటు తమ పార్టీ ఎమ్మెల్యేలు వెంటపడి పరిష్కరిస్తే నిర్మాణం పూర్తయిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డబ్బులు ఎవరు, ఏ కుటుంబం తిన్నదో ప్రజలకు తెలియదా? అని ప్రశ్నించారు. అరవింద్‌కు 24 గంటల సమయం ఇస్తున్నా... నాకు ఎవరు ఒక రూపాయి ఇచ్చారో రుజువు చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కాగితం పట్టుకురా... లేకపోతే పులాంగ్ చౌరస్తాలో ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలి అని సవాల్ విసిరారు. తన తండ్రిని అంటే వదిలేశామని, ఇప్పుడు తన భర్తను కూడా విమర్శిస్తున్నారని, ఎవరూ ఊరుకోరని, మజాక్ చేస్తే బాగుండదని హెచ్చరించారు. రాజకీయాల్లో లేని తన భర్త పేరును ఎందుకు తీస్తున్నారని అర్వింద్‌ను నిలదీశారు. చౌకబారు రాజకీయాలు మానుకోవాలని సూచించారు. అరవింద్ ఎక్కడ పోటీ చేసినా అక్కడికి వెళ్లి ఆయనను ఓడించి తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తానని కవిత తేల్చి చెప్పారు. మణిపూర్ అల్లర్లపై, నిరుద్యోగంపై బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని కవిత ప్రశ్నించారు.

రైతుబంధు పథకానికి కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, ఎస్ఆర్ఎస్పీ పునరుద్దరణ ప్రాజెక్టులో బిజేపీది ఒక్క రూపాయి కాంట్రిబ్యూషన్ లేదని చెప్పారు. జాతీయ రహదారులపై గుంతలు ఉంటాయా ఎక్కడైనా? ఏం చేస్తున్నాడు గడ్డి పీకుతున్నాడా? అని అర్వింద్‌ను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో అన్ని విషయాలపై నిలదీస్తామని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి అర్వింద్ ఏం తెచ్చారని నిలదీశారు. అబద్దాల మీద సమాజం నడవదని సూచించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా అక్కడికి వెళ్లి తప్పుడు హామీ ఇచ్చి ఓట్లు దండుకోవడమే బిజెపి ఎజెండా అని కవిత ఆరోపించారు.

**బిఆర్ఎస్ ఎల్లప్పుడూ పేదల పక్షమే..**

రైతులు బిఆర్ఎస్ పార్టీకి ఓట్లేస్తున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని, రైతులకు మూడు గంటల విద్యుత్ చాలని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ వ్యాపారవేత్తలకు కూడా మూడు గంటలే సరిపోతుందని చెప్పగలదా అని కవిత ప్రశ్నించారు. పైసలు ఉన్న వవారి పక్షాన మాత్రమే కాంగ్రెస్,బిజెపి పార్టీలు నిలబడుతాయని, బిఆర్ఎస్ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టంగా చేశారు. కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కాదని, మూడు గంటల విద్యుత్ చాలని అంటారు. 25 గంటల కరెంట్ ఇస్తామని అంటారు అని పేర్కొన్నారు. అప్పుడే సోనియాగాంధీ దయ్యమంటారు... పావురాల గుట్టలో పావురంలా మాయమైపోయాడని విమర్శించిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు వైఎస్ ఉచిత కరెంట్ ఇచ్చిండని అంటారు. అర్థంపర్థం లేనటువంటి మాటలు మాట్లాతుతారు అని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరి ప్రజలకు అర్థమైందని కవిత చెప్పారు. రైతులకు కాంగ్రెస్ సాయం చేయదన్న ఆలోచన ప్రజల్లో వచ్చిందన్నారు. ధరణిని రద్దు చేసి దళారులను ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని ఆరోపించారు. ధరణి వల్ల భూవివాదాలు సమసిపోయాయని, చిన్న చిన్న సాంకేతిక సమస్యలు ఉంటే ప్రభుత్వం సరిదిద్దుతోందని చెప్పారు. ధరణి మా విధానం... దళారి కాంగ్రెస్ విధానం అని కవిత విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపికి డిఎన్ఏ మ్యాచ్ కాదని కవిత పేర్కొన్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములకు సమాన దూరంలో ఉంటామని స్పష్టం చేశారు. తమకు కాంగ్రెస్‌తోనే పోటీ అని తెలిపారు. గతం కంటే భారీ మెజారిటీతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలవబోతున్నారని అనేక సర్వేలు తేల్చాయని కవిత వెల్లడించారు.

## దోస్త్ మూడో విడత విద్యార్థులు 26 వరకు కాలేజీల్లో చేరాలి

ఆరోజు నుంచి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

మూడో విడతలో 72,949 సీట్ల కేటాయింపు

ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 మూడో విడతలో 72,949 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేపట్టారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 26 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్-2023లో ఇంట్రా కాలేజ్ ఫేజ్‌ను ఈ నెల 28 నుంచి 31 వరకు చేపట్టనున్నారు. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రకటించింది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి సీట్ల కేటాయింపు వివరాలను ప్రకటించారు. మూడో విడతలో ఆప్షన్లు ఇచ్చిన వారిలో 72,949 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 6,407 మందికి సీట్ల కేటాయింపు చేయలేదు. మొదటి ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 55,313 మందికి.. ద్వితీయ ప్రాధాన్యత ఇచ్చిన వారిలో 17,636 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు వారు తెలిపారు. సీట్ల కేటాయింపులో సీటు పొందిన వారు రూ. 500 ..రూ.1000 ఫీజు చెల్లించి ఈ నెల 24లోగా సీటు రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది.

**సెల్ఫ్ రిపోర్ట్‌కు..**

సీటు పొందిన వారు జులై 21 నుంచి 26 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఫేజ్-1, 2, 3 లలో సీట్లు పొందిన విద్యార్థులందరూ కూడా 22 నుంచి 26 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. కాలేజీల్లో చేరకపోతే సీటు రద్దు అవుతుందని స్పష్టం చేశారు. జులై 28 నుంచి 31 వరకు ఇంట్రా కాలేజ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు. వారికి ఆగస్టు 1న సీట్ల కేటాయింపు చేస్తారు.

**సెల్ఫ్ రిపోర్టింగ్ వివరాలు**

ఫేజ్-1లో 45,690 మంది.. ఫేజ్-2లో 33,815 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారని.. ఫేజ్-3లో 72,949 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు.

**ఆగస్టు 1 నుంచి స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్**

ఇక స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఆగస్టు 1 నుంచి 11 వరకు రూ. 400 రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. ఆగస్టు 1 నుంచి 12 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్టు 16న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆగస్టు 16 నుంచి 19 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఆగస్టు 17 నుంచి 19 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

## మణిపూర్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలి

25న సంఘీభావ కార్యక్రమాలు.. సిపిఐ, సిపిఎం రాష్ట్ర కమిటీలు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరగుతున్న హింసాత్మక ఘటనలపై సీపీఐ, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. కుకీ తెగలకు చెందిన ఆదివాసీ మహిళలు ఇద్దరిని నగ్నంగా ఊరేగించి, సాముహిక అత్యాచారం చేసి, హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 25న ఉభయ కమ్యూనిస్టు పార్టీల అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మణిపూర్ ఆదివీసీలకు మద్ధతుగా సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలని సీపీఐ, సీపీఎం రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల సభ్యులు, ప్రజాసంఘాలు, వామపక్ష శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్య వాదులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జనాభాలో 54 శాతానికిపైగా ఉన్న మైతీ కులస్తులకు మరియు కుకీ, నాగ తెగల మధ్య బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసం చిచ్చుపెట్టిందని వారు విమర్శించారు. గిరిజన చట్టాలను అతిక్రమించి మైతీలను గిరిజనులుగా మార్చడానికి బీజేపీ కుట్ర చేసిందన్నారు. ఆదివాసీలను అడవుల నుంచి దూరం చేస్తుందని వారు మండిపడ్డారు. దీన్ని ప్రతిఘటించిన కుకీ, నాగ తెగలపై మతోన్మాద శక్తులు బీజేపీ అండతో గత రెండున్నర నెలలుగా తీవ్రమైన దాడులకు తెగబడుతున్నాయని .. దృహ దహనాలు, చర్చిల ధ్వంసం, ఆస్తులు ధ్వంసం చేస్తున్నాయన్నారు. ఈ హింసాత్మక ఘటనలకు కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు బాధ్యత వహించి దోషులను కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని వారు డిమాండ్ చేశారు.

## లలిత సంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇకలేరు

- 1,500 పాటలకు సంగీతం, 8 వేల గీతాలాపనలు
- సంగీతంపై అనేక విప్లవాత్మక పరిశోధనలు.. రేపు అంత్యక్రియలు



చిత్తరంజన్ (ఫైల్)

**హైదరాబాద్(ఎల్.బి.నగర్), జులై 21, ప్రభాతవార్త:** అమ్మ నేర్పించిన పలుకులతో స్వరాలు నేర్చుకొని ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహాభాష్యం చిత్తరంజన్ (84) తుదిశ్వాస విడిచారు. సుమారు 1,500 పాటలకు సంగీతం అందించడంతో పాటు 8వేల పాటలు పాడారు. గానరత్న, కళా రత్న, లలిత గంధర్వ, కళానిధి, లలిత సంగీత చక్రవర్తి, మధుర స్వరనిధి, లలిత సంగీత సామ్రాట్ లాంటి అనేక బిరుదులు చిత్తరంజన్ సొంతమయ్యాయి. కులదైవం, స్వర్ణగౌరీ, విధి విలాసం, సూర్యచంద్రులు చిత్రాలకు పాటలు పాడిన ఆయన మన మహాత్ముడు, శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి మహత్యం సినిమాలకు సంగీత దర్శకత్వం కూడా వహించడంతోపాటు అనేక డాక్యుమెంటరీ చిత్రాలకు సంగీతాన్ని అందించారు. రంగాచార్యులు, పేరుందేవిలకు జన్మించిన డాక్టర్ చిత్తరంజన్ నగరంలోని కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. వయోభారంతో అనారోగ్యం పాలు కాగా చాలారోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఇతనికి ముగ్గురు ఆడపిల్లలు. కాగా ఇద్దరు అమ్మాయిలు కూడా మరణించారు. రేపు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి పేరుందేవి స్వరాలు నేర్పిందని, ఆమె ఇంట్లోనే వయోలిన్ నేర్చుకునేదని, అది ఎంతో శ్రద్ధగా విని తను సంగీతంపై ఆసక్తి పెంపొందించుకున్నారు. లలిత సంగీతం నేర్చుకోవడంతోబాటు సంగీతంపై పరిశోధన చేయాలని ఆలోచనతో దేశంలోనే మొదటిసారిగా లలిత సంగీతాన్ని యూనివర్సిటీ కోర్సుల్లో చేర్చిన ప్రత్యేకత కూడా చిత్తరంజన్‌కే దక్కుతుంది.

తండ్రి మహాభాష్యం రంగాచార్యులు దక్కన్ రేడియోలో ఇంజినీర్‌గా పనిచేస్తుండంతో రేడియోలో ప్రసారమయ్యే పిల్లల కార్యక్రమాల్లో కూడా చిత్తరంజన్ చురుగ్గా పాల్గొనేవారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ వద్ద కూడా శిష్యరికం చేసి అనేక గీతాలను ఆయన ఆలపించారు. రేడియోలో చేస్తున్న కార్యక్రమాల ద్వారా సాహిత్య దిగ్గజం దేవులపల్లి కృష్ణశాస్త్రి, సినీ సంగీత దర్శకుడు, గాయకుడు ఘంటసాలతో మంచి స్నేహం ఏర్పడి అనేక సంగీత కార్యక్రమాలు నిర్వహించారు.

ఆల్ ఇండియా రేడియోలో రెగ్యులర్ గాయకుడిగా, సంగీత దర్శకుడిగా పనిచేసిన ఆయన 1997లో పదవీవిరమణ చేశారు. రేడియోలో వారానికో రోజు ప్రసారమయ్యే ఈ పాట నేర్చుకుందాం, కలిసి పాడుదాం అనే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా నాగార్జునసాగరం, రామప్ప, శర్మిష్ఠ, కొత్త కోవెల, మేఘసందేశం, శివక్షేత్ర యాత్ర అనే సంగీత రూపకాలను చేశారు. శ్రీలంకలో ఓపెన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఫర్ కాంప్లిమెంటరీ మెడిసిన్స్ వారు చిత్తరంజన్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

1940 నుంచి సినిమాలకు సంగీత స్వరాలు అందించిన కె.వి.మహదేవన్, పెండ్యాల, ఎంఎస్.విశ్వనాథం, ఘంటసాల, ఇళయరాజా, సిఆర్.సుబ్బారాయన్, ఎఆర్ రెహమాన్‌తోపాటు ప్రముఖ సంగీత దర్శకులపై విశ్లేషత్మక కార్యక్రమాలను ఆయన రూపొందించారు. సంగీతంపై అనేక విప్లవాత్మక పరిశోధనలు చేసిన చిత్తరంజన్ మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చిత్తరంజన్ అంతిక్రియలను శనివారం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## రాష్ట్రంలో కూరగాయల కొరత

- యేటా 19 లక్షల టన్నులు లోటు
- ఇతర రాష్ట్రాల నుండి 60 శాతం దిగుమతి
- మహారాష్ట్ర క్యాలీఫ్లవర్, యుపి మిర్చి, జైపూర్ టమాటా
- కూరగాయల సాగుపై దృష్టి సారించని ఉద్యాన శాఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలో వినియోగించే కూరగాయలకు సంబంధించి ఉద్యాన శాఖ వైఫల్యంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. జనాభా అవసరాలకు తగినట్లుగా రాష్ట్రంలో కూరగాయల సాగు జరగడం లేదు. రాష్ట్రంలో కొరత ఉన్న కూరగాయలను ప్రోత్సహించి, వాటిని సాగు చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. ఫలితంగా రాష్ట్ర అవసరాల్లో 60 శాతం ఇతర రాష్ట్రాల నుండే దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగిన సమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చి మిర్చికి కూడా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అగత్యం ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా 3.10 లక్షల ఎకరాల్లో కూరగాయల సాగు అవుతున్నట్లు ఉద్యాన శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ఏడాదికి 42 లక్షల టన్నుల కూరగాయలు అవసరం కాగా 23 లక్షల టన్నులు మాత్రమే సాగవుతోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 19 లక్షల టన్నుల కూరగాయల కొరత ఏర్పడుతోంది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. వేసవిలో అన్ సీజన్‌లో 60 శాతం నుండి 70 శాతం కూరగాయలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి అవుతున్నాయి. సాగు ఎక్కువగా జరిగే అక్టోబరు నుండి మార్చి వరకూ మాత్రమే 50 శాతం కూరగాయలు దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది.

ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణ రాష్ట్రంలోకి వస్తోంది. శ్రీలంకలో సంక్షోభం కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆ దేశానికి టమోటాలు, ఇతర కూరగాయలు సరఫరా అవుతుండడంతో తెలంగాణలో కూరగాయల ధరలు భారీగా పెరిగినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్‌లోని సంబాల్ మార్కెట్ నుండి పచ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్ హైదరాదాబాద్‌తో సహా తెలంగాణలోని పలు పట్టణాలకు వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే చెప్పకోదగ్గ స్థాయిలో పెరిగాయి. నెల క్రితం కిలో 10 రూపాయలకు అమ్మిన టమోటా ప్రస్తుతం హైదరాబాద్‌లో క్వాలిటీని బట్టి 150 రూపాయలు పలుకుతోంది. బోడ కాకరకాయలు అయితే కిలో 400 రూపాయలు, మిర్చి 130 రూపాయలు, ఇక బీరకాయ, బెండకాయలు తదితర కూరగాయలు అన్నీ కిలోకు 60 రూపాయల పైబడి ధరలు పలుకుతున్నాయి. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు 1,650 క్వింటాళ్లు వస్తోంది. అయితే ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యాన శాఖ నిర్లక్ష్యం కారణంగా ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**సాహా ఇనిస్టిట్యూట్ ఆఫ్ నూక్లియర్ ఫిజిక్స్**
1/AF, బిధాన్‌నగర్, కోల్‌కటా-700 064
(భారత ప్రభుత్వ అణుశక్తి విభాగం క్రింద స్వతంత్ర ప్రతిపత్తి గల పరిశోధనా సంస్థ)
No.SINP/Estt./Advt./09/2023 తేది: 17.07.2023
**రిజిస్ట్రార్ యొక్క ఉద్యోగంలో నియామకం (7వ CPC ప్రకారం 13 లెవెల్)**
ప్రత్యక్ష నియామక పద్ధతిపై పై సంస్థలో పైన పేర్కొన్న స్థానానికి సవివర ప్రకటన కొరకు సంస్థ యొక్క వెబ్‌సైట్ www.saha.ac.inకు దయచేసి లాగ్‌ఆన్ అవ్వండి. ఆఫ్‌లైన్ దరఖాస్తు దాఖలుకు చివరి తేది: ఆగస్టు 31, 2023.
CBC 48135/12/0017/2324

**IREL (ఇండియా) లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ- అణుశక్తి విభాగం)
ప్రభాదేవి, ముంబై-400 028
ప్రకటన నం. CO/HRM/19/2023
IREL (ఇండియా) లిమిటెడ్ మినీరత్న-I CPSE, మేనేజ్‌మెంట్ ట్రైనీల యొక్క ఉద్యోగానికి యువ, శక్తివంతమైన మరియు డైనమిక్ వ్యక్తుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది. దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 20.08.2023.

| ఉద్యోగం పేరు | విభాగం | మొత్తం ఉద్యోగాల సంఖ్య |
|---|---|---|
| MT- టెక్నికల్ | మెకానికల్ | 35 |
| | మైనింగ్ | |
| | ఎలక్ట్రికల్ | |
| | కెమికల్ | |
| | మినరల్ | |
| MT-HR | HR | |
| MT ఫైనాన్స్ | ఫైనాన్స్ | |

| UR | EWS | SC | ST | OBC (NCL) |
|---|---|---|---|---|
| 14 | 3 | 5 | 3 | 10 |

దరఖాస్తు పెట్టడానికి మరియు వివరాలకు అర్హత మరియు ఆసక్తిగల అభ్యర్థులు IREL వెబ్‌సైట్ www.Irel.co.in యొక్క కేరీర్ సెక్షన్ దర్శించవలసినదిగా కోరడమైనది.
CBC 48129/12/0021/2324

**MATRUSRI EDUCATION SOCIETY**
(Regd. No.938 of 1980)
Notification for admission under Category "B" Seats (2023-24)
Matrusri Education Society invites applications for admissions to B.E. Programs under Category "B" seats for the academic year 2023-24 for its sponsoring colleges as per details given below:
**The number of seats available is as under:**
**Matrusri Engineering College**
(Approved by AICTE and affiliated to Osmania University)
Saidabad, Hyderabad - 500 059, www.matrusri.edu.in
B.E. Civil - 18, CSE - 72, CME (Computer Engineering) - 18, ECE-36, EEE-18, IT-36, Mechanical - 18 & CSE (DS) - 18
For details visit college website: www.matrusri.edu.in
**Maturi Venkata Subba Rao (MVSR) Engineering College**
(Approved by AICTE and affiliated to Osmania University)
(An Autonomous Institution)
Nadergul, Hyderabad - 501510, www.mvsrec.edu.in
B.E. Civil - 18, CSE - 72, ECE - 54, EEE - 18, IT - 54, Mechanical - 18, CSE (AI-ML) - 18, CSE (DS) - 18, CSE (IoT-CS)-18 & CSIT - 18
For details visit college website: www.mvsrec.edu.in
Eligible students can obtain application form from the college website (for online submission) or college office on any working day between 11.00 a.m. and 3.00 p.m.
The application registration fee of Rs.3000/- is non refundable.
The last date for receipt of application is 28.07.2023 latest by 4.00 p.m at respective college office.
For further details please visit respective college web sites.
Date: 22.07.2023 Sd/- Secretary

వార్త

స్నేహితుడైనప్పటికి అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.

–చాణక్యుడు

# అరాచకానికి పరాకాష్ట!

శాంతిలేనిదే అభివృద్ధిలేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతిభద్రతలు లోపించిన నాడు అన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. శాంతిభద్రతలు క్షీణిస్తే అరాచకమే ప్రబలు తుంది. ఆ అరాచకంలో కూడా ప్రస్తుతం మణిపూర్‌లో జరిగిన, జరుగుతున్న సంఘటనలు పరాకాష్టగా చెప్పొచ్చు. సభ్యసమాజం తలవంచుకునేలా వ్యవహరించారు. దారుణమైన ఈ సంఘటన యావత్ భారత్‌ను కుదిపేసింది. గురువారం అటు పార్లమెంట్‌లోనూ, ఇటు దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రస్తావనకు వచ్చింది. మణిపూర్‌లో కుకీ గిరిజన తెగకుచెందిన ఇద్దరి మహిళలను నగ్నంగా ఊరేగించి ఆ తర్వాతవారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. మరొకపక్క పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో తొలిరోజే ఉభయ సభల్లో ఆగ్రహాజ్వాలలు పెల్లుబికి సభా కార్యక్రమాలను స్తంభింపచేశాయి. దేశ వ్యాప్తంగా ఈఘోర సంఘటనపై తీవ్ర నిరసనలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండో రోజుకూడా ఇదే సంఘటనపై పార్లమెంటులో విపక్షాల నినాదాలహోరుతో ఎలాంటి చర్చ చేపట్టకుండానే వాయిదాపడింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గురువారం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందు ఆయన విలేకరులతో ఆవేదనాభరితంగా మాట్లాడారు. మణిపూర్‌లో వెలుగుచూసిన సంఘటన సభ్యసమాజానికి తలవంపుస్తున్నదని ఈ పాపంనేరం ఎవరు చేసినా మొత్తం దేశానికే అపఖ్యాతి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 140 కోట్ల మంది ప్రజలు సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి సంఘటనలు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్,మణిపూర్‌లోనేకాదు దేశంలో ఏ రాష్ట్రంలో చోటుచేసుకున్నా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.నేరస్తులు ఎవ్వరూ తప్పించుకోలేరనే హామీ ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇక దేశంలో అన్నిరాజకీయ పార్టీలు ఈ సంఘటనను తీవ్రంగాఖండించాయి. అయితే ఇలాంటి సంఘటనలు అక్కడ ఎన్నిజరిగాయో, ఎందరు బలయ్యారోఅనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మే నాలుగో తేదీన జరిగిన ఈ దారుణం మొన్న బుధవారం వెలుగులోకి వచ్చింది.వాస్తవంగా గత రెండు నెలలుగా రెండు తెగల మధ్య హింస కొనసాగుతున్నది. తమపై హింసకుపాల్పడే అవకాశం ఉందని సమాచారం అందుకున్న కుకీలకు చెందిన ఒక కుటుంబం మే మూడోతేదీ రాత్రి తప్పించుకోవడానికి సమీపంలోని అరణ్యంలోకి వెళ్లేందుకు ఇంటిబయటకు వచ్చినట్లు సమాచారం. అప్పటికే ఆ ప్రాంతంలో రెండు తెగల మధ్య ఆ ప్రాంతంలో హింసరాజుకుంది. కుకీలే లక్ష్యంగా మైతీలు విరుచుకు పడబోతున్నారని సమాచారం అందడంతో గ్రామంలోని కుకీలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. అందులో భాగంగానే యాభైయేళ్ల వ్యక్తి మరో పంతొమ్మిదేళ్ల యువకుడు మరో ఇద్దరు మహిళలు అడవిలోకి పారిపోయే ప్రయత్నంలో ఉండగా అల్లరిమూకలు చుట్టుముట్టాయి. మహిళలను వివస్త్రలను చేశాయి. వారిముందే వారితండ్రిని, తమ్ముడిని దారుణంగా చంపేశారు.ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి ఆపై అత్యాచారం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి.ఇదంతా పోలీసులు చూస్తున్నామౌనంగా ఉన్నారనే స్వయంగా బాధితులే వాపోతున్నారు. అయితే ఫిర్యాదు లేదనే కారణంతో కేసు నమోదు చేయలేదు.ఈ సంఘటన వెలుగులోకి రావడంతో జూన్ 30న కేసు నమోదుచేశారు. కానీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులను వైద్యపరీక్షకు తరలించే తదితర చర్యలేమీ తీసుకోలేదు.ఈ దారుణ వీడియోబయటకు వచ్చాక పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టుచేశారు. ఈవీడియో వెలువడకపోతే అరెస్టులు,కేసులు ఏమీ ఉండకపోయేవనే విమర్శలకు జవాబులేదనే చెప్పొచ్చు.మణిపూర్‌లో అల్లర్లు మొదలైనప్పటి నుండి ఇప్పటివరకు 142 మందికిపైగా చనిపోయినట్లు మొన్న నాలుగో తేదీన కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. 181 మందిని అరెస్టు చేసినట్లు ఆ నివేదికలో వెల్లడించింది.అసలు ఇలా వెలుగు చూడని కేసులు ఎన్ని ఉన్నాయో అంతుపట్టడం లేదు.వీడియో ఆధారంగానే గురువారం దేశఅత్యున్నత న్యాయస్థానం సుమోటోగా కేసు నమోదుచేసి విచారణచేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్,జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది.మణిపూర్‌లో జరిగిన అమానవీయ సంఘటన తమను తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి దారుణాలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదంది.ఈ ఉదంతంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన రీతిలో స్పందించకుంటే సుప్రీంకోర్టే చర్యలు చేపడుతుందని హెచ్చరించింది. మరొకపక్క ఈ సంఘటనకు నిరసనగా మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ రాజీనామా చేయాలంటూ విపక్షాలు పట్టుబడుతున్నాయి. ప్రధానసూత్రధారి వీరాదాస్‌తోపాటు మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మిగతా నిందితులకోసం పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారని, నిందితులకు మరణశిక్ష విధించేలాచర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఏదిఏమైనా ఈ సంఘటనపట్ల దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పోలీసులవైఫల్యం స్పష్టంగా కన్పిస్తున్నది. పోలీసులన్నా, చట్టమన్నా భయభక్తులు లేనప్పుడే నేరస్తులు ఇలాంటి అరాచకాలకుపాల్పడతారు. మణిపూర్‌లో అదే జరిగింది. ఇలాగే పరిస్థితులు కొనసాగితే ఇలాంటి దారుణ సంఘటనలు ఆ రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించే అవకాశాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

> భగవంతుడు బంధువులను ఇస్తాడు. కానీ మిత్రులను ఎన్నుకునే అవకాశం మనకే ఇచ్చాడు. దానిని సద్వినియోగం చేసుకున్నవాడే సుఖంగా జీవిస్తాడు.
>
> నేతాజి



> నీ తప్పులను, నీ తెలివి తక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.
>
> జాన్ రస్కిన్



## ప్రజావాక్కు

### మణిపూర్ దైన్యం, హైన్యం

ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న గుంపునిచూపిస్తూ ఒక వీడియో సామాజిక మాధ్య మంలో వైరల్ అయింది. అది మణిపూర్‌లో రెండు నెలల క్రితం జరిగిన హీన చర్యగా తెలియవచ్చింది. దేశం యావత్తూ అక్కడ జరుగుతున్న అమానవీయ దృష్టాంతాల్ని నేరుగా చూసి దిగ్భ్రాంతి చెందింది. నిజంగా ఈ ఘటన మన సుల్ని కలచి వేసిన హేయమైన చర్య. అయినా ఇంతవరకూ చట్టంవైపునుండి ఎలాంటిస్పందన లేకపోవడంఅక్కడి దుస్థితికి అద్దంపడుతుంది. ఇప్పుడు ఈవీడియో ద్వారా బయట ప్రపంచానికి తెలిసిన పిమ్మటసమాజం నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతున్న వేళ ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్తున్నారు. అన్నింటికీ మించి తమని పోలీసులే ఆ గుంపుకి అప్పగించారంటూ ఒక బాధిత మహిళ చెప్పడం తీవ్ర అభిశంసనీయం.ప్రభుత్వాలు చేతులెత్తేసే తామే న్యాయం చేస్తామంటూఅత్యున్నత న్యాయస్థానం ఆగ్రహంతో చెప్పడాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని మత్తు వదలాలి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వపు వైఫల్యాన్ని కప్పిపుచ్చి ఉంచడంలో అర్థం లేదు.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వైఖరి మారాలి

మోడీ పేరు ఉన్న వారందరిని ఏకం చేసి ఒక మాట అన్నందుకు బిజెపివాళ్లు రాహుల్ గాంధీపై కక్షగట్టారు. ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేసి కోర్టులచుట్టూ తిరిగేలా చేస్తున్నారు. మహిళలపై లైంగిక వేధింపులు జరిపి వారిని మానసిక క్షోభకు గురిచేసిన తమ పార్టీఎమ్‌పిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు.బిజెపి నాయకులు ఆయన పట్ల ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన్ని రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వపక్షం వారిని రక్షించడం, విపక్షం వారిని శిక్షించడం ఇలా చేయడం న్యాయమేనా? తమకోనీతి పరులకో నీతి అనేదే బిజెపి సిద్ధాంతమా?

–మిథునం, హైదరాబాద్

### పదోన్నతులు ఇవ్వాలి

రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులు ఇవ్వాలి.ఇప్పటికే ఉపాధ్యాయులు అసంతృప్తిగా ఉన్నారు. రేపు, మాపు అంటూ కాలయాపన జరుగుతూ ఉంది. బదలీల మీద స్టే కొనసాగుతున్న క్రమంలోమొత్తం ప్రక్రియ నిలిచిపోయింది. అన్ని పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికారులు స్పందించి బదలీలు, పదోన్నతులు నిర్వహించాలి.

–కె.సతీష్, భూపాలపల్లిజిల్లా

### ఉచిత విద్యుత్‌పై ఎందుకు లొల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నాన్నాళ్లు రైతులనిపట్టించుకోలేదు. ఉచిత విద్యుత్ ఊసేఎత్తలేదు. రైతులకు ఉచితవిద్యుత్ ఇమ్మనిఅడిగితే సాధ్యం కాదన్నారు. పైగా అలాఅడిగిన వారిని ఎగతాళి చేశారు. పరిహాసంగామాట్లాడారు.అయితే ఎవరెన్నివిమర్శలు చేసినా హేళనగా మాట్లాడినా కాంగ్రెస్ పార్టీలెక్క చేయలేదు. అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి మాటనునిలుపుకుంది. ఇప్పుడు ఆపార్టీ అదే మాట అంటోంది. తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్ ఖచ్చితంగా ఇచ్చి తీరుతామని, కాని బిఆర్ఎస్ నాయకులు మంత్రులు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారు. ఆయన ఒకటంటే వాళ్లు ఇంకేదో అన్నాడంటు గోరంతను కొండంత చేస్తున్నారు.

–దివ్య, హైదరాబాద్

### రాకపోకలు బంద్

వర్షాలు పడితేచాలు వంశధార నదీతీరప్రాంత వాసులకు ముఖ్యంగా భామిని మండలం వాసులకు ముంపు భయం తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను సైతం నష్టపోవాల్సివస్తోంది. వరద తీవ్రత తగ్గుముఖం పట్టేవరకూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సివస్తోంది. గత నాలుగేళ్లలో కరకట్టల నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించకపోవడం వలన ముంపు ప్రాంతాల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గతంలో చేసిన కరకట్టల పనులు నదీతీరంలో వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. దీంతో వంశధారకు వరదలు వస్తే కీసర, కోసలి జంటగ్రామాలు, బిల్లుమడ, సింగిడి, లివిరి, ఘనసర, తదితర గ్రామాలు యేటా ముంపునకు గురవుతున్నాయి. ఆయా ప్రాంతాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయి.

–సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వయోపరిమితికి ప్రాధాన్యం ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ కళాశాలలో, గురుకులాలలో, కాంట్రాక్టు లెక్చరర్స్, గెస్ట్ ఫ్యాకల్టీ, పార్ట్‌టైం టీచింగ్ స్టాఫ్‌ల నియామకాలలో ఎస్సీ,ఎస్టీ బిసి వికలాంగులకు తగిన విద్యార్హతతోపాటుగా పరిశోధనాఅంశాలలోప్రాధాన్యంకల్పించాలి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితి దాటిపోతున్న సీనియర్స్‌కు అవకాశాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వఉద్యోగాల భర్తీ కోసంబ్యాక్‌లాగ్‌ఉద్యోగాలను కూడాభర్తీచేయాలి.ఎంప్లాయిమెంట్ సీనియారిటీ ప్రకారం ఉపాధి అవకాశాలు ఇవ్వాలి.

–ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లు?

**అసలు ఈ శిక్షణల కంటే క్రమశిక్షణ పాటించని నేతలకు శిక్ష తప్పదనే సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలి. క్రమశిక్షణారాహిత్యం అనేది ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీల్లోనూ అంతర్భాగం అయిపోయింది. అయితే కొన్ని పార్టీల్లో కొద్దిగా తక్కువ శాతం ఉండొచ్చు. మరికొన్ని పార్టీల్లో ఎక్కువ ఉండొచ్చు. ఏదిఏమైనా కార్యకర్తల విషయంలో అన్ని పార్టీలు ఆలోచించాల్సిన సమయమిది. దశాబ్దాల తరబడి అటూ ఇటూ చూడకుండా పక్కదారి తొక్కకుండా పార్టీద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. కార్యకర్తలే పార్టీకి పునాదులనే విషయాన్ని విస్మరించరాదు. కార్యకర్తలు లేని పార్టీ పునాదులు లేని భవనంలాగా కూలి కనుమరగయ్యేలా పార్టీకూడా ఉనికిని కోల్పోక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

'కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతా' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. శిక్షణాతరగతులు అంటారు, ధర్నాలంటారు, రాస్తారోకోలంటారు, సభలు, సమావేశాలకు ప్రజలను తరలించుకురావాలంటారు. స్థానికంగా పార్టీ కార్యక్రమాలు చేపట్టి విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలంటారు. ఇలా ఒకటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తూనే ఉంటారు. పోని ఒక్కయేడాదితో ముగిసిపోయేది కాదు. నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ప్రధానంగా నాయకులు సమావేశాలకు జనాన్ని తరలించుకురావడం కార్యకర్తలకు తలకుమించిన భారంగా పరిణమిస్తున్నది. సమావేశాలకు వచ్చే వారికి భోజనం, రవాణాతోపాటు కొంత మొత్తం కూడా చెల్లించాల్సిన పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో నెలకొన్నాయి. ముఖ్యనాయకులు వచ్చినప్పుడు జనాన్ని తరలించేందుకు వాహనాల సేకరణ, అందులో జనాన్ని ఎక్కించడం, వారిని తీసుకువెళ్లి, మళ్లీ తిరిగి గ్రామానికి తీసుకువచ్చి వదిలిపెట్టేంత వరకు బాధ్యత వహించాల్సి వస్తుంది. ఇందులో కొంత ఆర్థిక భారం స్థానిక నేతలు భరించినా జనసేకరణ మాత్రం రానురాను సమస్యగానే మారిపోతున్నది. ఏ పార్టీ సమావేశాలకు అయినా ముఖ్యమంత్రులు, చివరకు ప్రధానమంత్రి ప్రసంగించే సమావేశాలకు కూడా ప్రజలు తమంతటతాము వచ్చేరోజులు పోయాయి. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడం ఎంత వ్యయప్రయాసలతో కూడిందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచిస్తే నాయకులకే బోధపడుతుంది. ఇలాంటి కార్యక్రమాలు రానురాను పెరిగిపోతుండడం కార్యకర్తల్లో ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లనే నైరాశ్యం పెరిగిపోతున్నది. దీనికితోడు వారి కుటుంబ సభ్యులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ తట్టుకుని అంతోఇంతో ఆర్థికంగా ఖర్చుపెట్టుకొని పార్టీకి సేవలు అందించినా ఏనాటికి తమకు గుర్తింపు ఇస్తారో? అసలు గుర్తింపుపొందే యోగం తమకు ఉందా? అనే వారి సంఖ్య పెరిగిపోతున్నది. యేళ్లకొద్దీ, దశాబ్దాలకొద్దీ చేస్తూనే ఉండాలి. అలా చేసిన వారు చేస్తున్నవారు ఎందరో ఉన్నారు. పైకి ఏమనలేకపోయినా ఏన్నాళ్లీ కష్టమనుకునేవారి సంఖ్య రోజురోజుకు ఎక్కువైపోతున్నది. అయినా ఏనాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదోపదవి రాకుండాపోతుందా? అనే ఆశతో ఈరాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. ఎందరో కార్యకర్తలు పార్టీకోసం ఇల్లు, ఒళ్లు గుల్లయినా లెక్కచేయకుండా కొనసాగుతూనే ఉన్నారు. అయితే ఇలా గతంలో కార్యకర్తలుగా రాజకీయజీవనం ప్రారంభించిన వారెందరో సర్పంచ్‌లుగా, మండలాధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, ముఖ్యమంత్రులుగా కేంద్రమంత్రులుగా ఎదిగిన పెద్దలు ఎందరో మన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉన్నారు. ఇందుకు ఎందరినో ఉదహరించవచ్చు. దీనికితోడు కొత్తపార్టీలు ఉద్భవించినప్పుడు పార్టీల నాయకుల మధ్య వైరుధ్యాలు పెరిగి పోటీ తీవ్రమైనప్పుడు కార్యకర్తలుగా సేవలు అందించి ప్రజాభిమానం పొందినవారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి అధికార, ప్రతిపక్షపార్టీల అభ్యర్థులను మట్టికరిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరాకాంగ్రెస్ ఏర్పడినప్పుడు నాయకులు కరవై, కార్యకర్తలే ,అందులోనూ మూడు, నాలుగు కిందిస్థాయిలో ఉన్న వారు సైతంనాయకత్వం వహించి ప్రజాభిమానం పొంది పెద్దపెద్ద పదవులకు ఎదిగారు.ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ ఎంతోమంది కార్యకర్తలు నాయకులుగా ఉద్భవించారు. ఇక తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆ ఉద్యమంలోపాల్గొన్న వారితోపాటు సాధారణ కార్యకర్తలు కూడా నాయకులయ్యారు. కానీ రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి.ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానాలతో పదవులకు ఎంపిక చేసే కాలం చెల్లిపోయింది. రాజకీయమే ఒకవ్యాపార రంగంగా రూపు దాల్చింది. పెట్టుబడి పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తమ పెట్టుబడిని రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి...ఒక విషవలయంగా ఏర్పడింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ వలయంలో నెగ్గుకు రాగలుగుతున్నారు. సామాన్య కార్యకర్తలు ఆవైపు కన్నెత్తి చూసే ధైర్యం కూడా చేయలేకపోతున్నారు. దీనికితోడు తమ కుటుంబ

**ఒక్క మాట**

సభ్యులనో,బంధువులనో రంగంలోకి దించడం కొందరి నాయకులకు పరిపాటిగా మారిపోయింది. ఇదేమీ కొత్తవిషయం కాదు. పేర్లు రాసి ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ వారసత్వరాజకీయాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి.ఈ దురదృష్టపు పరిస్థితుల్లో శిక్షణలు, ఉపన్యాసాలంటూ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం? సొంత పనులు మానుకొని, ఖర్చులు పెట్టుకొని ఈ శిక్షణాశిబిరాలకు సామాన్యకార్యకర్తలు రావాలంటే వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి?ఎన్నాళ్లు ఈ వ్యయప్రయాసాలు భరించగలుగుతారనేది జవాబులేని ప్రశ్నలే. నిజంగా సొంత డబ్బులు వెచ్చించి ఎంత మంది కార్యకర్తలు ఈ శిక్షణాశిబిరాలకు హాజరవుతున్నారనే విష యం పరిశీలిస్తే కొన్నివాస్తవాలు తెలుస్తాయి.పోని ఇంతటి శిక్షణలు ఇచ్చి కార్యకర్తలుగా, నాయకులుగా తయారు చేస్తే వారు ఏమైనా అంటబెట్టుకొని ఉంటారా అనేవిషయం చెప్పక్కర్లేదు. అసలు నిజంగా శిక్షణఇవ్వాల్సివస్తే ముందుగా పదవులు వెలగబెట్టి పార్టీ ప్రతి ష్టను, పరువును బజారులో పెడుతున్న పదకకుర్చీ నాయకులకు ఇవ్వాలి.పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. ఎన్ని శిక్షణలు ఇచ్చినా, మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా ఈ కప్పదాట్లను ప్రోత్సహించినంతకాలం ఇవన్నీ నిరుపయోగమే. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అధికారం కోసం ఆరాటపడే ప్రతి పార్టీది ఇదే పరిస్థితి. గత సాధారణ ఎన్నికల్లో ఆయా పార్టీల టిక్కెట్లపై గెలిచిన వారు ఎంతమంది పార్టీలు ఫిరాయించారో వేరే చెప్పక్క ర్లేదు. అన్నింటికంటే ఆశ్చర్యకరంగా క్రమశిక్షణ, తమపార్టీ సిద్ధాం తాలు,నిబద్ధత గురించి వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చిన పెద్దలే చొక్కా మార్చినంత తేలికగా పార్టీలు మార్చేస్తున్నారు.అంతవరకు ఆ పార్టీల్లోనే ఉండి అధినేతను, పార్టీ సిద్ధాంతాలను నెత్తినపెట్టుకొని మోసిన పెద్దలే తెల్లవారేసరికి పార్టీలు మార్చేస్తున్నారు.మొత్తం మీద దేశవ్యాప్తంగా కూడా రాజకీయాల్లో యువత భాగస్వామ్యం తగ్గిపోతున్నది. భారత రాజ్యాంగంలోని 112వ సవరణ బిల్లు 2009లో లోక్‌సభలో ఆమోదంపొందిన తర్వాత స్థానిక సంస్థల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ కల్పించే అవకాశాలు దక్కాయి. దాని ఫలితంగా క్రమేపీ రాజకీయాల్లో మహిళల సంఖ్య పెరుగుతూనే వస్తుంది. కానీ యువత విషయంలో చట్టసభలకు పోటీ చేసే అవకాశాలు దక్కడం లేదని భారత ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. డేటా ఇంటెలిజెన్స్ యూనిట్ 2019 నివేదిక ప్రకారం తెలంగాణలో 45శాతం, జార్ఖండ్‌లో 39 శాతం, హర్యానాలో 36శాతం, యువ అభ్యర్థులు రంగంలోకి దిగారు. నలభైయేళ్లలోపు వారిలో ఎక్కువశాతం స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు. కానీ ప్రధాన రాజకీయపార్టీల నుంచి పోటీ చేసిన వారిలో యువతరం సంఖ్య అతి తక్కువగా ఉంది. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు యువతరానికి కల్పించిన అవకాశాలు పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 19 శాతం, ఒడిశాలో 16 శాతం, మహారాష్ట్రలో 15శాతం, బీహార్‌లో 14శాతం, జార్ఖండ్‌లో 13 శాతం, హర్యానాలో 11 శాతం మాత్రమే యువకులున్నారు. ఎన్నికల్లో యువతకు తగిన న్యాయం చేయడం లేదని స్పష్టమవుతుంది. ఈ పరిస్థితుల దృష్ట్యా చాలా పార్టీల్లో కార్యకర్తలు వైరాగ్యంతో కొందరు, ఆగ్రహంతో మరికొందరు, ఆవేదనతో ఇంకొందరు డీలాపడిపోతున్నారు. అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు ఇందుకు భిన్నంగా లేరు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కానీ, ఇటు తెలంగాణలో కానీ పాలకులు ఎన్నో పథకాలు, మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా కార్యకర్తల ద్వారా అవిఅంతగా ప్రచారానికి నోచుకోవడం లేదు. ఆశించిన మేరకు ప్రజల్లోకి వెళ్లడం లేదు. ఎన్నికలప్పుడే గుర్తుకువస్తాం, ఇప్పుడు తమతో పనేమిటని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. అసలు ఈ శిక్షణల కంటే క్రమశిక్షణ పాటించని నేతలకు శిక్ష తప్పదనే సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలి. క్రమశిక్షణారాహిత్యం అనేది ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీల్లోనూ అంతర్భాగం అయిపోయింది. అయితే కొన్ని పార్టీల్లో కొద్దిగా తక్కువ శాతం ఉండొచ్చు. మరికొన్ని పార్టీల్లో ఎక్కువ ఉండొచ్చు. ఏదిఏమైనా కార్యకర్తల విషయంలో అన్ని పార్టీలు ఆలోచించాల్సిన సమయమిది. దశాబ్దాల తరబడి అటూ ఇటూ చూడకుండా పక్కదారి తొక్కకుండా పార్టీద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. కార్యకర్తలే పార్టీకి పునాదులనే విషయాన్ని విస్మరించరాదు. కార్యకర్తలు లేని పార్టీ పునాదులు లేని భవనంలాగా కూలి కనుమరగయ్యేలా పార్టీకూడా ఉనికిని కోల్పోక తప్పదు. ●

# మానవత్వానికి మాయని మచ్చ మణిపూర్ ఘటన!

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మణిపూర్‌లో పరిపాలన చేతకాక, శాంతి భద్రతలు నశిస్తుంటే గత రెండు నెలలుగా బిజెపి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహించి నీచ రాజకీయం చేస్తున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియోలు, అసాంఘిక శక్తుల దురాగాతాలను స్పష్టంగా చూపుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలను రక్షించాల్సిన పోలీసులు, పారామిలటరీ దళాలు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నాయి. మణిపూర్‌లో స్త్రీల మానాలకు, పురుషుల ప్రాణాలకు రక్షణలేకుండా పోయింది. మణిపూర్‌లో మానవత్వం మంటకలిసింది. పశుప్రవర్తన పెచ్చుపెరిగింది.' మైనార్టీలకు మన దేశంలో రఁక్ష లేదు ' అని ఈ వీడియోలు ప్రపంచానికి ఎలుగెత్తిచాటుతున్నాయి. ఒక్క బిజెపి పాలనలో తప్ప గతంలో ఎన్నడూ మనదేశ ప్రతిష్ట ఇంతగా దిగజారలేదు. మణిపూర్‌లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి ఆధీనంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కారే పాలిస్తుంది. వారి పాలనలో ప్రభుత్వ అనుకూల మూకలు పశుప్రవర్తనతో ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ తెస్తున్నారు. మణిపూర్‌లో ముగ్గురు గిరిజన స్త్రీలను అల్లరిమూకలు గుంపులుగా చుట్టుముట్టారు. కర్రలు, కత్తులు, ఆయుధాలు ధరించి, వారిని వివస్త్రలను చేసి, వీధులలో తోసుకుంటూ బహిరంగంగా ఊరేగిస్తూ పొలాలలోకి ఈడ్చుకుంటూపోతున్న దృశ్యాలు ఈ వీడియోలో కనపడుతున్నాయి. అక్కడ ఆ స్త్రీలపై సామూహిక మానభంగాలు చేశారు. వారిలో 21 సంవత్సరాల కాలేజీలో చదువుకుంటున్న అమ్మాయి కూడా ఉంది అని వార్తలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఆమె సోదరుడికి 19 సంవత్సరాల వయసు ఉంటుంది. అతడిని కూడా కొట్టి హింసించి చంపేశారు. రాక్షసులు కూడా ఇంత నీచానికి వడిగట్టరు. మణిపూర్ గత రెండు నెలలుగా తగలబడుతుంటే బాధ్యత లేని ప్రధాని ఎన్నికల ప్రచారాలకు విదేశీ పర్యటనలకు వెళ్లడం,దానికి దేశం, విదేశాల్లో బిజెపి అనుకూలవర్గాలు జేజేలు పలకడం అమానుషత్వానికి పరాకాష్ట. కనీసం ప్రధాని బాధితులను ఓదార్చలేదు. వారికి ధైర్యం చెప్పలేదు. శాంతి భద్రతలపై సమీక్షచేయలేదు. మణిపూర్‌ను వదిలి ఇతర ప్రాంతాలకు ప్రాణభయంతో వలసలు పోతున్నవారికి భరోసా కల్పించలేదు. పోలీసులకు మార్గదర్శకత్వం చూపలేదు. మణిపూర్‌లో గత రెండు నెలలుగా హింసా సంఘటనలు చెలరేగుతూనే ఉన్నాయి. గృహదహనాలు కొనసాగుతున్నాయి. స్త్రీలు, పిల్లలు, వృద్ధులు అహాకారాలు చేస్తున్నారు. స్త్రీలపై హత్యాచారాలు కొనసాగుతున్నాయి. పోలీసుల కాల్పుల్లో 86 మంది పైచిలుకు మరణాలు సంభవించాయి. మరో గుజరాత్ మారణకాండను మరిపించేలా మైనార్టీ గిరిజనులపై సామూహిక హింసాకాండ జరుగుతూనే ఉంది. తమను రక్షించమని, తమ ప్రాణాలను కాపాడమని భగవంతుణ్ణి వేడుకుంటున్న వందలాది క్రైస్తవులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. వారి వందలాది ప్రార్థనా మందిరాలైన చర్చిలను ధ్వంసం చేశారు. హిందూ మతంమత్తులో హింస హద్దులుదాటింది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన వీడియోల ఆధారంగా కేంద్ర ప్రభుత్వంపై సుప్రీకోర్టు ఘాటైన హెచ్చరికలు చేసింది. ఇకనైనా మోడీ ప్రభుత్వం కనీసం స్పందిస్తుందా? ఈ దురాగాతాలకు బాధ్యత వహిస్తుందా? లేదా ఎప్పటి మాదిరిగానే 'దున్నపోతు మీద వర్షం పడినట్లు' స్థబ్దంగా, మౌనంగా ఉండి పోతుందా? వేచిచూడాలి. ఈ విషయంలో సుప్రీంకోర్టు సుమోటోగా కేసును తీసుకొని, మణిపూర్ సంఘటనలపై తన ప్రత్యక్ష పర్యవేక్షణలో సత్వరవిచారణ జరిపించి దోషులను కాలయాపన లేకుండా కఠినాతికఠినంగా శిక్షించాలి. మణిపూర్‌లో జరిగిన, జరుగుతున్న అరాచకత్వంపై మానవతా వాదులు, ప్రజాస్వామిక వాదులు మనుషులుగా స్పందించాలి. అసమర్థ బిజెపి పాలనను ఐక్యంగా ఎండగట్టాలి. దేశ విదేశీ (ప్రింట్, ఎలక్ట్రానిక్) మీడియా కళ్లు తెరవాలి. సోషల్‌మీడియా ప్రజాపక్షం వహించి మణిపూర్ దురాగతాన్ని ఖండించాలి. ఇలాంటి సంఘటనలు దేశంలో మరో చోట జరగకుండా చర్యలు తీసుకోవాలి. ●

# ప్లాస్టిక్‌పై నిషేధం అమలు ఎక్కడ?

డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా యేడాదికి 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ తయారుకావడం, అందులో సగానికిపైగా ప్లాస్టిక్ ఒకేసారివాడి పారవేస్తూ (సింగిల్ యూజ్),10శాతం తిరిగి వాడుకోవడం ( రీసైకిల్), 20మిలియన్ టన్నుల ప్లాస్టిక్ చివరికి నదులు,సరస్సులు, సముద్రజలాలతో కలవడం మనకు తెలియకుండానే జరిగిపోతున్నది. మునిసిపల్ ఘనవ్యర్థాలు, ప్లాస్టిక్ ఫిలిమ్స్, మురుగునీరు, రసాయన ఎరువుల రూపంలో నేల మన్నుకాలుష్యం అవుతున్నది. తీవ్రమైన ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ఈ యేడాది ప్రపంచ పర్యావరణ దిన 2023నినాదంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమేద్దాం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం సముచితంగా ఉన్నది. ఔషధాలు, సౌందర్య సాధనాలు లాంటి పలుపరిశ్రమలు విరివిగా మైక్రోప్లాస్టిక్స్‌ను విచక్షణారహితంగా వాడుతున్నాయి. నేడు మానవాళి వాడుతున్న తాగునీటితోపాటు పీల్చే గాలి, నడిచే నేలలో కూడా అధిక పరిమాణంలో మైక్రోప్లాస్టిక్స్ అవశేషాలు కనిపిస్తున్నాయి. ప్రజారోగ్య పరిరక్షణ, సకల ప్రాణికోటి రక్షణ, దేశవాసుల సంక్షేమం, దేశ సుస్థిరాభివృద్ధి,మానవాళి సుఖజీవనానికి బాటలు వేసే మార్గంగా ప్లాస్టిక్ నిషేధమనే ముఖ్య నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషదాయకం. అతి ప్రమాదకర 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఒకేసారి వాడి పడేసే ప్లాస్టిక్) వాడకాన్ని నిషేధిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా నిర్ణయం తీసుకుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించిన 100 దేశాల జాబితాలో ఇండియా 94వ స్థానంతో చేరినట్లు అయింది.గతంలో కూడా ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణకు ప్రయత్నించడం జరిగినా ఆశించిన ఫలితాలు అమలులో కనిపించలేదు. భూమండలానికి జీవకోటి మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని తరుముతూ దేశంలోని 140 కోట్ల భారతీయ ప్రజల ఆయురారోగ్యాలను కాపాడడంలో ఈ నిర్ణయం ప్రముఖ పాత్రను వహిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. దేశవ్యాప్తంగా మహానగరాలు, పట్టణాలు, వీధులు, నాలాలు, పల్లెలు, నదులు, మహాసముద్రాలు నేడు గరళప్లాస్టిక్ కాలుష్యంతో అకాలమరణాలు, కేన్సర్, హృదయనాళ జబ్బులు, జీర్ణకోశ వ్యాధులు, కాళ్లనొప్పులు, దీర్ఘకాలిక వాపులు, న్యూరో సంబంధ వ్యాధులు, స్ట్రోక్స్ లాంటి తీవ్ర అనారోగ్యాలు కలుగుతున్నాయి. ప్లాస్టిక్ స్ట్రాలు, థర్మకోల్, డిస్పోజబుల్ ప్లాస్టిక్, కప్స్,గ్లాసెస్, ఇయర్‌బడ్స్, ఐస్‌క్రీమ్ కప్స్, స్వీట్ బాక్సులు, కత్తులు, పివిసి బ్యానర్లు, ప్లేట్లు, స్ట్రాలు, ట్రేలు, స్పూన్లు, బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ అలంకార సామాగ్రి, సిగరెట్ పెట్టెలు లాంటి 19 రకాల సింగిల్ యూజ్‌ప్లాస్టిక్ వస్తువుల వినియోగ ఉత్పత్తులను నిషేధించడం ముదావహం. నేడు సింగిల్ యూజ్‌ప్లాస్టిక్ ఉత్పత్తులను



తయారుచేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా, విక్రయించినా, చట్టవ్యతిరేకం. దండనీయమని తెలుసుకోవాలి. ప్లాస్టిక్‌వ్యర్థాల నియంత్రణలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఒకేసారి వాడుకునే ప్లాస్టిక్స్‌ను నిషేధిస్తూ,ఘనప్లాస్టిక్ దిగుమతులను రద్దుచేస్తూ ప్రజారోగ్యానికి పట్టం కట్టడానికి కంకణబద్ధులం అవుదాం. ఇండియాలో యేడాదికి దాదాపు 14 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వినియోగం కావడం, అనంతరం కాలుష్యభూతంగా మారడం చూస్తున్నాం. వాడిపడేసిన జీవ విచ్ఛిన్నం చెందని ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయగల యంత్రాంగం లేకపోవడంతో ప్లాస్టిక్ విషవ్యర్థాలతో మానవాళి సహజీవనం చేయాల్సిన అగత్యంఏర్పడింది. 1950 నుంచి నేటివరకు భారతదేశవ్యాప్తంగా 8.3 బిలియన్‌టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి కావడం, దీనిలో కనీసం 60 శాతం నేల, నీటిలో నిక్షిప్తం కావడంతో మానవ మనుగడకే ముప్పు ఏర్పడింది. ఐరాస అంచనాల ప్రకారం కనీసం 100 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలను చేరి జలచరాలకు ప్రాణాంతకంగా మారడం చూస్తున్నాం. పలు జలచరాలు, ఇతర జంతువుల శరీరాల్లోకి మైక్రోప్లాస్టిక్ చేరి అనారోగ్య కారణంగా మారడం వాస్తవమని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు జీవ విచ్ఛిన్నం కావడానికి కనీసం వంద ఏళ్లు అయినా పడుతుందని గమనించాలి. క్రమంగా దశలవారీగా డిస్పోజబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేసే ప్రయత్నాలు జోరందుకోవడం హర్షదాయకం. నేటిసమాజం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగులు, బాటిల్స్ నిషేధం కూడా తీసుకురావాలి. ప్లాస్టిక్ నిషేధ నిర్ణయంతో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుతాయని ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు కుటిల విజ్ఞపనలు చేయడం హాస్యాస్పదం స్వార్థపూరితం, ఆక్షేపణీయంగా తోస్తున్నది. అగ్నికి ఆజ్యం పోసినట్లు 2060 నాటికి 1.2 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తికి శిలాజ ఇంధనాలు వాడడంతో కార్బన్ ఉద్గార సంక్షోభానికి ఊతం ఇవ్వడమే కాకుండా సాలీనా 1 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలకు జననానికి కారణం అవుతుందని నిపుణులు వాపోతున్నారు. ఐరాస పర్యావరణ కార్యక్రమం అంచనా ప్రకారం నిమిషానికి ఒక మిలియన్ ప్లాస్టిక్ బాటిల్స్ అమ్ముడుపోవడంతో పాటు సాలీనా ఐదు ట్రిలియన్ల ప్లాస్టిక్ సంచులు ప్రపంచవ్యాప్తంగా వినియోగించబడుతున్నాయి. మొత్తం ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో 50 శాతం ఒకేసారి వాడి నిర్దాక్షిణ్యంగా పడేయడం జరుగుతోందని ప్లాస్టిక్ సమస్య ప్రపంచ సమస్యగా అవతరించడం చూస్తున్నాం. ప్లాస్టిక్ కట్టడికి ప్రపంచ దేశాలు సత్వరమే నడుం బిగించాల్సిందే. జనవరి 2022లో ఫ్రాన్స్ ప్రభుత్వం పండ్లు, కూరగాయలు, సరుకుల ప్యాకింగ్‌ల్లో ప్లాస్టిక్‌వాడకాన్ని నిషేధించడం శుభపరిణామం. నేడు భారత ప్రభుత్వం తీసుకున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని క్షేత్రస్థాయిలో కఠిన పర్యవేక్షణతో ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 15 ప్రకారం ఒక లక్ష వరకు ఫైన్, ఐదేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు ఏకకాలంలో విధించవచ్చనే విషయాలను బహుళ ప్రచారం చేయాలి. ●

# పోలీసులే మమ్మల్ని అల్లరిమూకకు అప్పగించారు : మణిపూర్ బాధితురాలు

ఇంఫాల్, జులై 21: దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపుపై కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన 21 ఏళ్ల మహిళ నేషనల్ మీడియా సంస్థకు సంచలన విషయాలు వెల్లడించారు. ఆ రోజున జరిగిన అమానవీయ ఘటన గురించి చెప్పారు. కాపాడాలని పోలీసులను ఆశ్రయిస్తే వాళ్లే తమను ఆ



ఆందోళన చేస్తున్న గుంపు వద్ద వదిలేశారని పేర్కొన్నారు. అయితే ఈ వీడియో తీసిన సంఘటన తనకు గానీ, తన కుటుంబానికి గానీ తెలియదని తెలిపారు. ఆ అల్లరి మూకలో ఉన్న యువకులు తమపై అనాగరికంగా వ్యవహరించారని పట్టపగలే తనపై అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మే 3వ తేదీన కుకీ తెగకు చెందిన వారు భారీగా ర్యాలీ తీయడంతో మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ప్రారంభం అయ్యాయి. ఆ మరుసటి రోజు ఈ ఘటన జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. మెయిటీ వర్గానికి చెందిన 800 మంది నుంచి వెయ్యి మంది గుంపు తమ గ్రామంపై దాడి చేస్తున్నారన్న సమాచారంతో తాను, తన తండ్రి, సోదరుడితో కలిసి పారిపోయి అటవీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు వివరించారు. తమతో మరో ఇద్దరు మహిళలు కూడా వచ్చినట్లు తెలిపారు. అయితే పోలీసులు తమను అక్కడి నుంచి స్టేషన్‌కు తీసుకెళ్లే సమయంలో మెయితీ వర్గానికి చెందిన గుంపు అడ్డుకుందని దాంతో పోలీసులు తమను వారికి అప్పగించారని వెల్లడించారు. వారు తమపై దాడి చేస్తుండగా అడ్డుకున్నందుకు తన తండ్రి, సోదరుడిని అక్కడికక్కడే కొట్టి చంపారని చెప్పారు. ఇద్దరు పురుషులు చనిపోవడంతో మిగిలిన ముగ్గురు మహిళల్లో ఒక మహిళ తప్పించుకుందని అనంతరం తనతో పాటు మరో మహిళపై ఆ గుంపు అమానుషంగా ప్రవర్తించినట్లు వివరించారు. ఆ ఇద్దరు మహిళల్లో వయసులో చిన్న అయిన తనను పట్టపగలే బహిరంగంగా గ్యాంగ్‌రేప్ చేశారని తెలిపారు. పోలీసులే తమను ఆ అల్లరి మూకకు అప్పగించారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తమను బట్టలు విప్పాలని తీవ్ర బలవంతం చేశారని అనంతరం నగ్నంగా చేసి ఊరేగింపు చేశారని పేర్కొన్నారు. తమ ప్రైవేట్ భాగాలపై చేతులు వేసి ఇష్టం వచ్చినట్లు చేశారని జరిగిన ఘోరాన్ని తలచుకుని కన్నీరు పెట్టుకున్నారు. ఆ తర్వాత తనపై అత్యంత అమానవీయంగా సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పారు. అనంతరం ఆ అల్లరి మూక తమను అక్కడే వదిలేసి వెళ్లారని దీంతో తాము అక్కడి నుంచి తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై మే 18వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నారని ఆ మహిళ పేర్కొన్నారు. అయినా నిందితులను పట్టుకోవడంగానీ అరెస్టులు చేయడంగానీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై గ్యాంగ్ రేప్ చేసిన వారిలో కొంతమందిని మాత్రమే తాను గుర్తుపట్టగలనని మిగతా వారు ఎవరో తనకు తెలియదని పేర్కొన్నారు. తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిలో తన సోదరుని స్నేహితుడు కూడా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో బయటకు వచ్చేంత వరకు తనకు గానీ, తన కుటుంబానికి గానీ వీడియో తీసినట్లు తెలియదని పేర్కొన్నారు. మణిపూర్‌లో చెలరేగుతున్న హింస కారణంగా ఇంటర్నెట్‌పై నిషేధం విధించారని అందుకే ఇంత ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త కూడా స్పందించారు. తాను భారత సైన్యంలో పనిచేశానని కార్గిల్ యుద్ధ సమయంలో పోరాటం చేసినట్లు చెప్పారు. ఆ అల్లరిమూక జంతువులలాగే తన భార్య, మరో మహిళపై అమానవీయంగా ప్రవర్తించారని, ఆయుధాలతో చంపే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.

# శ్రీలంక తమిళుల కోసం 13వ అధికరణం అమలుచేయాలి



## శ్రీలంక అధ్యక్షుడికి ప్రధాని మోడీ సూచనలు

న్యూఢిల్లీ,జులై 21: శ్రీలంకతమిళులపట్ల ఆత్మగౌరవం, హుందాజీవనం కలిగించేందుకువీలుగా శ్రీలంక రాజ్యాంగంలోని 13వ అధికరణాన్నిఅమలుచేయాలని ప్రధాని నరేంద్రమోడీ ఆదేశ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కోరారు. శ్రీలంక అధ్యక్షుడు సంక్షోభం తర్వాత మొట్టమొదటిసారిగా భారత్‌లోపర్యటించారు. ప్రధాని మోడీతో భేటీ అయిన రణిల్ అనేక మౌలికవసరుల ప్రాజెక్టులపై సుదీర్ఘచర్చలుజరిపారు. రెండుదేశాలమధ్య కనెక్టివిటీ మరింతపెరగాలంటే అభివృద్ధిపరంగా సంయుక్త కార్యాచరణ అవసరమని మోడీ సూచించారు. భారతీయ సంతతికి చెందిన తమిళుల ఆర్థిక వృద్ధికి అభివృద్ధికి సహాయ ప్యాకేజిని కూడా యమోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. శ్రీలంకలో తమిళులు నివసించడం ప్రారంభించి 200 ఏళ్లు అవుతున్న సందర్భంగా అక్కడి తమిళులకు ప్రధానిమోడీవ ప్యాకేజిని ప్రకటించారు. గత ఏడాది తీవ్రసంక్షోభంలో ఉన్న సమయంలో భారత్ అందించిన సాయం మరువలేనిదని నవాళ్ల మయ కాలంలో భారత్ చేయూత నిచ్చిందని రణిల్ విక్రమ్ సింఘే పేర్కొన్నారు. అధ్యక్షుడు విక్రమ్‌సింఘే తనకు సమగ్ర ప్రణాళిక అందచేసారని, శ్రీలంక తమిళుల ఆకాంక్షలను అక్కడిప్రభుత్వం నెరవేర్చగలదని పూర్తి నమ్మకంతో ఉన్నట్లు మోడీ పేర్కొన్నారు. శాంతిసామరస్యం, సమ న్యాయం, సమాన త్వంతో కూడిన శ్రీలంక పున ర్ని ర్మాణం జరగాల న్న దే తమ ఆ కాం క్ష అని మోడీ రణిల్‌కు వివరించారు. ఇం దు కోసం ప్రత్యేకించి పొం దు పరిచిన 13 వ అధికర ణాన్ని అమలు చేసి ప్రాదేశిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అంతకు ముందు ఇరువురు అధినేతలు హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ, పునరుత్పత్తి విద్యుత్; ట్రింకోమలి జిల్లాలో అభివృద్ధిప్రాజెక్టులు, రెండుదేశాల్లోను ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థలపై ఒప్పందాలు జరిగాయి. 13వ అధికరణం అనేది శ్రీలంక రాజ్యాంగంలో మూడు దశాబ్దాల నాటిది. అధికార వికేంద్రీకరణను నిర్దేశిస్తోంది. తొమ్మిదిప్రాదేశికాల్లో ఈ అధికరణం ఇప్పటికీ అమలుకాలేదు. శ్రీలంక ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులకింద 75 కోట్లు ప్యాకేజిని ప్రకటించారు. ప్రస్తుతం శ్రీలంక ఇంధన సంక్షోభం ఎదుర్కొంటున్నదని, అధిక ద్రవ్యోల్బణంతో సతమతం అవుతున్నదన్నారు. విదేశీ కరెన్సీ నిల్వలు పడిపోవడంతో దిగుమతులకు కష్టం అవుతున్నది, అందువల్లనే ఇరుదేశాల పరస్పర సహకారం కోసం అవగాహనతో ముందుకుపోవాల్సిన అవసరం ఉందని, భద్రత, అభివృద్ధిపరంగా పరస్పర సహకారం ఎంతో అవసరమని మోడీపేర్కొన్నారు. తమిళనాడులోని నాగపట్టణం నుంచి ఉత్తర శ్రీలంకలోని కంకేశంతురై వరకూ పడవలతో రవాణాసేవలు కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రెండుదేశాలమధ్య విద్యుత్ గ్రిడ్‌ను లింక్‌చేసేందుకు శరవేగంగా కృషిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇరుదేశాలమధ్య వంతెనతో పాటు పెట్రోలియం పైపులైన్‌ను కూడా నిర్మించేందుకు ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని మోడీ అన్నారు. శ్రీలంక అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని శ్రీలంకలోని అన్నివర్గాలకు మేలుచేసేందుకే నిరంతర కృషిచేస్తున్నట్లు అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే అన్నారు. అంతర్గతంగాను, బయట కూడా దేశం ప్రగతిపై నమ్మకం నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని పార్టీల నాయకులను కూడా ఆహ్వానించి ఏకాభిప్రాయ సాధనకు కృషిచేస్తామన్నారు. శ్రీలంక ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థికవృద్ధి బాటపైనే ఫోకస్ పెడుతున్నదని చెపుతూ చెన్నైనుంచి జాఫ్నాకు ఎయిర్‌కనెక్టివిటీని స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు.

## కార్గిల్‌లో దేశాన్ని కాపాడినా భార్యను కాపాడుకోలేకపోయా
# మణిపూర్ బాధితురాలి భర్త

ఇంఫాల్, జులై21: మణిపూర్ మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన ఘటనకు సంబంధించిన వీడియో సంచలనంగా మారిన వేళ రకరకాల విషయాలు బయటికి వస్తున్నాయి. బాధితుల్లో ఒకరైన మహిళ భర్త ఇండియన్ ఆర్మీలో పనిచేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన యావత్ దేశాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేసిన వేళ ఈ విషయం బయటికి రావడం సంచలంగా మారింది. అ అమానవీయ ఘటనపై స్పందించిన బాధితురాలి భర్త మాజీ సైనికుడు. యుద్ధంలో దేశాన్ని రక్షించిన తాను తన



భార్యను మాత్రం ఇలాంటి ఘటన నుంచి కాపాడుకోలేకపోయానని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ మాజీ సైనికుడు భారత ఆర్మీలో పనిచేసి రిటైర్ అయినట్లు తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 1999లో భారత్, పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో తాను ఇండియన్ ఆర్మీలో పనిచేసినట్లు తెలిపాడు. ఆ సమయంలో శత్రుదేశం నుంచి భారతదేశాన్ని కాపాడినట్లు పేర్కొన్నాడు. దీంతోపాటు ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్‌లో భాగంగా శ్రీలంకలోనూ పనిచేసినట్లు చెప్పాడు. ఇలా దేశం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తాను తన ఇంటిని, భార్యను, గ్రామాన్ని మాత్రం రక్షించుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటన తనను ఎంతో బాధిస్తోందని కుంగుబాటుకు గురిచేస్తోందని కన్నీరు పెట్టుకున్నాడు. మే 4వ తేదీన తమ గ్రామంపై దాదాపు వెయ్యి మంది అల్లరిమూక దాడి చేసిందని, చాలా ఇళ్లకు నిప్పు పెట్టిందని పేర్కొన్నాడు. ఆ తర్వాత ఇద్దరు మహిళలను అందరి ముందే బట్టలు విప్పించి ఊరేగించారని ఆపై గ్యాంగ్ రేప్ చేశారని తెలిపాడు. ఆసమయంలో సంఘటనా స్థలం లోనే పోలీసులు ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఇంతటి దారుణానికి పాల్పడిన ఆ నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశాడు. భారత సైన్యంలో పనిచేసిన ఆ వ్యక్తి అస్సాం రెజిమెంట్‌లో సుబేదార్‌గా సేవలందించినట్లు తెలుస్తోంది.

# నేడు ప్రధాని మోడీ 77 వేలమందికి నియామక పత్రాలు
## దేశవ్యాప్తంగా 44 కేంద్రాల్లో వర్చువల్‌గా ప్రారంభం



న్యూఢిల్లీ,జులై 21: ప్రధాని నరేంద్రమోడీ కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి ఉద్యోగాలు పొందిన 70వేల మందికి నియామక పత్రాలను అందించనున్నారు. శనివారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఈనియామకపత్రాల జారీ కార్యక్రమం ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా ఈరోజ్‌గార్‌మేళాల 44 కేంద్రాల్లోజరుగుతుంది కేంద్రప్రభుత్వ శాఖల్లో ఈ నియామకాలు జరుగుతాయి. కేంద్రపాలితప్రాంతాలు, కేంద్రప్రభుత్వ సర్వీసుల్లో ఈ కొత్త అభ్యర్థులు నియమితులవుతారని ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. ఆ తర్వాత అభ్యర్థులనుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. రెవెన్యూ, ఆర్థికసేవలు, పోస్టల్‌శాఖ, పాఠశాల విద్య, ఉన్నతవిద్య, రక్షణరంగం, ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవరులు, వ్యక్తిత్వ వికాసం శిక్షణ, హోంశాఖ వంటి వాటిల్లో వీరికి నియామకాలుజరిగాయి. ఉపాధికల్పనకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, యువతకు భరోసా ఇచ్చేందుకు ఈ పత్రాలు నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యువతకు అర్థవంతమైన, అనుకూలమౌఐన అవకాశాలు లభిస్తాయి. నియామకపత్రాలు అందుకున్న వారిని సుశిఇతులగా తయారుచేసేందుకు కర్మయోగి ప్రారంభం అనే ఆన్‌లైన్ మాడ్యూల్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐజిఒటి కర్మయోగి పోర్టల్‌లో ఇపుడు 580కి పైగా ఈలెర్నింగ్‌కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఎక్కడినుంచయినా, ఏ ఎలక్ట్రానిక్‌ఫరికరంనుంచి అయినా సరే అందుబాటులోకి తెచ్చుకునే సౌకర్యం ఉందని పిఎంఒ కార్యాలయం వెల్లడించింది.

## మధ్యప్రదేశ్ ఓటర్లు మళ్లీ కాంగ్రెస్ వైపే!
# గ్వాలియర్‌లో ఎఐసిసి కార్యదర్శి ప్రియాంకగాంధీ



గ్వాలియర్,జులై 21: మధ్యప్రదేశ్‌ప్రజలు బిజెపితో విసిగిపోయారని, వారంతా ఇపుడు కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపిస్తున్నట్లు కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా వెల్లడించారు. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్వస్థలం అయిన గ్వాలియర్‌లో ఆమె ఎన్నికల ర్యాలీని నిర్వహించారు. రాణి లక్ష్మీభాయికి నివాళులు అర్పించిన అనంతరం ర్యాలీలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. రాజకీయాల్లో నిబద్ధత కొరవడిందని, ప్రధాని దృష్టిలోసీనియర్ రాజకీయ నాయకులు అందరూ దొంగలుగా భావిస్తారని ఆమె ధ్వజమెత్తారు. రాజకీయాల్లో గౌరవం, హుందాతనం గడచిన తొమ్మిదేళ్లుగా అందరించిపోయిందని అన్నారు. 77రోజులుగా మణిపూర్ తగులబడిపోతుంటే మహిళలసంఘటన తర్వాత ప్రధాని నోరువిప్పారని, దారుణం దురదృష్టం అని ముక్తసరి మాటలు చెప్పారన్నారు. గడచిన 40 రోజుల్లో మధ్యప్రదేశ్‌కు ప్రియాంక రెండోసారి వచ్చారు. ఈ ఏడాది చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారానికి ఆమె శ్రీకారంచుట్టారు. గతనెల 12వ తేదీనే ఆమె పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారుప. జబల్‌పూర్‌లో ర్యాలీ నిర్వహించడంద్వారా ఎన్నికల్లో పార్టీ నియమావళి, లక్ష్యాలను ఆమె వివరించారు. మధ్యప్రదేశ్‌ప్రజలు కాంగ్రెస్‌కు ఓటువేసి గెలిపిస్తే మహిళలుకుటుంబంలో ఒకరికి 1500 నెలసరి ఆర్థికసాయం అందిస్తామని, 100 యూనిట్లవరకూ విద్యుత్ ఉచితంగా అందిస్తామని, పాత పింఛన్ వ్యవస్థను మళ్లీ నిర్మిస్తామన్నారు. ఎంపిలోని శివరాజ్‌సింగ్ ప్రభుత్వం అవినీతితో కూరుకునిపోయిందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేకపోతోందనిచెప్పిన ప్రియాంకతిరుగుబాటుచేసిన ప్రస్తుతకేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాపైనా విమర్శలు గుప్పించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

## బాలివుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్‌కు రూ.1.55 కోట్ల టోపీ



ముంబయి, జులై 21: బాలివుడ్ నటుడు వివేక్ ఒబరాయ్‌ను నమ్మించి 1.55 కోట్లకు మోసం చేసిన ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసులునమోదుచేసారు. వివేక్ ఒబరాయ్‌ను తమ సంస్థల్లో పెట్టు బడులు పెట్టాలని, చిత్ర నిర్మాణ సంస్థల్లోను పెట్టుబడులు పెడితే భారీ రిటర్నులుచూపిస్తామని ప్రలోభాలకు గురిచేసి 1.55 కోట్లు పెట్టుబడులు రాబట్టారు. అయితే ఎప్పటికీ సంస్థలనుంచి ఎలాంటి రిటర్నులు రాకపోవడంచూసిన వివేక్ పోలీసులను ఆశ్రయించారు. వివేక్ సంస్థ ఛార్టెడ్ అకౌంటెంట్ ఎఐడిసి పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు వ్యక్తులపై ఫిర్యాదులుచేసారు. ఒక చిత్రనిర్మాత, మరో ఇద్దరు బిజినెస్ పార్టనర్లుగా వచ్చి వివేక్‌నుంచి 1.55 కోట్లు తీసుకున్నారన్నారు. అయితే నిందితులు ఈ పెట్టుబడి సొమ్మును వారి సొంతానికి వాడుకున్నారని, వాస్తవానికి వివేక్ భార్య కూడా ఈ సంస్థల్లో భాగస్వామిగా ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఐపిసి 34, 409, 419, 420 సెక్షన్లకింద కేసులునమోదుచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈకేసును దర్యాప్తుచేస్తున్నట్లు అంధేరిపోలీసులు తెలిపారు.

# పొరుగు రాష్ట్రాల నుంచి మణిపూర్‌కు డిఐజి స్థాయి అధికారులు

న్యూఢిల్లీ, జులై21: జాతుల మధ్య ఘర్షణలో అట్టుడుకుతున్న మణిపుర్‌కు ఇతర రాష్ట్రాల నుంచి సీనియర్ పోలీస్ అధికారులను తరలిస్తున్నారు. ఈ క్రమంలో నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి ఇద్దరు డిఐజి స్థాయి అధికారులను మణిపుర్‌కు పంపారు. ఆ రాష్ట్రంలోని దాదాపు 5,000 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లను మరింత



ప్రభావంతంగా వినియోగించుకునేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను నిర్వహించే పరిధులను పునర్వ్యవ స్థీకరించారు. ఈ క్రమంలోనే సీనియర్ అధికారులను తరలించి బాధ్యతలు అప్పగించారు. పునర్ వ్యవస్థీకరణ చేసిన పరిధి లోని సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను కొత్త అధికారులు చూడనున్నారు. సీఆర్‌పిఎఫ్ డిజి సుజయ్‌లాల్ థోసెన్ కేంద్ర హోం శాఖతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది పూర్తిగా అసాధారణ పరిస్థితి. గతంలో ఇక్కడ కేవలం ఆరు కంపెనీల సిఆర్‌పిఎఫ్ దళాలు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 57 కంపెనీలు విధులు నిర్వహిస్తున్నాయి. ఈ కొత్త అధికారులు అక్కడ కనీసం ఆరు నెలల పాటు విధులు నిర్వహిస్తారు. దీంతో వారు అక్కడ తగిన రీతిలో బాధ్యతలు నిర్వహించ గలుగుతారు అని కేంద్ర హోంశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవల ఐజి ఆయుష్మాన్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం మణిపూర్‌లో పరిస్థితి దృష్ట్యా సిఆర్‌పిఎఫ్ దళ్ళాలు భారీ ఎత్తున మోహరించాయి. వ్యూహాత్మక ప్రాంతాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి డిఐజిస్థాయి అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి డిఐజి స్థాయి అధికారులు ఇక్కడి బాధ్యతలను స్వీకరిస్తారు అన్నారు. మణిపుర్‌లో మే 3న రెండు తెగల మధ్య తొలుత హింస చెలరేగింది. రెండు వర్గాల దాడులతో మణిపుర్ రాజధాని ఇంఫాల్‌కు 35 కిలోమీటర్ల దూరం లోని కాంగ్‌పోక్పి జిల్లా ఉలిక్కిపడింది. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో నమోదర చేసిన వివరాల ప్రకారం మైతేయ్ వర్గానికి చెందిన ఓ మహిళపై అత్యాచారం చేశారన్న ఆరోపణలపై కొందరు యువకులు కుకి వర్గానికి చెందిన గ్రామాలపై దాడులకు ఉపక్రమించారు. ఈ క్రమంలో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. తాజాగా నిందితులను వదిలిపెట్టమని ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించాల్సి వచ్చింది.

# ఇంటి బయట వాన్‌లోని టమాటా చోరీ
## పుణేలో పోలీసులకు రైతు ఫిర్యాదు



పూణె(మహారాష్ట్ర), జులై 21: మహారాష్ట్రలో ఒక టమోటా రైతు తన ఇంటిబయట భద్రంచేసుకున్న 400 టమోటాలను దొంగలు ఎత్తు కెళ్లారని, తన పంటపొలంలో సాగుచేసిన 400 కిలోల టమోటాలను ఇంటిబయట వాన్‌లో బాక్సుల్లో ఉంచానని, ఈ మొత్తం టమోటాలను ఎత్తుకెళ్లినట్లు పూణె పోలీసు లకు ఫిర్యాదు అందింది. పూణెపరిధిలోని శిరుర్ తెహసీల్‌పరిధిలతోని పింపర్‌ఖేద్ గ్రడామస్తుడు అరుణ్ ధోమ్ తనింట్లో అమ్మకానికని ఉంచిన 400 కిలోల టమోటాలను దొంగలు ఎత్తుకునిపోయినట్లు ఫిర్యాదులో వెల్లడించినట్లు తెలిపారు. ఒక వాహనంలో 20 క్రేట్లలో టమోటాలను ఉంచి ఇంటిబయట ఉంచానని పోలీసులకు తెలిపాడు. తెల్లారి లేచి చూసేసరికి టమోటా క్రేట్లు కనిపించలేదని ఆపరిసరాల్లో వెదికిన తర్వాత ఎవరో దొంగిలించుకుపోయినట్లు గుర్తించానని తెలిపాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిపాడు. రైతు ఫిర్యాదు ఆధారంగా దొంగతనం కేసును రిజిస్టరుచేసినట్లు పోలీసులు తెలిపారు. టమోటాధరలు దేశవ్యాప్తంగా భారీ ఎత్తున పెరిగిన తరుణంలో ఇలా దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. కిలో 10నుంచి 20 రూపాయలున్న టమోటాలు ఒక్కసారిగా 80నుంచి 100 రూపాయలకు పెరిగాయి. సరఫరాలోపం వల్ల కొంత, వేసి వడగాడ్పులవల్లకొంత టమోటా దిగుబడి తగ్గిందని, వీటికితోడు భారీ వర్షాలు కూడా పంటను దెబ్బతీసినట్లు టమోటారైతులు చెపుతున్నారు.

# జడ్జిల ప్రొటోకాల్ అనేది విశేషాధికారం కాదు: సిజెఐ

న్యూఢిల్లీ, జులై 21: న్యాయమూర్తుల ప్రొటోకాల్ అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదేం విశేషాధికారం కాదని, ఆ సౌకర్యాలతో ఇతరులకు ఇబ్బంది కలిగించడమూ సరికాదని, తద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల్లో గౌరవమూ తగ్గిపోతుందన్న అభిప్రాయమూ ఆయన వ్యక్తంచేశారు. ఈ మేరకు పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు తన అభిప్రాయంతో కూడిన లేఖలు రాశాయన. తీర్పులతోనే కాదు, ప్రొఫెషనల్ ఆటిట్యూడ్‌లోనూ చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తరచూ వార్తల్లో నిలుస్తుండడం చూస్తున్నాం. సుప్రీం కోర్టు కఫేటేరియాను సందర్శించడం, న్యాయస్థానం కార్యాలయాల పనితీరుతో పాటు అక్కడ పనిచేసే వాళ్ల పోస్టుల పేర్లను మార్చాలని ప్రతిపాదించడం లాంటి చర్యలతో ప్రశంసలు అందుకున్నారాయన. ఈ క్రమంలో తాజాగా ఓ హైకోర్టు న్యాయమూర్తి తనకు రైలు ప్రయాణంలో ఎదురైన ఇబ్బందికర అనుభవం పట్ల అసంతృప్తి వ్యక్తంచేస్తూ, సదరు రీజినల్ రైల్వే మేనేజ్ నుంచి కోర్టు రిజిస్ట్రార్ ద్వారా వివరణ కోరడం తెలిసే ఉంటుంది. ఈ పరిణామంపై స్పందించే క్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖలు రాశారు. రైల్వే సిబ్బందిపై హైకోర్టుకు 'క్రమశిక్షణా పరిధి' ఉండదని సిజెఐ డివై చంద్రచూడ్ లేఖల్లో న్యాయ



మూర్తులకు గుర్తు చేశారు. అలాగే ప్రొటోకాల్ అనేది విశేషాధి కారం కాద న్న విషయం గుర్తిం చు కోవాలని సూచిం చారా యన. ఈ క్రమంలో న్యాయ వ్యవస్థలో స్వీయ ప్రతిబింబం, కౌన్సెలింగ్ అవసరమంటూ అభిప్రాయపడ్డారాయన. న్యాయమూర్తులు తమకు అందుబాటులో ఉన్న ప్రొటోకాల్ సౌకర్యాలు ఉపయోగించుకోవడంలో తప్పు లేదు. కానీ, ఆ సమాజం నుంచి వాళ్లను వేరే చేసే విధంగా, లేదంటే తమను తాము ప్రత్యేక వ్యక్తిగా చూపించుకునే ప్రయత్నం చేయకూడదు. కోర్టుల్లోనే కాదు, బయటా న్యాయపరమైన అధికారాన్ని తెలివిగా అమలు చేయాలి. తద్వాఆర న్యాయవ్యవ స్థపై విశ్వసనీయత, చట్టబద్ధతను అలాగే న్యాయమూర్తుల సమాజ. గౌరవం నిలబడుతుంది. అంతేకానీ, ఆ సౌకర్యాలతో ఇతరులను ఇబ్బంది పెట్టకూడదు. అలాగే న్యాయవ్యవస్థపై బహిరంగ విమర్శలు చేసేందుకు దారి తీయకూడదు. నా ఈ అభిప్రాయాలను తెలియచేస్తున్నానని, ఇక మీ అభిప్రాయాలను తనతో పంచుకోవాలని' హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులను కోరారాయన. అలహాబాద్ హైకోర్టు జడ్జి గౌతమ్ చౌదరి తాజాగా రైలు ప్రయాణంలో ఇబ్బంది ఎదుర్కొన్నారు. తన భార్యతో కలిసి పురుషోత్తం ఎక్స్‌ప్రెస్‌లో న్యూఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్ వెల్తున్న సమయంలో ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. రైలు ఆలస్యం తో పాటు సమయానికి భోజనం దొరక్కపోవడం లాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఆ సమయంలో ఆయన రైల్వే పోలీసులు, రైల్వే సిబ్బంది నుంచి బదులు కోసం చూడగా, ఫలితం లేకుండా పోయింది. దీంతో న్యాయమూర్తి అనే తన గౌరవానికి భంగం వాటిల్లిం వదంటూ ఆయన ప్రయాగ్ రాజ్‌లోని నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌ను వివరణ కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ ద్వారా లేఖ పంపించారు.

## రాహుల్ పిటిషన్‌పై గుజరాత్ సర్కార్‌కు 'సుప్రీం' నోటీసులు

న్యూఢిల్లీ,జులై 21: మోడీ ఇంటి పేరుపై వ్యాఖ్యలకు నమోదైన పరువు నష్టం కేసులో తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షను సవాల్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రతివాది అయిన గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేశ్ మోడీతో పాటు గుజరాత్ ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీచేసింది. దీనికి రెండు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఈ పరువునష్టం కేసు నమోదైన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ మార్చిలో తీర్పు వెలువరించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం, పార్లమెంటు సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి, రెండేళ్ల శిక్షపడితే అనర్హత వేటు పడుతుంది.

## జ్ఞానవాపి మసీదు శాస్త్రీయసర్వేకు అనుమతి - సీల్‌చేసిన వాజూఖానా మినహాయించి మొత్తం సర్వే

న్యూఢిల్లీ,జులై 21: వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో శివలింగం ఉన్నదని వాదిస్తున్న ప్రాంతంలో శాస్త్రీయ సర్వేకు వారణాసి కోర్టు అనుమించింది. వాజుఖానా వద్ద బారికేడ్లు ఏర్పాటుచేసిన ప్రాంతంలోని హిందూత్వ వాదులు శివలింగం ఉందని చెప్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ భాగం మాత్రం సర్వేలో భాగం కాదని పురావస్తుశాఖ ఈ సర్వేనునిర్వహిస్తుందని వెల్లడించింది. అయితే ఈ ఉత్తర్వులను ఉన్నత కోర్టుల్లో సవాల్‌చేసే అవకాశం లేకపోలేదు. సుప్రీంకోర్టు అంతకుముందే వాజుఖానా ప్రాంతాన్ని సీల్‌చేయాలని ఆదేశించింది. హిందూత్వ వాదులతరపున పిటిషన్ దాఖలుచేసిన విష్ణుశంకర్‌జైన మాట్లాడుతూ తనవాదన ప్రకారం సీల్‌చేసిన వాజు కొలను ప్రాంతం మినహా ఇతర మొత్తం మసీదు కాంప్లెక్స్‌ను శాస్త్రీయ



సర్వేచేయాలని కోర్టు ఆదేశించడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

# ఆరున్నరమైళ్ల లోతుకు రంధ్రం తీస్తున్న చైనా
## సహజవాయు అన్వేషణ కోసమేనంటున్న ఎన్సీపిసి

బీజింగ్,జులై 21: సహజవాయువు అన్వేషణకోసం చైనా ప్రభుత్వం మరోసారి 10 వేల మీటర్ల లోతైన రంధ్రాలను ఏర్పాటుచేసుకుంటోంది. రెండోసారి ఈ తవ్వకం చేస్తోంది. అంతకుముందే ఒక భారీ రంధ్రాన్ని తవ్విన సంగతి తెలిసిందే. సహజవాయువు అన్వేషణకోసమే ఈ తవ్వకాలు జరుపుతున్నట్లు నేషనల్ పెట్రోలియం కార్ప్ ప్రకటించింది. సుచివాం ప్రావిన్స్‌లో 10,520 మీటర్లు అంటే 6.5 మైళ్ల విస్తీర్ణంలో ఈ తవ్వకం చేపట్టినట్లు సిఎన్పీసి చెపుతోంది. మేనెలలో జిన జియాంగ్‌ప్రావిన్స్‌లోనే ఇదే తరహా బావిని తవ్వింది. తొలిసారిచేసిన రంధ్రాన్ని ప్రయోగాత్మకంగా నిర్వహించామని ప్రకటించిన చైనా అధునాతన డ్రిల్లింగ్ టెక్నాలజీలతో రెండో బావిని తవ్వుతున్నట్లుప్రకటించింది. సుచవాన్ ప్రాంతంలోని భూమి అంతర్గత పొరలను చీల్చుకుంటూ ఆరుమైళ్ల లోతువరకూ ఈ తవ్వకాలు సాగిస్తోంది. ఈప్రాంతంలోనే అపరిమిత స్థాయిలో సహజవాయునిల్వలున్నట్లు చైనా ప్రభుత్వం గుర్తించింది. రుచికరమైన మషాలా ఆహార ఉత్పత్తులకు కేంద్రంగా ఉన్న ఆగ్నేయచైనా ప్రాంతం సిచువాన్ పూర్తిగా పరవతశ్రేనులు, చిన్నపాటి సెలయేళ్లతో ఉంటుంది. చైనాలో అతిపెద్ద షేల్‌గ్యాస్ రిజర్వులున్న ప్రాంతంగా నిలుస్తుంది. ప్రభుత్వరంగంలోని సంస్థలు కూడా ఈ తవ్వకాల్లో పరిమితంగానే విజయం సాధించాయి. భూగర్భ తవ్వకాల్లో చైనా సంస్థలు ఎంతో ముందుకువెళ్లినట్లు ఇంధన భద్రత సరంక్షణకోసం, కొత్తగా దేశీయ ఉత్పత్తిని చేపట్టి సహజవాయు నిల్వలు తవ్వి తీయాలని ఒత్తిడిపెంచుతోంది. దేశీయంగా తీవ్రస్థాయిలో విద్యుత్‌కొరత, భౌగోళిక ఉద్రిక్తతలు, అంతర్జాతీయంగా ధరల్లో అస్థిరతల కారణంగా తీవ్రస్థాయిలో కొరంతను ఎదుర్కొంటున్నది.



# మణిపూర్ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది

## రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్



రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దుర్ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఇలాంటి దుర్ఘటనతో యావత్ భారతావని సిగ్గుతో తలదించు కుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్ చేసారు. అటువంటి ఘట నలు చోటుచేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మానవత్వానికి ఇదొక మాయని మచ్చగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలపై జరిగిన ఘటన అమానుషమని, చాలా బాధాకరమని ఇది తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు దుర్గార్గులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు న్యాయం జరిగేలా చూడాలని వారికి అండగా ఉంటాయని తాను ఆశిస్తున్నానంటూ ఆవేదనతో ఆమె ట్వీట్ చేసారు.

# సిఎం వెల్లడించిన ఖాళీలకు టిఆర్‌టి ప్రకటించాలి

## రాష్ట్ర బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు వెల్లడించిన ఖాళీలకు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)ని ప్రకటించాలని తెలంగాణ బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. గత సంవతసం అసెంబ్లీలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని.. అందులో 15వేల టీచర్ ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రాంమోహన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక శాఖకి 9370 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యాశాఖ నివేదికను ఇచ్చారని తెలిపారు. టెట్ పరీక్షను నిర్వహించి.. టీఆర్‌టీ ప్రకటన ఇస్తామని సంవత్సర కాలంగా ఊరిస్తూ ఇపుడు మళ్లీ హేతుబద్ధీకరణ పేరుతో టీచర్ పోస్టులు తగ్గిస్తే ఆందోళన చేయక తప్పదని.. మరోసారి డైరక్టరేట్ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. టెట్ ప్రకటన త్వరగా జారీ చేసి గత క్లియర్ వెకెన్సీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. హేతుబద్ధీకరణ చేయాలి అనుకుంటే టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేశాక.. టీచర్ల బదలీలు, ప్రమోషన్లతో సంబంధం లేకుండా ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# వరద ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలి

## జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పలు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వరద ప్రాంతాల కు చెందిన జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ శుక్రవారం నాడు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రాంతాలలో వున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా స్థానిక పౌర అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు. వరద ప్రాంతాల ప్రజలకు కావాల్సిన సహాయాన్ని అందించాలని, ఇందుకోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. వ రదల గురించి ప్రజలకు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని డిజిపి ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో వరదలు ఎక్కువగా వున్నాయని, ఈ పరిస్థితుల్లో పోలీసు శాఖ నుంచి ఆయా ప్రాంతాల ప్రజలు సహాయ సహకారాలు ఆశిస్తారని, వారి ఆశలకు అనుగుణంగా పోలీసులు సమిష్టిగా పనిచేయాలని డిజిపి కోరారు. ఇటువంటి తరుణంలోనే పోలీసులు నాయకత్వ ప్రతిభను చూపి ప్రజలకు చేరువ కావాలని ఆయన ఆకాక్షించారు. భద్రాద్రి కొత్తగూడెంలో వున్న మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డితో డిజిపి మాట్లాడి అక్కడి పరిస్థితిని సమీక్షించారు.

# రాష్ట్రంలో తగ్గుతున్న విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ క్రమేపీ విద్యుత్ వినియోగం తగ్గుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో కరెంటు వాడకం తగ్గుతూ వస్తోంది. ఈ నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 12134 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగగా, మర్నాడు నుండి రాష్ట్రంలో వర్షాలు కురుస్తుండటంతో అది తగ్గుతూ వచ్చింది. ఇందులో భాగంగా 18వ తేదీన 10595 మెగావాట్లకు, 19వ తేదీన 10039 మెగావాట్లకు 20వ తేదీన మరింతగా 8984 మెగావాట్లకు పడిపోయింది. కాగా ఈ నెల మొదటి వారంలో అడపాదడపడా కురిసిన వర్షాలతో విద్యుత్ వినియోగం తగ్గినా, తదుపరి వార్షాలు లేక, ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో భారీగా పెరుగుతూ వచ్చింది.

ఈ నెల 1వ తేదీన 9062 మెగావాట్ల డిమాండ్ ఉండగా, అది క్రమేపీ పెరుగుతూ వస్తోంది. ఈ నెల 7వ తేదీ నాటికి 11496 మెగావాట్లు, 11 తేదీ నాటికి 11571 మెగావాట్లు, 12వ తేదీన 11979 మెగావాట్లు, 13న 12415 మెగావాట్లు, 14న 12610 మెగావాట్లు, 15న 12489 మెగావాట్లు, 16న 11895 మెగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగింది. ప్రస్తుత వానకాలం సాగుకు సంబంధించి రాష్ట్రంలో బోరు బావులపై ఆధారపడి ఎక్కువగా వ్యవసాయం సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో 27 లక్షల బోరు బావులు ఉండగా, వీటి ద్వారా వివిధ పంటలను పండిస్తున్నారు.

ఆశించిన మేర వర్షాలు కురియకపోవడంతో రైతులు ఎక్కువగా బోరు బావులపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఈ విధంగా గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరిగింది. అయితే గత మూడు రోజులుగా రాష్ట్రంలో భారీ అనుండి అతి భారీ వర్షాలు పడుతుండటంతో మళ్లీ విద్యుత్ వినియోగం తగ్గుముఖం పట్టింది.

# మహిళలకు భద్రత కల్పించని మోడీ, అమిత్‌షా రాజీనామా చేయాలి

## నిర్మలా సీతారామన్, స్మృతిఇరానీ ఎందుకు పెదవి విప్పరు?

## మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనలు తెలిపిన కాంగ్రెస్ మహిళా నేతలు



**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో గిరిజన మహిళలకు భద్రత కల్పించని దేశప్రధాని నరేంద్రమోడి హోం మంత్రి అమిత్‌షా ఇద్దరు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామచేయాలని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు డిమాండ్‌చేశారు. జాతీయ మహిళా కాంగ్రెస్ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ముదిరాజ్ జెఎన్‌టియు చౌరస్తా, మెట్టిగూడలో నిరసనలో పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశిపర్యటలపై ప్రధానమంత్రి హోం మంత్రి చూపుతున్న శ్రద్ద మహిళల రక్షణ విషయంలో చూపడం లేదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటై నాటి నుంచి మహిళలపై దాడులు పెరిగాయని అన్నారు. ఉత్తరప్రదేశ్ 'ఉన్నావ్' సంఘ టనలో అక్కడి బిజెపి ఎమ్మెల్యే రేప్ చేసి ఆమె తండ్రికూడా చంపి చివరకు ఆమెను కూడా చంపినారని అర్ధరాత్రి పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా ఆమెకు దహనసంస్కారాలు చేశారని గుర్తు చేశారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల మహిళలపై దాడులు పెరిగాయని ఇవి అన్ని కూడా బిజెపి సంఘ్ పరివార్ అనుయాయులు చేసినవేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్మృతిఇరాని నిర్మాల సీతారామ్ వంటి కేంద్రమంత్రులు కూడా ఈ సంఘటనలో పెదవి విప్పడంలేదని వీరికి దళిత గిరిజన వెనుకబడిన మహిళలు అంటే లక్ష్యంలేదని దుయ్యబట్టారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అసలు శాంతి భద్రలు లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అక్కడ అరచేతిలో ప్రాణం పెట్టుకొని బ్రతుకుతున్నారని ఆమె చెప్పారు. మణిపూర్‌లో గిరిజన కుకి తెగను నిర్మూలించడానికి గుజరాత్ తరహాదాడులు పథకం ప్రకారం జరుగుతున్నాయని ఆమె చెప్పారు. బిజెపికి మహిళలు అంటే విలువలేదని చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ సవరణ కూడా చేయడంలేదని ఆమె విమర్శలు చేశారు. మహిళా రెజలర్స్ లైంగిక వేధింపుల విషయంలో కూడా బిజెపి ప్రభుత్వం మౌనంగా వుందని కానీ వార మన్‌కీబాత్ వినడానికి నరేంద్రమోడికి సమయం దొరకడం లేదని ఆమె ఆరోపించారు.

# హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగించండి

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఎం కెసిఆర్‌కు లేఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నుంచి హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగింపుకు చొరవతీసుకోవాలని తెలంగాణ సిఎం చంద్రశేఖర్‌రావుకు భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖరాశారు. హైదరాబాద్ నగరం హాయత్‌నగర్‌వైపు విస్తరిస్తున్నది. చాలా మంది హాయత్‌నగర్ నుంచి కష్టపడుతూ ఎల్బీ నగర్ వెళ్ళి మెట్రోను ఎక్కుతున్నారు, సాధారణ ప్రజలకు మరియు ఉద్యోగులకు ఇది చాలా అసౌకర్యంగా వుంది. ఈ లైన్ పొడిగించడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంకు ప్రతిపాదనలు వెంటనే పంపాలి. మెట్రో సౌకర్యం లేకపోవడంతో వాహనాల రద్దీపెరిగి ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.

పైగా హైదరాబాద్ లో రోడ్లుకూడా సరిగా లేవు అని ఆయన సలహాలు విమర్శలతో కూడిన లేఖను కెసిఆర్‌కు రాశారు. ఈ 65 జాతీయరహదారి మార్గంను కేంద్రప్రభుత్వం ఆరులైన రోడ్డుగా మార్చుతున్నది, ఇంకా రానున్నరోజులలో ట్రాఫిక్ పెరుగుతుంది. మెట్రో విస్తరణ చేస్తే సొంతవాహనాల వాడకం కూడా తగ్గుతుంది. మెట్రో విస్తరణ కోసం కేంద్ర గృహనిర్మాణ శాఖ పట్టణ వ్యవహారాల మంత్రి హార్దీష్‌కు గతంలో కూడా లేఖలు రాశాను. ఆ లేఖకు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యుత్తర స్పందన కూడా మీకు పంపుతున్నాను. ఈ విషయంలో వీలైనంత తొందరగా స్పందించగలరు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

## టిపిసిసి ఆదివాసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వెంటనే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి గిరిజనులకు భరోసా కల్పించాలని తెలంగాణ పిసిసి ఆదివాసి గిరిజన విభాగం అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్‌లో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన తరహాలోనే మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత 75రోజులుగా హింస జరగుతున్నా పౌరులు దినమొక గండంగా బతుకుతున్నా ఎందుకు మణి పూర్‌లో రాష్ట్రపతిపాలన పెట్టడంలేదని ఆయన ప్రశ్నించారు. మోడి మణిపూర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ప్రధాని మోడీ కనీస ప్రయత్నం చేయడంలేదని ఆరోపించారు. గిరిజన జాతులను ఆదివాసి సంస్కృతిని లేకుండా చేయాలనే లక్ష్యంగా బిజెపి దాడులు చేయిస్తుందని ఆయన ఆరోపించారు. గిరిజన హక్కులనఉ కాలరాయడం కోసం కేంద్రప్రభుత్వం కుట్రచేస్తుందని అందులో భాగంగానే మహిళలు పిల్లలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మణిపూర్‌లో మహిళలపై దాడులు వందల సంఖ్యలో జరుగుతున్నాయని ముఖ్యమంత్రి బిరేన్‌సింగ్ నిర్లజ్జగా చెబుతున్నారని ఆయన అన్నారు. మణిపూర్ కుకి జాతులపై దాడులు చేయడం వెనుక కుట్రకోణం వుందని ఆయన అభిప్రాయ పడ్డారు. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ మణిపూర్‌లో మహిళలపై దాడులకు పాల్పడుతుందని దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి వీరి లక్ష్యం కాదని ఆయన అన్నారు.

### గిరిజన తెగల మధ్య చిచ్చుపెతున్న బిజెపి

### భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పోడెం వీరయ్య



బ్రిటిషు పాలకుల తరహాలో బిజెపి ప్రభుత్వం గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటుందని భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పోడెం వీరయ్య విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నడూ జరగనీ రీతిలో మణిపూర్‌లో మహిళలను వివస్త్రం చేసి వూరేగించి అత్యాచారం చేయడం జరిగిందని ఆవేదన చెందారు. బ్రిటీషు కాలంలోజరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నాయని ఆయన అన్నారు. భద్రాచలం అభివృద్దికి వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాట తప్పినారని వీరయ్య ఆరోపించారు. భద్రాచలం పట్టణంను పూర్తిగా కెసిఆర్ విస్మరించారని ఆయన విమర్శలు చేశారు. కెసిఆర్‌కు చిత్తశుద్ధి వుంటే భద్రాచలం సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వరద ప్రిపరేషన్ మీటింగ్ చేయకుండా మంత్రి పువ్వాడ అజయ్ భద్రాచలం వచ్చి షో చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఐదు గ్రామపంచాయతీలను కలపాలని సిఎం కెసిఆర్‌ను ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందారు.

# నిషిద్ధ విదేశీ సిగరెట్లు అమ్ముతున్న వ్యాపారుల అరెస్టు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** విదేశాలకు చెందిన నిషిద్ధ సిగరెట్లను అక్రమంగా అమ్ముతున్న ముగ్గురు వ్యాపారులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయల నిషిద్ధ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గోషామహల్‌కు చెందిన రాజురాం కుమావత్ (29) అనే వ్యక్తి చిన్నపాటి వ్యాపారి. ఢిల్లీకి చెందిన ఒమర్ అనే వ్యక్తి ను ంచి ఇతను నిషేధించిన విదేశీ సిగరెట్లను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తనకు పరిచయం వున్న చిన్న వ్యాపారులకు అమ్ముతుంటాడు. ఇందుకోసం గోషా మహల్‌లో ఒక చిన్నపాటి గోదామును ఏర్పాటు చేసుకున్నాడు. భారతీయ సిగరెట్లతో పోలిస్తే నిషిద్ధ విదేశీ సిగరెట్లపై పొగరాయుళ్లు మక్కువ చూపుతుంటారు. అయితే విదేశీ సిగరెట్లలో నాసీరకం పొగాకుతో పాటు మత్తు వచ్చేందుకు కొన్నిరకాల రసాయనాలను కలుపుతుండడంతో వీటిని కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు నిషేధించాయి.



టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ నిషిద్ధ విదేశీ సిగరెట్లు అమ్ముతున్న వ్యాపారులు

ఇదే సమయంలో అసలైన విదేశీ సిగరెట్లు అమ్మాలంటే దానికి సంబంధించి లైసెన్స్ తీసుకోవడంతో పాటే వీటికి పన్నులు చెల్లించాల్సి వుంటుంది. కానీ రాజురాం ఇవేవి పట్టించుకోకుండా నాసీరకం పొగాకుతో తయారు చేసిన నిషిద్ధ విదేశీ సిగరెట్లను తక్కువ ధరకు ఒమర్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసి వాటిని పాతబస్తీలోని రియాసత్ నగర్‌కు చెందిన సయ్యద్ అజీముద్దీన్ (45), న్యూ రక్షాపురం కాలనికిచెందిన మహమ్మద్ అజర్ అలీ (28) అనే ఇద్దరు చిరు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మగా వా రు వీటిని పొగరాయుళ్లకు అధిక ధరల కు అమ్మసాగారు. కాగా దీనికి పక్కా సమాచారం సేకరించిన దక్షిణ..తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నే తృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం ఉదయం మొదట అజీముద్దీన్, అజర్ అలీ దుకాణాలపై దాడిచేయగా పెద్ద ఎత్తున నిషిద్ధ విదేశీ సిగరెట్లు దొరికాయి. వీరిని వి చారించగా రాజురాం కుమావత్ గురించి తెలిసింది. అనంతరం రాజురాం కుమావత్‌ను కూడా పట్టుకోగా అతని వద్ద కూడా భారీగా నిషిద్ధ విదేశీ సిగరెట్లు లభించాయి. దీంతో ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయల నిషిద్ధ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితు లను తదుపరి విచారణ నిమిత్తం కంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని

# ఢిల్లీలో భారీ ప్రదర్శన, 'మహా ధర్నా'

- చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి
- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 21, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, అలాగే ఇతర డిమాండ్‌లను అమలు చేయాలని కోరుతూ వందలాది మంది బిసిలు శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద భారీగా ప్రదర్శన, 'మహా ధర్నా' చేపట్టారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో రాజ్యసభ సభ్యుడు, సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ, పార్లమెంట్‌లో బిఎస్‌పి ఫ్లోర్ లీడర్ శ్యామ్‌సింగ్, పార్లమెంట సభ్యుడు బినాయ్ విశ్వాస్, పార్లమెంట్ మాజీసభ్యులు మల్లు రవి మద్దతు ప్రకటించారు. ఈ ధర్నాలో జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, వివిధ బిసి సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ధర్నాకు సంఘం అధికార ప్రతినిధి, ఢిల్లీ ఇన్‌చార్జి కర్రి వేణుమాధవ్ అధ్యక్షత వహించగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకేరోజులో బిల్లు ప్రవేశపెట్టి ఆగమేఘాల మీద 10 శాతం రిజర్వేషన్‌లను కేంద్ర ప్రభుత్వం కల్పించిందని, కాని బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ రంగంలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం లేదని ఇప్పటికైన చట్ట సభలలో బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్‌ల శాతాన్ని 27 నుంచి 56కు పెంచాలని, విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్, భాషయ్య, గోవింద్, జోషి, మోడీ రాందేవ్ తదితరుల పాల్గొన్నారు.



ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో శ్యాంసింగ్, బినాయ్ విశ్వాస్, నారాయణ, మల్లు రవి తదితరులు

# సహాయక చర్యల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనండి

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** వరదల సమయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సహాయక చర్యలలో పాల్గొనాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఈ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అండగా నిలువాలని ఆయన కోరారు. ప్రజల వరద కష్టాలను పాలుపంచుకొని వారికి స్వాంతన కలిగించాలని ఆయన కోరారు. భారీ వర్షాల కారణంగాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగాలోతట్టు ప్రాంతాలు జలమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇళ్లలోకి నీరు చేరి వరద ముంపుకు గురై కనీస అవసరాలు తీర్చుకోలేని స్థాయిలో ప్రజలు ఉన్నారని ఆయనతెలిపారు. పసిపిల్లకు పాలు ఆయారం ఇవ్వలేని దుర్బల పరిస్థితులు తెలంగాణలో వరదల వల్ల తలెత్తినదని కాంగ్రెస్ కార్యకర్తలు వెంటనే స్పందించి వారి ఆదుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ రైతు భరోసా యాత్రకు తాత్కాలిక విరామం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిసాన్ కాంగ్రెస్ రైతు భరోసా యాత్రకు తాత్కాలికంగా శుక్రవారం నుంచి బ్రేక్ వేసినట్లు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలతో రాష్ట్రప్రజలు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇలాంటి సమయంలో ప్రజలకు అందుబాటులో వుండాలని కిసాన్ సెల్ కార్యకర్తలను ఆయన కోరారు. వర్షాలు పడటంతో వాగులు వంకలు పొంగి పొలాలు మునిగిగి అన్నదాత తీవ్ర ఇబ్బందులలో వున్నారని అందుకే రైతు భరోసాయాత్ర వర్షాలు తగ్గినాక ప్రారంభిస్తామని ఆయనతెలిపారు.

# తమిళ చిత్రాల్లో తమిళులే నటించాలి

## ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమకు సంబంధించి ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ సౌత్ ఇండియా (ఎఫ్ఇఎఫ్ఎస్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుండి తమిళ చిత్రాలోలన కేవలం తమిళులకు చెందిన నటీనటులు, చివరకు సాంకేతిక నిపుణులు కూడా తమిళులే ఉండాలని శుక్రవారం దీనికి సంబంధించి ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా వీటిని ఉల్లంఘిస్తే క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా అత్యవసర పరస్థితుల్లో మినహా సినిమాలన్నింటిని పూర్తిగా తమిళనాడులోనే చిత్రీకరించాలని తేల్చిచెప్పారు.

దీంతోపాటు, షూట్ అనుకున్న సమయానికి పూర్త కాకపోతే లేదా బడ్జెట్‌కు మించి ఉంటే నిర్మాతలు తప్పనిసరిగా సంస్థకు రాత పూర్వకంగా తెలియచేయాలని ఆదేశించారు. సినిమా కథకు దర్శకుడే యజమాని అని, కాబట్టి దానికి సంబంధించిన సమస్యలకు కూడా ఆయనే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఇతర పరిశ్రమలకు చెందిన నటీనటుల జోక్యంతో ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులకు సినిమా అవకాశాలు రావడం లేదని, తమిళ సినిమాల షూటింగ్‌లు తమిళనాడుకు దూరమవుతున్నాయని ఈ సందర్భంగా అధ్యక్షులు వెల్లడించారు.

# కారుణ్య నియామకాల భర్తీ

## 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల అప్‌గ్రేడ్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలోని కారుణ్య నియామకాల భర్తీ కోసం రాష్ట్ర సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందు కోసం వివిధ శాఖల్లో 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. విధుల్లో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 1,266 దరఖాస్తులు వచ్చినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరికి పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రస్తుం ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను సూపర్ న్యూమరరీ కింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. జిల్లాలో ఎన్ని పోస్టులను భరీత చేయాలన్న వివనాలను ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పోస్టులను భర్తీ చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించింది. కాగా రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 117 పోస్టులు ఉండగా, అత్యంత తక్కువగా భూపాలపల్లి జిల్లాలో కేవలం 5 పోస్టులు ఉన్నాయి.

# కామన్ సర్వీసు సెంటర్లుగా సహకార సంఘాలు

## ఏకగ్రీవ తీర్మానాలు చేసిన పాలకవర్గాలు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉన్న వ్యాపారాలను కొనసాగించడమే కాకుండా కామన్ సర్వీసు సెంటర్లుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘులు మారనున్నాయి. సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్రం పలు మార్పులు చేపట్టాలని రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సహకార సంఘాలు రైతులకు రుణాలు మంజూరు చేయడంతో పాటు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను సరఫరా చేస్తున్నాయి. అంతేగాకుండా సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, కరెంట్ ఖాతాలు తదితర బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బంక్‌లను సైతం నిర్వహిస్తున్నాయి. తాజాగా కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలతో ఆయా కార్యకలాపాలతో పాటు, నివాస, ఆదాయ, కుల తదితర ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు, వివిధ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవడం, కరెంటు బిల్లులు తదితర వాటిని కట్టించుకోవడం వంటి పలు కార్యక్రమాలను చేపట్టనున్నాయి. ఇందుకుగాను సహకార సంఘాల్లోని సిబ్బందికి స్వల్ప కాలిక శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ఇప్పటికే తెలంగాణలోని పలు సహకార సంఘాలు కామన్ సర్వీస్ సెంటర్లుగా మారేందుకు ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి.

## భారత్‌లో సక్సెస్‌ఫుల్ స్టార్టప్.. తెలంగాణ

### సమగ్ర, సమీకృత, సమతుల్య అభివృద్ధి సాధించింది

### తెలంగాణ నేడు దేశానికి రోల్‌మాడల్: మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** భారత్‌లో సక్సెస్‌ఫుల్ స్టార్టప్ తెలంగాణ రాష్ట్రమని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకెళ్తోందని ఐటి, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సమగ్ర, సమీకృత, సమతుల్య అభివృద్ధిని సాధించిందని తెలిపారు. శుక్రవారం ఎంసిహెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన వివేక త్రిపాఠి స్మారక ఉపన్యాస కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొని కొత్త రాష్ట్రం-సవాళ్లు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1950 నుంచి 2014 వరకు దేశంలో ఎన్నో రాష్ట్రాలు ఏర్పాటయ్యాయన్నారు. దశాబ్దాల పోరాటం తరువాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఎన్నో సవాళ్లు, సందేహాలు ఉన్నాయన్నారు. తెలంగాణ ఏర్పడితే ఇక్కడ ఇతర ప్రాంత ప్రజల భద్రతపై ఎన్నో సందేహాలు వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగలేదన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కెసిఆర్ ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని మంత్రి కెటిఆర్ గుర్తుచేశారు. అదేస్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ పథకం అమలు చేశామన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన 24గంటల విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన ఏ ఒక్క హామీని కేంద్రం నెరవేర్చలేదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఎన్నో అంశాల్లో మద్దతు ఇచ్చామన్నారు. ప్రతి జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఐటి ఉద్యోగులు తొమ్మిది లక్షల మందికి చేరుకున్నారన్నారు. ఐటి సెక్టార్‌లో ఉద్యోగాల కల్పనలో రెండు సంవత్సరాలుగా బెంగుళూరు హైదరాబాద్‌ను దాటేసిందన్నారు.

# తడిసి ముద్దవుతున్న తెలంగాణ



**జనజీవనం అస్తవ్యస్తం.. ఉరకలెత్తుతున్న వాగులు, వంకలు**

**జలదిగ్బంధంలో లోతట్టు ప్రాంతాలు.. బిక్కుబిక్కుమంటున్న ఏజెన్సీ**

**పలు గ్రామాలకు నిలిచిన ప్రజారవాణా.. అంధకారంలో కాలనీలు, గూడేలు**

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణ తడిసి ముద్దవుతోంది. కుండపోత వర్షాలకు జన జీవనం అస్తవ్యస్థం అయింది. రాష్ట్ర వ్యాప్తంగా వాగులు, వంకలు ఉరకలెత్తి ప్రవహిస్తుండగా, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో పలు గ్రామాలను వాగులు చుట్టుముట్టాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు తోడు, చత్తీస్‌గఢ్‌లో పడుతున్నన వానలతో రాష్ట్రంలోని ఏజెన్సీ గ్రామాల్లో మారుమూలగా ఉన్న కొండ వాగులు విరుచుకు పడుతున్నాయి. దీంతో గిరిజన ప్రాంతాలు బాహ్య ప్రపంచానికి దూరమయ్యాయి. హైదరాబాద్‌తో సహా వివిధ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జల దిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మురుగు నీటి కాల్వలు సైతం పొంగిపొర్లుతూ జనావాసాలను ముంచెత్తుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇక్కట్ల గురవుతున్నారు. వివిధ చోట్ల పలు ఇళ్లు కూలిపోయాయి.

వరద తాకిడికి రోడ్లు కల్వర్టులు, వంతెనలు, రోడ్లు కొట్టుకు పోవడంతో పలు జిల్లాల్లోని సాధారణ ప్రాంతాలతో పాటు, ఏజెన్సీ ఏరియాలకు సంబంధాలు కట్ అయ్యాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడడటంతో కరెంటు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వివిధ కాలనీలు, గూడేలలో అంధకారం అలముకుంది. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరడంతో పరిసర ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ఎడతెరపి లేని వాన వరంగల్ జిల్లా జనజీవనాన్ని అస్తవ్యస్థం చేస్తోంది. మూడు రోజులుగా ఒక మోస్తరు నుండి భారీవర్షాలు కురుస్తున్నాయి. హన్మకొండ, వరంగల్‌లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల కాలనీల్లోకి వరద చేరుతోంది. కాశీబుగ్గలోని సాయిగణేశ్ నగర్‌తో పాటు, డీకే నగర్, సమయ్యనగర్ ప్రాంతాల్లోకి వర్షం నీరు చుట్టుముట్టింది. చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. భూపాపల్లి జిల్లా దాడిచర్ల ఓపెన్ కాస్ట్‌లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. కాటారం నుండి మేడారంకు వెళ్లేన రహదారి మధ్యలో కేశవాపూర్, పెగడపల్లి గ్రామాల మధ్య పెద్దవాగు పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. ముత్తారం, యమన్‌పల్లి మధ్య గల రోడ్డు తెగిపోయేందుకు సిద్ధంగా ఉంది. దొబ్బలపాడు, యామన్‌పల్లి, దౌత్పల్లి, నిమ్మగూడెం, కేశవపూర్, యత్నారం గ్రామాలకు బాహ్య ప్రంచంతో సంబంధాలు తెగిపోయాయి. నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలకు డిచ్‌పల్లి, ధర్పల్లి మండలాల్లో పాత ఇళ్ల కూలిపోయాయి. డిచ్‌పల్లి మండలలోని చెరువులు అలుగుపారుతున్నాయి. వికారాబాద్ జల్లా తాండూర్ మండలం ఐనెల్లి వాగు పొంగుతుండడంతో కర్నాటకలోని చించొల నుండి తాండూరుల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. హన్మకొండ జిల్లా పరకాలలో చెరువులు, కుంటలు, వాగుల్లోకి ఉధృతంగా వరద నీరు చేరుతుంది. పరకాల చలివాగు అలుగు పోస్తోంది. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు, చంద్రుపట్ట, కృష్ణాపురం, మోడీకుంట వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాళేశ్వరం నుండి వరద ఉధృతి దృష్ట్యా లోతట్టు ప్రాతాల్లోన ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నాయి. వర్ధన్నపేట్‌లో ఆకేరు వాగు వరద నీటితో పరుగులు పెడుతోంది. వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై చెట్లు కూలడంతో వాహణ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

పరకాలలో చలి వాగు పరవళ్లు తొక్కుతోంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. చేవెళ్ల, వికారాబాద్, తాండూరు, పరిగి ప్రాంతాల్లోని కాగ్నా, కోకట్, గాజీపూర్, బెల్కటూరు, రాంపూర్ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వికారాబాద్ జిల్లా దోర్నాల వాగు వరద నీటితో పోటెత్తడంతో వరద ఉధృతికి నాగారం వంటిపలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు వాగు దాటకుండా పోలీసులు, రెస్క్యూ అధికారులు కాపలాకాస్తున్నారు. అలాగే పడిగ్యాల్ తదితర గ్రామాలకు కూడా రాకపోకలకు అంతరాయం కలిగింది.

స్టేషన్ ఘారూర్ వద్ద మూసినది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ధారూర్, యాలల మండలాల గ్రామాలకు రాకపోకలు నిఇచిపోయాయి. వర్షంధాటికి మెమిన్‌పేట్ మండలం కేసారంలో మైబెల్లి శివయ్య ఇల్లు దెబ్బతినగా, నవాబుపేట్ మండలం పుల్‌మామిడిలో రాజమ్మ ఇల్లు కూలిపోయింది. గిర్గెటచ్‌పల్లి వెళ్లే దారిలో రైల్వే వంతెన వద్ద భారీగా వర్షం నీరు చేరడంతో సమీప గ్రామాల ప్రజలు ఇవ్వంటులు పడుతున్నారు. పరిగి మార్కెట్ యార్డులో నీరు చేరడంతో దుకాణాలను మూసివేశారు. తంగడిపట్టి వద్ద ముసురు వానకు ఓ ఇంటి గోడ కూలిపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది.

వర్షం ధాటికి కుమ్మెర గ్రామంలో 20 గొర్రెలు, 2 మేకలు మృతి చెందాయి. మంచిర్యాల జిల్లా 63వ జాతీయ రహదారిలోని బతుకమ్మ వాగు వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల జలదిగ్బంధంలో చిక్కుకుంది. గుడి లోపలకి భారీగా వరద నీరు చేరింది.

# ముప్పు తప్పలేదు.. అప్రమత్తంగా ఉండండి : సిఎం కెసిఆర్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నది శుక్రవారం రాత్రి 8 గంటలకు 41.2 అడుగుల ఎత్తులో 8.89,811 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో నిలకడగా ప్రవహిస్తుంది. అయితే గురువారం రాత్రి 10 గంటలకు 44.3 అడుగుల ఎత్తులో ఉగ్రరూపం దాల్చి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించిన గోదావరి క్రమక్రమంగా నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది. దీంతో అధికారులు, గోదావరి ముంపు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే గోదావరి బేసిన్‌లోని కడెం, ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్,లక్ష్మీబ్యారేజ్ ఉపనదులైన తాలిపేరు, కిన్నెరసాని వంటి ప్రాజెక్టులు సామర్థ్యానికి మించి నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. సుమారు ప్రతి ప్రాజెక్టుకు ఎగువ భాగం నుండి భారీ వర్షాల కారణంగా అంచనాలకు మించి వరద నీరు చేరడంతో ప్రాజెక్టుల గేట్లు తెరిచి గోదావరి దిగువ భాగానికి లక్షలాది క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముప్పు తప్పలేదని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, డీజీపీ అంజన్‌కుమార్‌యాదవ్‌లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తూ సమీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను భద్రాచలంలో బస చేసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అధికారులను అప్రమత్తం చేయాలని, ఎటువంటి ప్రాణనష్టం కానీ, ఆస్తి నష్టం కానీ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.శాంతకుమారి జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆలాతో సమీక్ష నిర్వహించి గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గోదావరి తగ్గుముఖం పట్టిన ప్రదేశాలలో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని, త్వరిత గతిన శానిటేషన్ పనులను నిర్వహించాలని, పునరావాస కేంద్రాలలో భోజనం, వసతి, వైద్య సౌకర్యాలు, మంచినీటి వసతి కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర డీజీపీ అంజన్‌కుమార్‌యాదవ్ భద్రాచలంలో వరద ముంపు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ .. పోలీసు శాఖ నుండి ప్రజలు తగు సహాయ సహకారాల కొరకు ఎదురుచూస్తున్నారని ఈ పరిస్థితుల్లో నాయకత్వ ప్రతిభను చూపించి ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా గోదావరి వరదల గురించి అడిగి తెలుసుకున్నారు.

**సమర్థవంతంగా వరద విపత్తును ఎదుర్కొంటామంటున్న మంత్రి పువ్వాడ**

గోదావరి వరదల నేపధ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి వద్ద వరద ఉధృతి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి వరద ముంపు ప్రాంతాల బాధితులను తక్షణమే గుర్తించి ముందస్తుగా వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని చెప్పారు. వరద ఉధృతిని బట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురికాకుండా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు వల్ల గోదావరి ఉధృతితో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ప్రజలు రాకపోకాలు చేయకుండా నియంత్రణ చేయాలని చెప్పారు. లోతట్టు రహదారుల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరికలు బోర్డ్స్ చేయాలని చెప్పారు. రానున్న రెండు నెలల ఇదే పరిస్థితిని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి ప్రవాహక ప్రాంతాల్లో ప్రజలు ఎవరు సంచరించకుండా చర్యలు చేపట్టాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ప్రజలకు తెలపాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బయటకు రావడం ప్రమాదకరమని, ప్రజలు రాత్రి వేళల్లో బయటికి రాకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు.

అత్యవసర సేవలకు తప్పనిసరిగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. జిల్లాలోని పరిశ్రమల ఆధ్వర్యంలో ఉన్న రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రస్తుతానికి ఉధృతి తగ్గుముఖం పడుతున్నప్పటికి విశ్రాంతి తీసుకోవద్దని అధికారులు అన్ని సందర్భాల్లో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం అన్ని ప్రాజెక్ట్స్ నిండు కుండలా మారాయని, ఎక్కడ ఏ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల చేసిన అవి గోదావరిలోనే వచ్చి చేరుతాయని కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడానికి హెలికాప్టర్ ద్వారా తరలించేందుకు మొత్తం మూడు హెలిప్యాడ్‌లు సిద్ధం చేయాలని, అందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. వరద ముంపు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇక్కడే బసచేస్తానని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తానని, అధికారులు ఎవరికి కేటాయించిన విధుల్లో వారు నిమగ్నమై ఉండాలని చెప్పారు అంతనరం కరకట్ట వద్ద నీటి ఉధృతిని పరిశీలించారు.

## మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత నన్ను బెదిరిస్తున్నారు

### సుఖేష్ చంద్రశేఖర్ మరో లేఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా పలుచోట్ల 300 కోట్ల రూపాయల వరకు మోసాలకు పాల్పడి తీహార్ జైల్లో వున్న బడా క్రిమినల్ సుఖేష్ చంద్రశే ఖర్ రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌తో పాటు ఆయన సోదరి కవితపై మరో సంచలన లేఖ రాశాడు. గతంలో వారిద్దరిపై తాను చేసిన ఆరోపణలన్నీ వాస్త వాలేనని పేర్కొన్న సుఖేష్ చంద్రశేఖర్ తన లేఖకు కెటిఆర్ బదులివ్వక పోగా బెదిరించడంతో పాటు న్యాయవాది చేత నోటీసు పంపారని తెలిపాడు. కెటిఆర్ పంపిన నోటీసులకు తాను భయపడే సమస్యేలేదని, గతంలో తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి వున్నానని అతను తెలిపాడు. ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో కెటిఆర్, కవితల పై తాను చేసిన ఆరోపణలు నిజమైనవేనని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిగితే అన్ని అంశాలు బయటపడతాయని అతను తెలిపాడు.

## వ్యవసాయ కోర్సుల కౌన్సెలింగ్ వాయిదా

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశానికి గాను జరగాల్సిన కౌన్సిలింగ్ వాయిదా పడింది. ఈ మేరకు వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి రెండేళ్ల వ్యవసాయ, సేంద్రీయ డిప్లమో కోర్సులతో పాటు, మూడేళ్ల డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 21 నుండి రెండు రోజుల పాటు రెండో విడత కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తొలుత ప్రకటించింది. అయితే వర్షాల కారణంగా వీటిని వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్‌రోస్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి రోనాల్ రోస్ అన్నారు. హిమాయత్‌నగర్‌లోని ఆదర్శనగర్ బస్తీలో ముంపుకు గురైన ప్రాంతాన్ని, నల్లకుంట, పద్మానగర్, నాగయ్యకుంట, అడిక్‌మెట్ ప్రాంతాల్లో వర్షంతో ఇబ్బందికి గురైన ప్రాంతాలను పరిశీలించారు. నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ,ఆస్తినష్టం జరగలేదన్నారు.



సుద్దాల అశోక్‌తేజకు 'ఎస్‌పి.బాలు-శారద మ్యూజిక్ అకాడమి, జీవిత సాఫల్య పురస్కారం-2023' ప్రదానం చేస్తున్న జెడి లక్ష్మీనారాయణ, వంశీ రామరాజు, రామ సత్యనారాయణ తదితరులు

## జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ జ్ఞానపీఠ అవార్డుకు అర్హులు

### సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 21, ప్రభాతవార్త:** జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజకు జ్ఞానపీఠ అవార్డుకు అర్హులని సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ జేడీ.లక్ష్మీనారాయణ అన్నారు. ఈ అవార్డు రావాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షను వ్యక్తం చేయాలన్నారు. వంశీ ఇంటర్నేషనల్ సహకారంతో, శ్రీ శారద మ్యూజిక్ అకాడమి అధినేత్రి, గాయని శారద సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ కవి, ప్రముఖ సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజకు 'ఎస్‌పి.బాలు-శారద మ్యూజిక్ అకాడమి, జీవిత సాఫల్య పురస్కారం-2023' ప్రదానోత్సవ సభ వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నర్సింహారావు అధ్యక్షతన శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జేడీ.లక్ష్మీనారాయణ పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాట కవియోధుడు సుద్దాల హనుమంతు వారసుడిగా ఆయన భావాలను అశోక్‌తేజ అందిపుచ్చుకున్నారని అన్నారు. వంశీ రామరాజు మాట్లాడుతూ బాలసుబ్రహ్మణ్యం, అశోక్‌తేజ తొలిరోజుల్లో వంశీ పురస్కారాలు అందుకున్నారని అన్నారు. ఆత్మీయ అతిథులుగా శతాధిక చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సంగీత నృత్యగురువు, ఆధ్యాత్మికవేత్త బికె.అపర్ణ, యువగాయకుడు మహేష్, ఉదయ్‌కుమార్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'నేలమ్మ... నేలమ్మ...నేలమ్మ..నీకు వేలవేల వందనాలమ్మా' పేరుతో తెలుగు-హిందీ సినీ సంగీత విభావరి గాయని శారద సమర్పణలో సాగింది. గాయనీ గాయకులు లక్ష్మీపద్మజ, అచ్యుత, రామ్‌కుమార్, సూర్య, ఎస్.ఏ.పద్మ, నర్మద, నాగేంద్ర, ప్రదీప్‌చంద్ర, పవిత్ర, నందకిషోర్, శంకరయ్య, బాలకృష్ణ తదితరులు అద్భుతంగా సాగింది. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఎంఎల్ఎన్.స్వామి వ్యవహరించారు.

## వివేకా హత్యకు అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర

≫ రని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఈ క్రమంలోనే వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డిని ఎ6గా, భాస్కర్ రెడ్డిని ఎ7గా అవినాష్ రెడ్డిని ఎ8గా చేర్చామని సిబిఐ పేర్కొంది. రాజకీయ కారణాలతోనే వివేకా హత్య జరిగిందని సిబిఐ పేర్కొంది. కడప జిల్లా రాజకీయాల్లో వివేకా చురుకైన పాత్ర పోషిస్తుండడంతో అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు రాజకీయ కారణాలతో కక్ష పెంచుకుని వివేకాకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వివరించింది. 2017 ఎంఎల్‌సి ఎన్నికల్లో పులివెందుల డివిజన్ మినహా మినహా మిగిలిన ప్రాంతాలలో గెలవడం వైసిపి శ్రేణులకు ఆశ్చర్యం కలిగించిందని సిబిఐ తెలిపింది. గెలుస్తామన్న ధీమాతో వివేకా తన డివిజన్‌ను వదిలి ఇతర డివిజన్లపై దృష్టి సారించారని, అయితే పులివెందుల డివిజన్‌ను అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు పర్యవేక్షిస్తూ వివేకా ఓటమికి కారణమయ్యారని సిబిఐ ఛార్జిషీట్‌లో వెల్లడిం చింది. ఎంఎల్‌సి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు తనకు వెన్నుపోటు పొడవడంతో వివేకా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఎర్ర గంగిరెడ్డిని పలుమార్లు తిట్టారని సిబిఐ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కడప ఎంటి టికెట్ అవినాష్ రెడ్డికి దక్కకుండా వుండేందుకు వివేకా యత్నించారని, దీంతో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి వివేకాపై కక్ష పెంచుకుని, నేర చరిత్ర వున్న శివశంకర్ రెడ్డి ద్వారా హత్యకు కుట్ర పన్నారని సిబిఐ పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అవినాష్ రెడ్డి, బాస్కర్ రెడ్డిల పాత్రపై మరిన్ని ఆధారాల కోసం ఫోటోలు, గూగుల్ టేకౌట్, ఫోన్ల లొకేషన్ డేటా వివరాలను ఈ సందర్భంగా సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. వివేకా హత్య కేసులో డబ్బులు ఎవరు సమకూర్చారనేది ఇంకా వెల్లడికా లేదని సిబిఐ పేర్కొంది. ఈ కేసుపై ఇంకా విచారణ సాగుతోందని. వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్టయిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు సిబిఐ ఛార్జిషీట్‌లో వుంది. ఇందుకోసం అమెరికా అధికారులతో సంప్రదించామని సిబిఐ వెల్లడించింది, పలు మొబైల్ ఫోన్లకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదికలు త్రివేండ్రం సీడాక్ నుంచి అందాల్సి వుందని, ఇదే సమయంలో హత్య జరిగిన సమయంలో వివేకా రాసిన లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక కూడా రావాల్సి వుందని సిబిఐ కోర్టుకు తెలిపింది. మరోవైపు వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముంద స్తు బెయిల్‌ను వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సవాల్ చేయడంపైనా సిబిఐ ప్రస్తావించింది. సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జూలై 18న విచారించిన సుప్రీం ధర్మాసనం, జూన్ 30వ తేదీన దాఖలు చేసిన ఛార్జిషీట్ వివరాలను సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని ఆదేశించింది. దీంతో పాటు అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పైనా రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

**వివేకా హత్య కేసులో 259వ సాక్షిగా షర్మిల**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో వై.ఎస్ షర్మిలను సిబిఐ అధికారులు సాక్షిగా పరిగణించారు. షర్మిలను 259వ సాక్షిగా పేర్కొన్న సిబిఐ ఈ సందర్భంగా ఆమె వాంగ్మూలాన్ని కోర్టుకు సమర్పించింది. కాగా షర్మిల వాంగ్మూలంలో పలు కీలక విషయాలు వుండడం గమనార్హం. రాజకీయ కారణాలతోనే వివేకా హత్య జరిగి వుంటుందని, అవినాష్ రెడ్డి కుటుంబానికి వ్యతిరేకంగా వివేకా నిలబడడం వల్లే ఈ హత్య జరిగివుండవచ్చని షర్మిల పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అసమర్థ పాలనతో ప్రజలకు తీవ్రనష్టాలు


**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు కెసిఆర్ సర్కార్ ఇచ్చిన హామీలను తక్షణమే నెవరేర్చాలని, పోరాడిన సాధించుకున్న తెలంగాణలో బతుకులు బాగుపడతాయని ఆశించినా ఫలితం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. 2014, 2018 ఎన్నికల ప్రచారం సందర్భంగా,ఎన్నికల ప్రణాళికల్లో, వివిధ జిల్లాల్లో పర్యటనలప్పుడు, అసెంబ్లీ సమావేశాల్లోనూ మీరు అనేక సార్లు అనేక హామీలు ఇచ్చారని కానీ వాటి అమలు మరిచిపోయారని అన్నారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. ఏళ్లు గడుస్తున్నా ఆ హామీలకు అతీగతీలేదు, దీంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలు నిరాశ నిస్పృహాలకు లోనవుతున్నారన్నారు. మీ పదవి కాలం కొన్ని నెలలు మాత్రమే ఉన్న నేపథ్యంలో మీరు హామి ఇచ్చి అమలుకు మరిచిపోయిన వాటిని మరోసారి మీ దృష్టికి తీసుకొస్తున్నామని, వాటిని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఏక మొత్తంలో లక్ష రూపాయల రుణమాఫి చేస్తామంటూ రైతులకు పెద్ద ఎత్తున ఆశలు కల్పించి వారిలో ఓట్లు వేయించుకున్నారన్నారు. కానీ రుణామీ ఇప్పటి వరకు కాలేదన్నారు. 2019లో హామి ఇచ్చి జాప్యం చేయడం వల్ల రైతులపై పడిన అదనపు వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు. తెలంగాణలో అడవిని నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులు వ్యవసాయం చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఏళ్లుగా ఆయా భూముల్లో వ్యవసాయం చేస్తున్న వీరికి వాటిపై చట్టపరమైన హక్కులు కల్పించలేదన్నారు. పోడు వ్యవసాయం చేస్తున్న అర్హులైన గిరిజనులను గుర్తించి తక్షణమే వారికి ఆ భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య రాష్ట్రంలో విపరీతంగా ఉందని, నిరుద్యోగ భృతి రూ.3016 ఇస్తామని హామి ఇచ్చారని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. అదేవిధంగా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇవ్వాలన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు. దళిత బంధు ఇవ్వలేదన్నారు. తెలంగాణలో సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఎంతో మంది యువత సొంత ఊరు, ఇల్లు కుటుంబాన్ని వదిలి జీవనాధారం కోసం గల్ఫ్‌లో పనిచేస్తున్నారు. ఎన్ఆర్ఐ పాలసీని తీసుకొచ్చి రూ.500కోట్లతో ప్రత్యేక నిధి, సచివాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తున్నామన్నారు. భూముల సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు, పైరవికారులు, దళారులు బారీ నుంచి అమాయక రైతులను కాపాడేందుకు ధరణి తీసుకొచ్చామని మీరు అనేక సార్లు చెప్పారు. కానీ వాస్తవ పరిస్థితులు చూస్తుంటే పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. మీరు ఇచ్చిన హామి విస్మరించిన వాటిలో కొన్ని మాత్రమే పేర్కొన్నారు. సమస్యలు పరిస్కారమయ్యే వరకు డిమాండ్లు నెవరేరే వరకు బాధితుల పక్షాన, రాష్ట్ర ప్రజల పక్షాన వారి గుండె చప్పుడును వినిపిస్తూనే ఉంటామన్నారు. ఇప్పటికైనా సానుకూలంగా స్పందించి, పైన పేర్కొన్న డిమాండ్లను నెరవేర్చకపోతే మూల్యం చెల్లించక తప్పదన్నారు.

**మిగిలిన నాలుగు నెలల్లో అయినా హామీలను పూర్తిచేయండి**

**సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ**

## ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదులు చేయడం మానుకోండి

### కిషన్‌రెడ్డినైనా స్వేచ్ఛగా పని చేసుకోనివ్వండి : బండి సంజయ్ సీరియస్



**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** అసంతృప్త నేతలపై బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మండిపడ్డారు. కిషన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ వేదికపైనే సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఢిల్లీ వెళ్లి ఫిర్యాదులు చేయడం ఆపాలన్న సంజయ్... కనీసం కిషన్‌రెడ్డినైనా స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వండీ అంటూ హితవు పలికారు. తర్వాత ఆయన సిఎం కెసిఆర్‌పై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వర్షాలతో జనం అల్లాడుతుంటే ఫాంహౌజ్‌లో తాగిపడుకుంటావా? కెసిఆర్ నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు? అంటూ వ్యాఖ్యానించారు. రైతులు, పేదలను ఆదుకోవాలనే సోయి కూడా లేదా అంటూ కెసిఆర్‌ను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ జీవితమంతా మోసాల మయం అని, ఆయన సంగతి చూసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఎంఐఎం కోసం మైనార్టీలకు రూ.లక్ష రూపాయల పేరుతో సహాయం చేయాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపిని ఈ స్థాయికి తీసుకుని రావడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. తనపైన కొందరు లేనిపోని ఫిర్యాదులు చేశారని, ఇకనైనా వాటిని పక్కనపెట్టి కలిసికట్లుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు కృషిచేస్తామన్నారు. కిషన్‌రెడ్డి కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు అన్నారు. పార్టీ కార్యాలయంలోనే ఉంటూ కష్టపడి పనిచేస్తూ ఎదిగిన నేత, శాసనసభలో తెలంగాణ వాణిని వినిపించారన్నారు. సిఎం కెసిఆర్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. గత ఎన్నికల హామీలను కెసిఆర్ నిలబెట్టుకునే వరకు బిజెపి కార్యకర్తలు విడిచిపెట్టరని పేర్కొన్నారు. బిజెపి,బిఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్‌తో ప్రచారం చేయిస్తున్నాడంటూ బండి సంజయ్ దుయ్యబట్టారు.

## వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మక చిత్రం టైటిల్

# 'కల్కి 2989 ఎడి'

ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ వారి ప్రతిష్టాత్మక చిత్రానికి అఫీషియల్‌గా 'కల్కి 2989 ఎడి' అని పేరుని ఖరారుచేసే అద్భుతమైన గ్లింప ్స తో అభిమానులను ఆశ్చర్యపరిచింది.. ఈసినిమాటిక్ మాస్టర్ పీస్ సైన్స్ ఫిక్షన్ అపూర్వమైన స్టోరీ టెల్లింగ్ కలయికగా కొత్త బెంచ్ మార్క్‌లను సెట్ చేస్తోంది..ప్రతిష్టాత్మక శాన్ డియాగో కామిక్-కాన్ (ఎస్‌డిసిసి)లో 'కల్కి 2989 ఎడి'ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు.. సినిమా విజన్ కాన్సెప్ట్, స్పెల్‌బైండింగ్ విజువల్స్‌తో ప్రేక్షకులను ఆకర్షించింది.కొత్త టైటిల్ చిత్రం సారాంశాన్ని సంపూర్ణంగా సంగ్రహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అభి

### శాన్ డియాగో కామిక్-కాన్‌లో స్పెల్‌బైండింగ్ గ్లింప్స్ విడుదల




మానుల,, సినీ ప్రేమికుల్లో క్యూరియా సిటీని, ఉత్సా హాన్ని క్రియేట్ చేస్తోంది.. నాగ్ అశ్విన్ దర్శక త్వం వహిస్తున్న 'కల్కి 2989 ఎడి' ఇండియన్ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త ప్రపం చాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తోం ది. సినిమా '2989 ఎడి' ఫ్యూచర్‌లోసెట్ చేయబడింది.. అద్భుతమైన కథాంశంతో సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది.. వైజయంతీ మూవీస్ నిర్మాత సి.అశ్వనీ దత్ నిర్మిస్తున్న ఈచిత్రం ప్రతిష్టాత్మక చిత్రంలో ఇండస్ట్రీ బిగ్గెస్ట్ స్టార్స్ ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, దిశాపటానీ నటిస్తున్నారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలో ప్రభాస్, కమల్‌హాసన్‌తోపాటు దర్శకుడు నాగ్‌అశ్విన్, నిర్మాత సి.అశ్వనీ దత్, ప్రియాంక దత్, స్వప్నదత్ చలసాని వేదికపైకి అడుగుపెట్టినపుడు ప్రేక్ష కులు కరతాళ ధ్వనులతో ఘన స్వాగతం పలుకుతూ ఆనందాన్ని స్పష్టం చేశారు.. ఇంత భారీ తారాగణం గురించి అడిగిన ప్రశ్నకు దర్శకుడు నాగ్‌అశ్విన్ సమాధానం చెబుతూ,, ఒక అద్భుతమైన కథ చెప్పాలనే వారి ప్రేమ మా అందరినీ ఒకచోట చేర్చింది.. నేను సైన్స్ ఫిక్షన్, పురాణాలను ఇష్టపడతానని అన్నారు. లైవ్ జూమ్



కాల్ ద్వారా ప్యానెల్ చర్చలో అమితాబ్ బచ్చన్ పాల్గొన్నారు. ఈసినిమాలో భాగమైనందుకు తన ఆనందం వ్యక్తంచేశారు.. కమల్ హాసన్ మాట్లాడుతూ, నేను ఇలాంటి సినిమాలు చేయటానికి ప్రయత్నించానని అన్నారు.. ఈచిత్రానికి పెద్ద విజన్ ఉందన్నారు. ఇందులో భాగమైనందుకు సంతో షంగా ఉన్నానని అన్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 14న విడుదల కానుంది.

# కిచ్చాసుదీప్ కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ 'హెబ్బులి'

ఎం.మోహన శివకుమార్ సమర్పణలో సిఎంబి ప్రొడక్షన్స్ పతాకంపై కిచ్చా సుదీప్, అమలా పాల్ జంటగా ఎస్.కృష్ణ దర్శకత్వంలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన కమర్ ్షియల్ యాక్షన్ థ్రిల్లర్ హెబ్బులి.. ఈచిత్రంకన్నడలో విడుదలై విమర్శకుల నుంచి సానుకూల సమీక్షలను అందుకోవటమే కాకుండా ఈచిత్రం బాక్సా ఫీసు వద్ద విజయం సాధించింది.. ఈసినిమాలో శంకర్, రవి కిషన్,




సంపత్ రాజ్ నెగెటివ్ రోల్స్‌లో కన్పిస్తున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 4న విడుదల కానుంది.. చిత్ర నిర్మాత సి.సుబ్రహ్మణ్యం మాట్లాడారు.. హెబ్బులిలో ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు,రొమాంటిక్ యాంగిల్‌తో కూడిన మంచి కమర్షియల్ ఓరియెంటేషన్ కంటెంట్ ఉందన్నారు. కన్నడలో విడుదలైన ఈచిత్రం బాక్సాఫీసు వద్ద తొలి 100 కోట్లు సాధించిన పక్కా కమర్షియల్ మూవీ అందుకే తెలుగులో విడుదల చేస్తున్నానని అన్నారు. ఈసినిమాలో శంకర్, రవి కిషన్, సంపత్ రాజ్ నెగటివ్ రోల్స్‌లో కన్పిస్తున్నారు.. ఏ.కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించారు. మా హెబ్బులి ససినిమా చూసిన వారందరికీ కచ్చితంగా నచ్చుతుందని, ప్రేక్షకులందరూ మా సినిమాను ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.



## మరో లవ్లీ మెలోడీ


మెగాస్టార్ చిరంజీవి మెగాయాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. స్టైలిష్ మేకర్ మెహర్‌రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర భారీ కాన్వాస్‌లో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌తో పాటు భోళా శంకర్ మానియా, జామ్ జామ్ జజ్జనక పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం థర్డ్ సింగిల్ మిల్కీ బ్యూటీ పాటను సెన్సే షనల్ కంపోజర్ తమన్ లాంచ్ చేశారు.. మహతి స్వరసాగర్ ఈ పాటను లవ్లీ మెలోడీగా స్వర పరిచారు. విజయ్ ప్రకాష్, సంజన కల్మంజే కలసి మహతిస్వరసాగర్ ఈ పాటను గ్రేస్‌ఫుల్‌గా ఆలపించారు. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది. ఈపాటలో చిరంజీవి డ్యాన్స్, స్వాగ్ మెస్మరైజింగ్‌గా ఉన్నాయి. మెలోడీ పాటల్లో మెగాఆస్టర్ డ్యాన్స్ చూడటానికి ప్రేక్షకులు ప్రత్యేకంగా ఎదురు చూస్తుం టారు.. ఈపాటలో మెగా డ్యాన్స్ మూమెంట్స్ కనులపండువగా ఉన్నాయి.. మెగాస్టార్‌తో కలసి తమన్నా చేసిన డ్యాన్స్ మూమెంట్స్ కూడ



ఆకట్టుకున్నాయి.. ఈ పాటలో వారి కెమిస్ట్రీ బ్యూటిఫుల్‌గా ఉంది.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.. డడ్లీ డిఓపీగా పనిచేస్తున్నారు.. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగులు అందిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## అపురూప సౌందర్యం

'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి నటవారసురాలు జాన్వీకపూర్ .బాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని పేరు.. చేసింది కొద్ది సినిమాలే అయినా, స్టార్‌హీరోయిన్‌గా కుర్రకారు హృద యాలను కొల్లగొట్టింది.. ఆమె నటించిన తొలి చిత్రంతోనే మంచి నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందింది.. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో ఈ అమ్మడు చేసే రచ్చ అంతా ఇంతా కాదు. ఎప్పటికపుడు హాట్‌ఫొటో షూట్లతో అభి మానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుంది.. తాజాగా విడుదలైన ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి..





# మన జీవితాల్లోంచే బేబి..లాంటి కథలు వస్తాయి

## అల్లు అర్జున్

టాలీవుడ్ లేటెస్ట్ బాక్సాఫీసు సెన్సే షన్ బేబి మూవీ కల్ట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథులుగా పాల్గొని సినిమా టీంకు కంగ్రాట్స్ చెప్పారు.. ఈ కార్యక్రమానికి అల్లు అరుజన్ రావటం పట్ల సినిమా టీం కృతజ్ఞతను, సంతోషాన్ని తెలియజేసింది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, బేబి సినిమా టోటల్ టీంకు నా కంగ్రాట్స్ చెబుతున్నానని అన్నారు. లైఫ్ నుంచి స్ఫూర్తి పొందితేనే బేబి లాంటి సినిమా తీయగలమన్నారు.. ఒకరోజు బేబి ఫస్ట్ హాఫ్, మరో రోజు సెకండాఫ్ చూశానని అన్నారు. సినిమా పూర్తయ్యాక సిక్సర్ కొట్టారని



అన్పించింద న్నారు.. సినిమా రాసిన విధానం, తెరకెక్కించిన విధానం, ఆర్టిస్టుల పెర్ఫామెన్స్‌లు ఇలా ప్రతిదీ ఆకట్టుకుందన్నారు. వీళ్ల పెర్ఫామెన్స్‌నుచూసి షాకయ్యానని అన్నారు. ఇవాళ మన తెలుగమా ్మయి వైష్ణవి హిట్ కొట్టటం సంతోష ంగా ఉందన్నారు. హీరో విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ, ఈసినిమా హిట్ అయినా కాకున్నా ఆర్టిస్టులుగా మాకు పేరొస్తుందని చెప్పారు.. మారుతి గారు, ఈసినిమాకు థియేటర్‌లో వస్తున్న రెస్పాన్స్ చూసి నమ్మలేకపోయామన్నారు. ఇవాళ మా టీంకు కంగ్రాట్స్ చెప్పేందుకు వచ్చిన అల్లు అర్జున్‌గారికి థాంక్స్ అన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, అల్లు అర్జున్‌గారి నటన అంటే ఇష్టమన్నారు.. ఆయన నాకొక ఇన్స్పిరేషన్ అన్నారు. నేను ఇవాళ చాలా నటించానని పేరొచ్చిందంటే అందులో ఐకాన్‌స్టార్ ఇచ్చిన స్ఫూర్తి కూడ ఉంటుందన్నారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, సాయి రాజేష్ ఈసినిమా కోసం నా వద్దకు వచ్చి 20 నిముషాలు కథ చెప్పారని అన్నారు.. చేద్దామన్నా అని ఒప్పుకున్నానని అన్నారు.. నేను అనుకోకుండా నటుడిని అయ్యానని, అయితే సినిమాలో మన క్యారెక్టర్ బాగా చేస్తే నటుడిగా గుర్తింపు వస్తుందని ఈసినిమాతో ప్రూవ్ అయ్యిందన్నారు.. దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ, అల్లు అర్జ ున్‌గారి ఇచ్చిన సపోర్ట్‌తో బేబి రేపటి నుంచి థియేటర్‌లో మరింత హౌస్‌ఫుల్ అవుతుందని అన్నారు. ప్రముఖ దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్కేఎన్ తదితరులు మాట్లాడారు.

# సినీ నిర్మాణ రంగంలో సరికొత్త సంచలనం

ప్రముఖ నిర్మాణ సంస్థ కెఆర్‌జి స్టూడియోస్ 6వ వార్షికోత్సవం సందర్భంగా సంచలన నిర్ణయం తీసుకుంది.. మరో అగ్ర నిర్మాణ సంస్థ టివిఎఫ్ మోషన్ పిక్చర్స్‌తో చేతులు కలిపింది.. ఈ రెండు భారీ ప్రొడక్షన్ హౌసెస్ దక్షిణాది భాషలపై ప్రత్యేకంగా దృష్టిసారించాయి.. వీరిద్దరూ భాగస్వాములుగా విలువలతో కూడిన వైవిధ్యమైన సినిమాలను రూపొందించటానికి సిద్ధమయ్యారు.. సినీ రంగంలో ఓ సరికొత్త మార్పును తీసుకురావాటనికి కెఆర్‌జి స్టూడియోస్ సిద్ధమైసంది.. అందులో



భాగంగా వైవిధ్యమైన కథాంశాలను సిద్ధం చేసి వాటిని పక్కా ప్రణాళికతో సినిమాగా రూపొందించి ప్రేక్షకులకు అందించటమే లక్ష్యంగా పెట్టుకుంది.. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటం వల్ల కొత్త ఆలోచనలతో కథలు,సినిమాలు రూపొందుతాయనటంలో సందేహం లేదు.. ఈసందర్భంగా కెఆర్‌జి స్టూడియోస అధినేత కార్తీక్ గౌడ్ మాట్లాడారు.. ఆరేళ్ల క్రితం కన్నడతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లో వైవిధ్యమైన, అర్ధవంతమైన సినిమాలను ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశ్యంతో కెఆర్‌జి స్టూడియోస్‌ను ప్రారంభించామని అన్నారు. అందుకోసం స్టోరీ డెవలప్‌మెంట్, పక్కా ప్రణాళికతో దాన్ని అమలు చేయటం గ్రాండ్‌గా సినిమాను డిస్ట్రిబ్యూట్ చేయటంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామన్నారు. కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంమే మా ఆలోచన అని అన్నారు.. అందుకోసం టివిఎఫ్ వంటి మరో అగ్ర నిర్మాణ సంస్థతో భాగస్వామ్యం అయినట్టు తెలిపారు. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ అనుభవజ్ఞుడైన విజయ్ సుబ్రహ్మణ్యం ఈ ప్రయాణంలో భాగమైనందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. టివిఎఫ్ వ్యవస్థాపకుడు అరుణబ్‌కుమార్ మాట్లాడారు. సినీరంగంలో వైవిధ్యమైన కథలను ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకుని రావటమే స్ఫూర్తిగా మా ప్రయాణాన్ని ప్రారంభించామని అన్నారు.. కార్యక్రమంలో టివిఎఫ్ అధ్యక్షుడు విజయ్ కోషీ మాట్లాడారు.

# మీ ప్రేమ, మద్దతు అపారమైంది

నా 10వ చిత్రం రెండో షెడ్యూల్‌ను మేం ప్రారంభించినపుడు నా మనసు ఎనలేని కృతజ్ఞతతో నిండిపోయిందని యంగ్ హీరో విశ్వక్‌సేన్ పేర్కొన్నారు.. మీ అందరి నుంచి నేను ప్రతిరోజు పొందుతున్న ప్రేమ, మద్దతు అపారమైనవి

## యంగ్ హీరో విశ్వక్‌సేన్



అన్నారు.. మీ బలం, ఆప్యాయతతో ప్రతి నెల దాదాపు 25 రోజులు అంకితభావంతో పనిచేస్తున్నాను. విఎస్11 షూట్ 50శాతం పూర్తయిందన్నారు.. ఈచిత్రా నికి సంబంధించిన 50శాతం షూట్‌పూర్తి చేయటానికి చేరువ అవుతున్నామన్నారు.. రెండు చిత్రాల్లో అద్భుతమైన మ్యూజిక్ ఉందన్నారు. త్వరలో టైటిల్‌ను వెల్లడిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ప్రేమను తెలియజేస్తున్నానని అన్నారు.

# పేదల ఉపాధి కల్పనపై దృష్టి..



తినడానికి తిండిలేని వాళ్లు కనిపిస్తే ఏం చేస్తాం? కొంత డబ్బో ఆహారమో ఇస్తాం. దానివల్ల ఆ పూట కడుపు నిండుతుంది. మరి తర్వాత ఇదే ప్రశ్న లారెన్ మాటర్ మనసులో మెదిలింది. అందుకే ఉపాధి కల్పనపై దృష్టి పెట్టారామె. ఆ నిర్ణయం ముంబయి మురికివాడల్లో పేదవారి జీవితాల్లో వెలుగులకు కారణమైంది.

ఇంతకీ ఎవరామె?

కొద్దిరోజులు ఉద్యోగరీత్యా మన దేశానికి వచ్చారు లారెన్ మాటర్. ఈవిడది నెదర్లాండ్స్ రాజధాని. ఆమ్‌స్టర్‌డామ్. ముంబయిలో ఆఫీసు. అక్కడ రోజూ కాఫీ తీసుకొచ్చే ఒకబ్బాయితో పరిచయమైంది. చదువు, పని, ఉండే చోటు ఇలా సరదాగా అన్ని విషయాలూ తెలుసుకున్నారామె. అప్పుడే ఆధునికతకు అద్దపట్టే మేడలే కాదు. ఒక్కపూట తిండికి నోచుకోని జీవితాలూ ఉన్నాయని అర్థమైంది. ఆసియాలోనే అతిపెద్ద మురికివాడ 'ధారువి'ని చూసి లారెన్ నిర్ఘాంతపోయారు. అంత చిన్న గుడిసెల్లో శౌచాలయం లేకుండా ఎలా గడుపుతున్నారో అర్థం కాలేదామెకు.

**ఆలోచన వెనుక..** అప్పటిదాకా అదొక వింతే ఆమెకు సాయం చేయాలన్న ఆలోచనకు మాత్రం ఓ సంఘటన కారణం. మురికివాడకు రావడం..అక్కడి వారితో మాట్లాడటం లారెన్‌కో వ్యాపకమైంది. ఈక్రమంలోనే డ్రగ్స్‌కి బానిసైన ఒకబ్బాయితో పరిచయమైంది. అతనో అనాథ. బ్రష్ చేయడం దగ్గర్నుంచి, శుభ్రంగా ఉండటం వరకు అన్నీ నేర్పింది. తీరా ఒకరోజు అతను చనిపోయాడు. అది చూసిన లారెన్‌కు దుఃఖం ఆగలేదు. ఆ బాబు దారి తప్పడానికి పేదరికమే కారణం. వీళ్లకి కావాల్సింది అడపాదడపా అందే సాయం కాదు. పేదరికం పోతే గానీ తలరాతలు మారవన్నది అర్థమైంది. దానికి పరిష్కారంగా తీసుకొచ్చిందే ట్రైనీ మిరాకిల్స్. 2010లో ప్రారంభమైంది స్వచ్ఛంద సంస్థ.

**దశల వారీగా...** ముందు ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నా. స్థానిక నాయకులను కలిసి నేను అక్కడి వాళ్లకి ఎలా ఉపాధి కల్పించాలనుకుంటున్నానో వివరించా. వాళ్లను ఒప్పిస్తే మిగతావాళ్లూ అనుసరిస్తారని నమ్మకం. వాళ్లకి అర్థమయ్యేలా చేశాక విద్య. ఆరోగ్యం, అవగాహన, వివిధ అంశాల్లో శిక్షణ ఇప్పించాం. పిల్లలకు విద్య, శుభ్రత పాఠాలు.. పెద్దవాళ్లకి పేపర్ వేజ్‌లు, యాక్సెసరీలు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు వంటివాటిల్లో శిక్షణతోపాటు సర్టిఫికేషన్లు ఇప్పించాం. మరి ఉపాధి? అది నేను చూసుకున్నా. వీటిని యూరప్ మార్కెట్లకుఎగుమతి చేస్తున్నా. భారత్‌లోనూ అమ్మకాలు ప్రారంభించనున్నా. మరో మదర్ థెరిసా అవడం కాదు. పేదరికమనే వలయాన్ని తెంపేయాలన్నది నా ఆలోచన దానికి నాకు తోచిన మార్గమిది అనే లారెన్ మహిళలకు ఆంగ్లంతోపాటు ఆర్థిక పాఠాలూ బోధిస్తున్నారు. ఆమె కారణంగా బాగుపడిన కుటుంబాలు వేలల్లోనే. మరిన్ని ఎస్‌జిఓల సాయంతో 2030 నాటికి ఆ సంఖ్యను లక్షలకు చేర్చాలన్నది ఆమె కల. ఇప్పుడా పనిలోనే ఉన్నారావిడ. ❑

# సరిగానే దువ్వుతున్నారా?



జుట్టు బాగా పెరగాలని ఏవేవో ఉత్పత్తులు వాడుతుంటాం. కానీ.. సరిగా దువ్వుతున్నారో లేదో కూడా చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. దువ్వే పద్ధతి సరిగా ఉంటేనే రక్తప్రసరణ బాగా జరిగి. కురుల ఎదుగుదలా బాగుంటుంది. కాబట్టి.

- చిక్కులు తీయడానికి వెడల్పాటి పళ్లున్న దువ్వెననే ఎంచుకోండి. అప్పుడు సులువుగా కురులు విడిపడతాయి. ఆపైన మృదువైన పళ్లున్న ఏదైనా బ్రష్‌తో దువ్వితే మాడుకీ మసాజ్ అయినట్లు ఉంటుంది. అయితే వీలైనంతవరకూ తడిగా ఉన్నప్పుడు దువ్వొద్దు. ఆ సమయంలో జుట్టు బలహీనంగా ఉంటుంది. కొద్దిపాటి ఒత్తిడికే ఊడిపోయే అవకాశం ఎక్కువ.
- దువ్వడమంటే నేరుగా మాడు నుంచే మొదలుపెడుతున్నారా? అదెప్పుడూ మంచి పద్ధతి కాదు. కింది నుంచి చిక్కులు తీసుకుంటూ నెమ్మదిగా పైకి రావాలి. అప్పుడు వెంట్రుకలపై ప్రయోగించే బలం తగ్గుతుంది. ఫలితంగా ఊడదు. ఇంకా చిట్లడం, తెగడం లాంటివీ ఉండవు.
- మృతకణాలను తొలగించడానికి స్క్రబ్ ఉపయోగిస్తాం కదా! తలకీ ఆ ఎక్స్‌ఫోలియేటింగ్ కావాలి. లేదంటే డెడ్‌స్కిన్ అలాగే ఉండిపోతుంది. తలపై సహజ నూనెలు విడుదలవుతుంటాయి. ఇలాంటప్పుడు మృతకణాలు మాడు మీద అలాగే ఉండిపోతే కొత్త వెంట్రుకలు రాకుండా అడ్డుపడతాయి. నూనెలూ తలంతా పరచుకోవు. కాబట్టి రోజు రెండు దువ్వెనతో దువ్వాలి. అప్పుడు మృతకణాలు పోతాయి. ❑

# వర్షాకాలంలో వేసుకొనే దుస్తులు

ఈ సీజన్‌లో బయటకు వస్తే ఎప్పుడు చినుకు పడుతుందో తెలియదు. ఆ చినుకుల్లో ఏ డ్రెస్ ఉంటే బాగుంటుందో.. ఎలా ఉండాలో తెలియక ఇబ్బందులు అందుకే ఈ సీజన్‌లో మీ వార్డ్‌రోబ్, బ్యూటీ రొటీన్‌లలో కూడా మార్పులు చేసుకోక తప్పదు. డల్‌గా ఉంటే వానాకాలం వాతావరణాన్ని బ్రైట్‌గా మార్చే ట్రెండ్స్ ఆచరణలో పెడితే ఈ సీజన్‌ని కూడా చక్కగా ఎంజాయ్ చేయచ్చు.












## చెలి చిట్కా



సూపు సిద్ధం చేస్తున్నప్పుడు అందులో కాస్త వెన్న లేదా పాలు జోడిస్తే భలే రుచిగా ఉంటుంది.

## ఆరోగ్య భాగ్యం

# చెవి నుండి చీము కారడం-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**లక్షణాలు** : నిద్రలో ఆకస్మాత్తుగా లేచి చెవి పట్టుకొని ఏడవడం, తల అటుఇటు తిప్పడం, దిండుకేసి రుద్దడం, చెవిలో వేలు, ఇయర్ బడ్స్ పెట్టి త్రిప్పడం, దురద, పొట్టు లేయడం, జర్వం,చెవినొప్పి, శబ్దాలు, వినికిడి శక్తి తగ్గడం, చికాకు, చెవి వెనుక వాపు, మ్రింగడానికి, మాట్లాడడానికి ఇబ్బంది. వర్టిగో, పల్చగా లేదా చిక్కగా, వాసన లేకుండా లేదా దుర్వాసనతో పసుపు రంగులో చీము, స్రావం రావడం ఉంటుంది. కర్ణభేరికి రంధ్రం పడి చీము బైటికి రాగానే వ్యాధి లక్షణాలు స్పష్టంగా ఉండవు.

**రిస్క్ :** దయాబెటిస్, ఎలర్జీ, ఆస్మా, క్షయ, ఎయిడ్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులున్న వారు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న, పోషకాహార లోపం ఉన్నవారు, చెరువులు, కుంటలు, బావులు, కాలువల్లో ఈత కొట్టేవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** ఇన్ఫెక్షన్ తల ఎముకలకి, మెదడు, చెవి లోపలికి వ్యాపించవచ్చు. పక్షవాతం వల్ల ముఖ కండరాలు పని చేయక మూతి వంకర అవుతుంది. కనురెప్పలు మూత పడవు. ఆహారం నమలడం కష్టం. మాటలు సరిగా రాకపోవడం వంటి కాంప్లికేషన్స్ ఉంటాయి.

**నిర్ధారణ :** ఆడియోమెట్రీ, సిటి, ఎమ్‌ఆర్‌ఐ స్కానింగ్ స్రావాల కల్చర్,క్రేనియల్ సర్వ్ ఎగ్జామినేషన్, రక్త పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు :** చికిత్స : అక్యూట్ రకం ఇన్ఫెక్షన్ 3-5 రోజుల్లో తగ్గితే, క్రానిక్ రకం రెండు వారాలకు పైగా ఉంటుంది. కొందరిలో తరుచుగా (6నెలలో 3 సార్లు, సంవత్సరంలో 4.5 సార్లు) వస్తే కారణాన్ని బట్టి చికిత్స చేయాలి. అవసరమైతే ఆంటి బయాటిక్స్, టింపానోప్లాస్టీ వంటి సర్జరీ చేయాల్సి ఉంటుంది.

చెవిలో దూది, పెన్నులు, పిన్నులు పెట్టరాదు. మెత్తని దూదితో చేసిన వత్తితో శుభ్రం చేయాలి. ఇయర్ బడ్స్ వల్ల గుబిలి, చీము లోపలికి పోవచ్చు. స్నానం చేసేటప్పుడు నీరు పోకుండా దూది ఉంచాలి. స్నానం చేసిన తర్వాత, ఈతకొట్టిన తర్వాత తలని ఒకవైపుకి వంచి చెవుల్లోకి పోయిన నీరు, కారేలా చేయాలి. ఈత, సముద్రస్నానం చేయరాదు. చెవులు తడి లేకుండా పొడిగా ఉంచాలి. శబ్దాలకి దూరంగా ఉండాలి. ఇయర్ ప్లగ్స్ ఉపయోగించాలి. చెవులు డాక్టర్ దగ్గర పరీక్షించి క్లీన్ చేయించుకోవాలి.


హోమియో చికిత్స : హెపార్ సల్ఫ్ 12-30 : చర్మ వ్యాధులతో, జలుబుతో దుర్వాసన గల చిక్కటి పసుపు రంగు స్రావం రావడం ఉంటుంది.

కాల్కేరియా సల్ఫ్ 12-30: చీము పచ్చగా, రక్తం జీరతో రావడం ఉంటుంది.

ఆర్స్ ఆల్బ్ 12-30: దుర్వాసనగల పసుపు పచ్చని చీము నొప్పి, బరువు, మంటతో రావడం, జ్వరం, నీరసం, ఆందోళన అస్థిమితం ఉంటుంది.

**కాలీమూర్ :** 6 ఎక్స్ : జలుబు, ఇన్ఫెక్షన్స్ వల్ల తెల్లని చీము రావడం, లింఫ్ గ్రంథుల వాపు ఉంటుంది.

ఇవేగాక గ్రాఫైటిస్, చేరాంతస్ చేరి, కాల్కేరియా సిలికేటా, సల్ఫర్, సైలీషియా, పల్సటిల్లా మందుల్ని వాడవచ్చు. ❑



# పాలకూర బరడా



**కావలసినవి :** పాలకూర-మూడు కప్పులు, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమిర్చి-రెండు, కరివేపాకు-రెండు రెబ్బలు, అల్లంవెల్లుల్లి పేస్టు-ఒక టీస్పూన్, పసుపు-పావు టీస్పూన్, కారం-ఒక టీస్పూన్, ధనియాలపొడి-రెండు టీస్పూన్లు, గరంమసాలా-పావు టీస్పూన్, సెనగపిండి-పావు కప్పు, ఉప్పు-తగినంత, నూనె- సరిపడా.

**తయారీ విధానం:** పాలకూరను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్‌పెట్టి నూనె వేయాలి. నూనె వేడి అయ్యాక ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి దోరగా వేగించాలి. తరువాత పసుపు, అల్లం వెల్లుల్లి పేస్టు, కరివేపాకు వేసి కలపాలి. ఇప్పుడు పాలకూర, తగినంత ఉప్పు, కారం వేసి కలియబెట్టాలి. పాలకూర మగ్గి నీరంతా పోయిన తరువాత సెనగపిండి, ధనియాల పొడి వేసి కలిపి మూతపెట్టి మరికాసేపు వేగనివ్వాలి. చివరగా గరంమసాలావేసి దింపాలి.

**పాలకూరలో** క్యాలరీలు-23, కార్బోహైడ్రేట్లు-3.8గ్రా, ప్రోటీన్లు-3గ్రా, ఫైబర్-2.2గ్రా ఉంటాయి. ❑

# 'శ్రీ జాపాలి ఆంజనేయస్వామి'



కలియుగ వైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమల క్షేత్రంలో తిరుమలకు సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో జాపాలి పుణ్యక్షేత్రం ఉంది. జాబాలి జాబాలి మహర్షి జపం చేసిన స్థలం కనుక 'జాబాలి' ఏర్పడిందని, క్రమక్రమంగా 'జాపాలి'గా మారిందని ప్రతీతి. వానర ప్రముఖుడు కేసరిని చేసుకున్న అంజనాదేవికి చాలాకాలంపాటు పిల్లలు పుట్టలేదట. దాంతో ఆమె ఆకాశగంగ అంచున ఉన్న కొండమీద చాలాకాలం తపస్సు చేయగా వాయుదేవుడు అంజనాదేవికి ఒక పండును ప్రసాదించాడంట. ఆ ఫలాన్ని భుజించిన ఫలితంగా హనుమంతుడు జన్మించాడని, అంజనాదేవి తపస్సు చేసిన కొండే హనుమంతుడు జన్మించిన 'అంజనాద్రి' అని చెబుతారు. ఇక్కడ స్వయంభువుగా కొలువుదీరిన హనుమంతుడుని 'శ్రీజాపాలి అంజనేయస్వామి' అనే పేరు ఏర్పడిందని చెబుతారు. ఎత్తైన కొండలు, వాటిపై పచ్చని చెట్లు, వివిధ తీర్థాల మధ్య జాపాలి ఆలయం ఆహ్లాదకరమైన వాతావరణంలో దర్శనమిస్తుంది. ఆ ఆలయం ఉత్తరాభిముఖంగా ఉంది. ఆలయానికి ఎదురుగా కోనేరులాంటి తీర్థం ఉంది. దీనికి 'శ్రరామతీర్థం' అని పేరు. ఆలయం వెలుపల పెద్ద వేపచెట్టు ఉంది. ఈ చెట్టు మొదలు వద్ద వినాయకుడి రూపం సాహజసిద్ధంగా ఏర్పడిందని చెబుతారు. స్వామి వారికి వెండి కావచాన్ని ధరించి పూజలు నిర్వహిస్తారు. ప్రధాన గర్భాయలంలో స్వయంభువుడుగా కొలువుతీరిన శ్రీ ఆంజనేయ స్వామి ఆభయహస్తం ధరించి, మరో చేతిలో గదను ధరించి దర్శనమిస్తాడు.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# నిస్సత్తువ అధిగమించాలంటే..



సాధారణంగా చిన్న పిల్లల్లోగాని పెద్దవారిలో కాని తిన్నది అరగకనో, ఫుడ్ పాయిజనింగ్, తలనొప్పి, అనారోగ్యం వంటి కారణాల వల్ల వికారంగా ఉండి వాంతులు అవుతుంటాయి దాంతో నిస్సత్తువ ఆవరిస్తుంది ఈ ఇబ్బందిని అధిగమించాలంటే..

**నీళ్లు తాగండి :** వాంతులు ఎక్కువగా అవ్వటం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోయి డీహైడ్రేషన్‌కు గురవుతారు. నీటిని తాగడం వల్ల శరీరం రీహైడ్రేట్ అవుతుంది. ద్రావాహారం కడుపులో తేలిగ్గా జీర్ణమై ఉపశమనం కలిగిస్తుంది.

**ఓఆర్ఎస్ తీసుకుంటే..** నీరసం తగ్గి శరీరంలో ఓపిక పుంజుకుంటుంది. ఈ పానీయాన్ని ఇంట్లో కూడా తయారు చేసుకోవచ్చు. 200 మి.లీ నీటిలో రెండు స్పూన్ల పంచదార, చిటికెడు ఉప్పు, అరస్పూన్ నిమ్మరసం, చిటికెడు జీలకర్ర పొడి, ఐదారు పుదీనా ఆకులు వేసుకుని కలిపి తాగండి. ఇది వాంతులనుతగ్గించటంలో సహాయపడుతుంది. ప్రాచీన కాలం నుంచీ దీన్ని ఔషధంలా వాడుతున్నారు.


**అల్లం :** వాంతుల తీవ్రతను సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది యాంటీ ఎసిటిక్ గుణాన్ని కలిగి ఉంటుంది. వికారం, వాంతుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. దీన్ని నేరుగా తినలేని వారు కాస్త ఉప్పులో అద్దుకుని తింటే సరి.

**జీలకర్ర:** జీర్ణానికి సహాయపడే వాటిలో జీలకర్ర ఒకటి. దోరగా వేయించి చిటికెడు ఉప్పుతో కలిపి నోటిలో వేసుకుని నమిలితే చాలు.. వాంతులను ఆపేయొచ్చు.

**నిమ్మరసం :** గ్లాసు నీటిలో అరచెక్క నిమ్మ రసాన్ని పిండుకొని తాగితే ఈ ఇబ్బందికి అడ్డుకట్ట వేయొచ్చు. ఒకవేళ నేరుగా తాగలేకపోతే కాస్త ఉప్పు చల్లీ తీసుకోవచ్చు. ప్రయాణాల్లో దీని వాసన పీల్చినా సమస్య దూరమవుతుంది.

**లవంగాలు:** నోట్లో రెండు లవంగాలను వేసుకోండి దీని వాసన, రుచీ వాంతులను ఆపడానికి సహాయపడతాయి. అలాగే లవంగం టీ తాగినా ఫలితం ఉంటుంది. ❑

# యవ్వనంగా కనిపించాలా..



కాలుష్యం ఆహారంలో మార్పులు.. చిన్నవయసులోనే ముడతలు, గీతలకు కారణం అవుతున్నాయి. వీటికి కొన్ని చిట్కాలతో చెక్ పెట్టొచ్చని తెలుసా?

- ఉదయాన్నే ఫేస్ మసాజ్ చేసుకోండి. దీనికోసం మార్కెట్‌లో మసాజర్లు దొరుకుతున్నాయి. వీటితో వలయాకారంలో మర్దనా చేసుకుంటే చర్మానికి కావాల్సిన రక్తప్రసరణ జరుగుతుంది.
- ఉదయం లేవగానే మోముని చల్లటి నీటితో కడగాలి. తర్వాత ఓ గిన్నెలో నీటిని తీసుకుని దానిలో కొన్ని ఐస్‌క్యూబ్‌లు వేసి ముఖాన్ని దానిలో ముంచి తీస్తూ ఉండాలి. దీనివల్ల చర్మం తేమగానే కాదు మెరుస్తూ కూడా ఉంటుంది.
- తగినంత నిద్ర చాలా అవసరం రోజుకు 7నుంచి 8 గంటలు నిద్రపోయేలా చూసుకోండి. సరైన నిద్రతో ఒత్తిడి తగ్గి వృద్ధాప్య ఛాయలూ దరికి చేరవు.
- చర్మం పొడిబారకుండా కూడా చూసుకోవాలి. ఇందుకు తగినన్ని నీళ్లు తాగడం తప్పనిసరి. దీని వల్ల శరీరం నుంచి మలినాలు బయటకు వెళ్లిపోతాయి. చర్మం తేమగా, మృదువుగా కూడా మారుతుంది. ❑

# రెండోరోజు జోరుతగ్గిన భారత్

## రెండో టెస్ట్‌లో ఆరువికెట్ల నష్టానికి 373 పరుగులు



**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్ భారత్ మధ్యజరుగుతున్న రెండో టెస్టుమ్యాచ్‌లో రెండోరోజు ఆటప్రారంభం అయింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఓవర్‌నైట్ స్కోరను 288/4తో ఆటను కొనసాగించింది. తొలిరోజు తొలిసెషన్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించింది. రెండోసెషన్‌నుంచి మాత్రం జోరు కొనసాగించలేకపోయింది. రెండోరోజు భారత్‌స్కోరు ఆరు వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసింది. తొలిసెషన్‌లో దూకుడు చూపించిన విరాట్‌కోహ్లీ 121పరుగులు వ్యక్తిగత పరుగులవద్ద రనౌట్ అయ్యాడు. కాసేపటికే జడేజా 61 పరుగులు చేసి వెనుదిరిగాడు.

108 ఓవర్లు పూర్తికాగా ప్రస్తుతం క్రీజులో ఇషాన్ కిషన్ 18 పరుగులు, అశ్విన్ ఆరుపరుగులతో కొనసాగారు. 104వ ఓవర్‌లో రోచ్‌వేసిన బంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్ కీపర్ డిసిల్వాకి క్యాచ్ ఇచ్చి జడేజా 61 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అంపైర్‌మొదట నాటౌట్ ప్రకటించగా విండీస్ డిఆర్‌ఎస్‌కు వెళ్లింది. ఫలితంగా ఔట్‌అని ప్రకటించారు. సెంచరీ బాదిన విరాట్‌కోహ్లీ 121పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు. వారికన్ వేసిన 99వ ఓవర్‌లో రనౌట్ అయ్యాడు.

స్ట్రైక్‌లోఉన్న కోహ్లీ సింగిల్‌కు ప్రయత్నించగా విండీస్ ఆటగాడు జోసెఫ్ నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో వికెట్‌కు నేరుగా బంతిని విసిరాడు. శతకం దాటి భారత్‌కు మంచి స్కోరు అందించిన కోహ్లీ పెవిలియన్‌కు చేరడంతో ఇషాన్‌కిషన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రెండోరోజు ఆటలో కోహ్లీ శతకంతోపాటు రవీంద్రజడేజా అర్ధశతకంతో మెరుపులు మెరిపించారు.



## పిన్నవయసులోనే రిటైర్మెంట్

### పాక్ క్రికెటర్ ఆయేషా నసీమ్

**కరాచి:** పిన్నవయసులోనే పాక్‌జట్టులో చోటు సంపాదించి స్టార్‌గాఎదిగిన ఆయేషా నసీం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. 18ఏళ్ల వయసులోనే కెరీర్‌కు గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించింది. తను ఇస్లాం నిబందనలకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు తెలిపింది. ఇదే అంశాన్ని పాక్‌క్రికెట్ బోర్డుకుకూడా ఆమె తెలిపింది. పాక్‌లో మహిళా క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈక్రమంలో ఆమె భవిష్యత్తు స్టార్‌గా ఎదిగే అవకాశం ఉందని చాలామంది కితాబునిచ్చారు. తనుమాత్రం క్రికెట్‌ను వదిలి ఇస్లాంకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు ఆయేషా షాకింగ్‌నిర్ణయం ప్రకటించింది. తన ట్యాలెంట్‌తో పాకిస్తాన్‌మహిళ జట్టుకు ఎంపికయింది. 2020లో ఈ టీమ్ తరపున అరంగేట్రంచేసిన ఆమె ఇప్పటివరకూ 30 టి20లు నాలుగు వన్డేల్లో పాక్‌కు ప్రాతినిధ్యం వహించింది.



## యాషెస్ సిరీస్‌లో చెలరేగిన ఇంగ్లండ్ బ్యాటర్లు

### తొలి ఇన్నింగ్స్‌లో 275 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ,జులై 21:** యాషెస్ నాలుగో టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు చెలరేగారు. ఒకరితర్వాత ఒకరు భారీ షాట్లతో ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దీనితో ఆజట్టు తొలి ఇన్నింగ్స్‌లోభారీ ఆధిక్యం సాధించింది. ఓల్డ్‌ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 317 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కువచ్చిన ఇంగ్లండ్‌కు అనుకున్న ఆరంభం దక్కలేదు. బెన్‌డకెట్ ఒకే ఒక్కపరుగుచేసిక్రీజులో నిలవలేదు. మరో ఓపెనర్ జాక్‌క్రాలీ 189 పరుగులతో ధనాధన్ ఆటతో రెచ్చిపోయాడు. ఆతని అండతో మొయిన్ ఆలీ 54, జోరూట్ 84పరుగులతోరాణించారు. తర్వాత వచ్చిన కెప్టెన్ బెన్‌స్టోక్స్ 51, హ్యారీబ్రూక్ 61 కూడా ఆడారు. చివరిలో టెయిలెండర్ల సాయంతోజానీ బెయిర్‌స్టో 99 పరుగులకు నాటౌట్‌గా నిలిచి విశ్వరూపంచూపించాడు. బౌండరీలు బాదిన ఆతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలుచూపించాడు. ఆతడిని ఔట్‌చేయడం ఆసీస్ వల్లకాలేదు. ఎంతమంది బౌలర్లను మార్చినా ఫీల్డింగ్‌సెట్‌చేసినా బెయిర్‌స్టో దూకుడుకు మాత్రం కళ్లెం వేయలేకపోయారు. చివరిలోజేమ్స్ ఆండర్సన్ ఐదు పరుగులకే ఔట్‌చేయడంతో బెయిర్‌స్టో సెంచరీపూర్తిచేయలేదు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ఐదు వికెట్లతో చెలరేగాడు. ఆతనితోపాటు కామరూన్ గ్రీన్ మిచెల్‌స్టార్క్ చెరో రెండు వికెట్లుతీసారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ధాటిగా ఆడటంతో తొలి ఇన్నింగ్స్‌లో జట్టు 592 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్‌పై 275 పరుగుల ఆధిక్యంలోనిలిచింది.ఈ స్కోరు అధిగమించి మ్యాచ్ గెలవడం ఆసీస్‌వల్ల అయ్యేపనికాదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

## విండీస్‌పై మూడోసారి కోహ్లీ సెంచరీ



**పోర్టావుప్రిన్స్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగాడు. మొత్తం 101 పరుగులు చేసాడు. తొలిరోజు 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రెండోరోజు ఆటను ప్రారంభించిన విరాట్ సెంచరీ పూర్తిచేసాడు. విండీస్‌పై ఇది మూడో సెంచరీ తన కెరీర్ లోనే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న విరాట్‌సెంచరీతో చిరస్మరణీయం చేసుకోవడంవిశేషం. ఇప్పటికే అత్యధిక టెస్టు పరు గుల్లో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించిన విరాట్ ఇపుడు ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ 8643 పరుగులుకూడా దాటేశాడు. విరాట్‌కోహ్లీ 8655 పరుగులతో కొనసాగుతున్నాడు. టెస్టు కెరీర్‌లో ఈ సెంచరీతోకలిపి విరాట్‌ఖాతాలోకి 29 చేరాయి. దీనితో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్‌కేన్ విలియమ్సన్ 28,మైకేల క్లార్క్ 28, హాషీమ్ ఆమ్లా 28 టెస్టుల మార్క్‌ని అధిగమించాడు. అలాగే సెంచరీల జాబితాలోక్రికెట్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 29తో కలిసి సమంగా నిలిచాడు. బ్రాడ్‌మన్‌కేవలం 52 టెస్టుల్లోనే 29 సెంచరీలు బాదగా విరాట్‌మాత్రం 11 టెస్టులు తీసుకున్నాడు.

## అతడిబౌలింగ్ స్పీడ్‌గన్ కంటే వేగం

### ఆసీస్ మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ



**ముంబయి:** స్టార్ క్రికెటర్ స్పీడ్‌గన్ జస్‌ప్రీత్‌బుమ్రా సేవలు మిస్‌కావడంపై ఆసీస్‌మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ స్పందించాడు. ఇలాంటి పేసర్ జట్టులో ఉంటే ఎంతోప్రయోజనకరంగా ఉంటుందని, ఆతడు స్పీడ్‌గన కంటే వేగంగా బౌలింగ్ చేస్తాడన్నాడు. గాయాలనుంచి కోలుకుని రావడం పేసర్లకు సవాల్‌తో కూడుకున్నదేనన్నారు. బుమ్రా జట్టులో లేకపోవడం టీమిండియాకు పెద్ద షాక్ అన్నాడు. ప్రపంచంలోనే ఉత్తమ బౌలర్లలో బుమ్రా ఒకడు. ప్రధాన బౌలర్‌ను కోల్పోవడం ఏజట్టుకైనా నష్టమే. మరీ ముఖ్యంగా బుమ్రా వంటి బౌలర్‌సేవలను భారత్ ఏడాదిపాటుమిస్ అయింది. ప్రత్యేకమైన శైలి కలిగిన బుమ్రా స్పీడ్‌గన్‌కంటే వేగంగా బంతులను సంధిస్తాడు. ప్రపంచంలోని చాలామంది బ్యాటర్లనుంచి సేకరించిన వివరాలప్రకారం బుమ్రా బౌలింగ్ ఎదుర్కొనడం చాలా కష్టం. గన్‌నుంచి వచ్చే బులెట్‌కంటే వేగంగా ఆతడి బంతి వస్తుందనేది వారి అభిప్రాయం ఇలాంటి బౌలర్లు ఉండటం జట్టుకు ఎంతో బలం. త్వరలోనే ఆతడు కోలుకుని పూఐర్తిస్థాయిలో బరిలోకి వస్తాడని అశిస్తున్నట్లు చెప్పాడు.

## 211 పరుగులకే ఎమర్జింగ్ ఇండియా ఏ-జట్టు ఆలౌట్




**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ వన్డే టోర్నమెంట్‌లోభాగంగా బంగ్లదేశ్‌తో జరుగుతున్న సెమీఫైనల్‌లో భారత్‌ఏ జట్టు ఇన్నింగ్స్‌ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 49.1 ఓవర్లు ఆడి 211 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ యష్‌ధుల్ 66 పరుగులతో అర్ధసెంచరీచేస్తే ఓపెనర్లు సాయి సుదర్శన్ 21, అభిషేక్‌శర్మ 34 పరుగులతో ఔట్ అయి నిరాశపరి చారు. బ్యాటింగ్‌ప్రారంభాఇంచిన భారత్ తొలుత నిలకడగానే ఉన్నా జట్టుస్కోరు 29 పరుగులవద్ద హాసన్ షకీబ్ వేసిన ఏడో ఓవర్‌చివరి బంతికి భారీ షాట్ ఆడిన సాయిసుదర్శన్ అక్బర్ ఆలీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలిడౌన్‌లో వచ్చిన నికన్‌జోస్ 17పరుగులు, మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ కలిసి ఇన్నింగ్స్ సర్దుబాటుచేసారు. కానీ ఒక్క ఓవర్ వ్యవధిలోనే ఇద్దరూ పెవిలియన్ బాటపట్టారు. దీనితో ఒక్కసారిగా జట్టు కష్టాల్లోకి వెళ్లింది. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ యష్‌ధుల్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ నిర్మించాడు. క్రీజులో నిలదొక్కు కుంటూ ఆడాడు. వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. అయితే రిఫన్ మండల్ వేసిన 49.1వ బంతికి భారీ షాట్ ఆడి రకీబుల్ హాసన్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. ధుల్ నిలకడగా ఆడినా ఆవలి ఎండ్‌లో వచ్చిన నిషాంత్ సింధు ఐదు, రియాన్‌పరాగ్ 12, ధ్రువ్‌ఒకటి, హర్షిత్‌రాణా తొమ్మిది మనవ్‌సుతార్ 21, మంగార్గేకర్ 15 తక్కువపరుగులకే వెనుదిరగడంతో భారత్ 211పరుగులకే రిమితం అయింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హాసన్, హాసన్ షకిబ్, హాకీబుల్ హాసన్ తలో రెండువికెట్లు తీయగా సైఫ్ హాస్సన్ సౌమ్య సర్కార్, రిపన్ మండల్ ఒక్కో వికెట్ తీసారు.

# వాణిజ్యం

## డీమార్ట్ చేతికి హెల్త్ అండ్ గ్లో


**బెంగళూరు, జులై 21:** అవెన్యూ సూపర్‌మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ వ్యాపారాన్ని నడుపుతున్న రాధాకిషన్ దమానీ, బెంగళూరుకు చెందిన బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో ను కొనుగోలు చేశారు. రాజన్ రహేజా, హేమేంద్ర కొఠారి నుంచి దమానీ ఈ డీల్ పూర్తి చేశారు. ఈ డీల్ రూ.700-750 కోట్లకు జరిగినట్లు విషయం తెలిసిన వ్యక్తుల ద్వారా వెల్లడైంది. దీంతో బ్యూటీ ఉత్పత్తుల రంగంలో కూడా దమానీ అడుగుపెట్టారు. బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో, బాంబే స్వదేశీ స్టోర్స్ తర్వాత రాధాకిషన్ దమానీ చేసిన రెండవ పెద్ద డీల్. దమానీ 2015లో బాంబే స్వదేశీ స్టోర్స్‌ని కొనుగోలు చేసిన విషయం విదితమే. హెల్త్‌అండ్ గ్లో 1997లో ప్రారంభమైంది. కంపెనీ తన తొలి ఫిజికల్ స్టోర్ చెన్నైలో ప్రారంభించింది.



అప్పటి నుంచి హెల్త్ అండ్‌గ్లో బెంగళూరు, మంగళూరు, పుణె, ముంబో, కొచ్చి, కోల్‌కతా, భోపాల్, భువనేశ్వర్, హైదరాబాద్‌లలో మొత్తం 175 స్టోర్లను ప్రారంభించింది. ప్రస్తుతం రాధాకిషన్ దమానీ నికర విలువ రూ.1,66,949 కోట్లుగా ఉంది. జూన్ 2023 త్రైమాసికం వరకు దమానీ 14 కంపెనీల షేర్లలో పెట్టుబడులను కలిగి ఉన్నట్లు కార్పొరేట్ షేర్ హోల్డింగ్ డేటా వెల్లడించింది. విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో దమానీకి గరిష్ఠ వాటా ఉంది. విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో ఆయన అతిపెద్ద వాటాదారుగా ఉన్నారు. ఇదే క్రమంలో ఇండియా సిమెంట్స్‌లో 21శాతం వాటా కలిగి ఉన్నారు. రాధాకిషన్ దమానీ ఇండియా సిమెంట్స్‌లో అతిపెద్ద పబ్లిక్ పెట్టుబడిదారు. అలాగే దమానికి టాటా గ్రూప్ చైన్ ట్రెంట్‌లో కూడా వాటాలున్నాయి.

## చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ 'పవర్'!

**చైనా, జులై 21:** ఆగ్నేయాసియా దేశాల్లో చైనా పలుకుబడికి చెక్ పెట్టేందుకు భారత్ సరికొత్త 'పవర్‌వ్యూహాన్ని' సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో భారత్ పెంచుకొంటున్న పునరుత్పాదక విద్యుత్ వనరులను ఇందుకోసం వాడుకోవాలని చూస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కీలక వ్యక్తులు వెల్లడించారు. ఈ విద్యుత్‌ను మయన్మార్, థాయ్‌లాండ్ మీదుగా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తున్నారు. ఈ గ్రిడ్ అనుసంధానతను పూర్తి చేసేందుకు ఎంతలేదన్నా కనీసం



పారిశ్రామిక రంగానికి ఆయువుపట్టైన విద్యుత్తును ప్రత్యేక గ్రిడ్ అనుసంధానం ద్వారా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తోంది. ముఖ్యంగా నాలుగేళ్ల పడుతుందని అంచనా. భారత్‌ద పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలను మరింత పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు తాజాగా గోవాలో జరుగుతున్న జీ-20 మంత్రివర్గ స్థాయి సదస్సులను వేదికగా వాడుకొంటోంది. పవర్‌గ్రిడ్ అనుసంధానంపై తాజాగా వివిధ దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా దీనిలో బ్యాంకుల మద్దతు, డెవలపర్ల పెట్టుబడిని సాధించడానికి జీ20 సభ్యుల నిర్ణయాలు కీలకమని వారు పేర్కొన్నారు.

## శ్రీలంక అధ్యక్షుడితో అదానీ భేటీ..

**న్యూఢిల్లీ, జులై 21:** భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. ఈ మేరకు శ్రీలంక అధ్యక్షుడితో సమావేశమైనట్లు గౌతమ్ అదానీ ట్వీట్ చేశారు. ఈ భేటీలో కొలంబో పోర్టు అభివృద్ధి పనులతో పాటు శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల పురోగతి గురించి చర్చించినట్లు తెలిపారు. 'శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో సమావేశం కావడం గొప్ప గౌరవం. ఈ భేటీలో శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న పలు ప్రాజెక్టుల గురించి చర్చించడం జరిగింది. కొలంబో పోర్టు వెస్ట్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధి, 50 మెగావాట్ విండ్ ప్రాజెక్ట్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ గురించి చర్చించాం' అని గౌతమ్ అదానీ ట్వీట్‌లో పేర్కొన్నారు.



కొలంబో పోర్టు వెస్ట్ టెర్మినల్ అభివృద్ధికి సంబంధించి మార్చి 2021న శ్రీలంక అధికారులు అదానీ గ్రూప్‌నకు లేఖ రాశారు. శ్రీలంక పోర్టు అథారిటీ, జాన్ కీల్స్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో కలిసి అదానీ పోర్ట్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ లిమిటెడ్ వెస్ట్ కంటైనర్ టెర్మినల్ నిర్మాణాన్ని చేపట్టనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో 35యేళ్లలో డబ్ల్యూసిటిని అభివృద్ధి చేయనున్నారు.

## మెక్‌డొనాల్డ్స్‌కు రూ.6 కోట్ల ఫైన్!

**వాషింగ్టన్, జులై 21:** చికెన్ నగెట్స్ తిందామని ఆశపడిన చిన్నారికి విపరీతమైన వేడిగా ఉన్న ఆహారం అందించినందుకు ప్రముఖ ఫుడ్ చెయిన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్‌కు భారీగా జరిమానా పడింది. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. ఒలివియా కారబల్లో అనే నాలుగేళ్ల చిన్నారి 2019లో ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడర్‌డేల్ సమీపంలో మెక్‌డొనాల్డ్స్ డ్రైవ్ ఇన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లింది. అక్కడ హ్యాపీ మీల్‌ను కొనుగోలు చేసింది. దానిని తినేందుకు కారులో బాక్స్ తెరవగా విపరీతమైన వేడిగా ఉన్న ఓ నగెట్ ఆమె కాలుపై పడింది. ఈ ఘటనలో ఆమె కాలుకు స్వల్ప గాయమైంది. దీనికి తోడు ఆమె భయంతో చాలా సేపు ఏడుస్తూనే ఉంది. దీంతో ఒలివియా కుటుంబ సభ్యులు మెక్‌డొనాల్డ్స్‌పై ఫ్లోరిడాలోని న్యాయస్థానంలో కేసు ఫైల్ చేశారు. కోర్టుకు చిన్నారి గాయం ఫొటోలు, ఆ సమయంలో పాప బాధతో ఏడుస్తున్న ఆడియోను అందించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆ చిన్నారికి గతంలో పడిన ఇబ్బందికి నాలుగు లక్షల డాలర్లు, భవిష్యత్తు కోసం మరో నాలుగు లక్షల డాలర్లు చెల్లించాలని మెక్‌డొనాల్డ్స్‌ను ఆదేశించింది. ఇది భారత కరెన్సీలో రూ.6.5 కోట్లకు సమానం. ఈ కేసులో మెక్‌డొనాల్డ్స్ తరపు లాయర్ స్పందిస్తూ కాలిన గాయం మూడు వారాల్లో తగ్గిన తర్వాత నొప్పి కూడా పోయిందని బాధితురాలి కుటుంబీకులు చెప్పారని వాదించారు. ఆమెకు 1.56 లక్షల డాలర్లు సరిపోతాయన్నారు. ఆ పాప ఇప్పటికీ మెక్‌డొనాల్డ్స్ ఔట్‌లెట్లకు వెళ్లి చికెన్ నగెట్లను తింటోందని చెప్పారు. కానీ న్యాయస్థానం మాత్రం 8,00,000 డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. పాప తల్లి కోర్టు బయట మాట్లాడుతూ, ఈ తీర్పు కీలకమని తాము న్యాయస్థానం నుంచి ఏమీ ఆశించలేదని చెప్పారు.




## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

### రూ.2 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జులై 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వారాంతంలో మార్కెట్లు ఊహించని నష్టాలను చవిచూశాయి. ప్రధానంగా ఐటి, మెటల్స్, ఎఫ్ఎంసిజి రంగాలు మార్కెట్లను కిందకు లాగాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 888 పాయింట్లు క్షీణించి 66,684.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 234.20 పాయింట్లు క్షీణించి 19,745 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ గరిష్ఠంగా 1000 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ సమయంలో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.2 లక్షల కోట్లు ఆవిరైంది. గత కొంతకాలంగా గరిష్ఠాలకు చేరుకున్న సూచి వారాంతంలో చతికిలపడింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంకు సూచి 46 పాయింట్లు, నిఫ్టీమిడ్‌క్యాప్ సూచి 136 పాయింట్ల మేర నష్టాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి.



ప్రధానంగా మార్కెట్లో ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ షేర్లలో తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నెలకొనడం, రిలయన్స్ ఆదాయాలపై ఇన్వెస్టర్ల ఆందోళనలకు కారణమయ్యాయి. ఆదాయ అంచనాలు తగ్గించుకోవడం ఇన్వెస్టర్లను అమ్మకాల వైపు నడిపించింది. దీనికి తోడు అమెరికా కీలక సూచీలు ఆర్థిక మాంద్యం రావొచ్చని సూచించడం, అక్కడి మార్కెట్లు నష్టాల్లో ముగియడం భారత పెట్టుబడిదారులను ప్రభావితం చేస్తోంది.

## టెస్లాతో రూ.1.64 లక్షల కోట్లు మస్క్‌కు షాక్

**వాషింగ్టన్, జులై 21:** ట్విట్టర్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు భారీ షాక్ తగిలింది. టెస్లా షేర్లు భారీ పతనంతో మస్క్ ఒక్కరోజే ఏకంగా 20.3బిలియన్ డాలర్ల అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.1.64 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. అయినప్పటికీ ఇంకా ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ధరలను మరింత తగ్గించాలని యోచిస్తున్నట్లు టెస్లా ప్రకటించింది. వడ్డీరేట్లు ఇలాగే కొనసాగితే విద్యుత్ వాహనాల ధరలను మరింత తగ్గించకతప్పదని మస్క్ వెల్లడించారు. దీంతో గురువారం నాటి అమెరికా స్టాక్ ఎక్ఛేంజీ ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేర్ల ధర భారీగా క్షీణించింది. షేరు ధర ఏకంగా 9.7శాతం కుంగింది. దీంతో ఒక్కరోజే ఎలాన్ మస్క్ సంపదలో 20.3 బిలియన్ డాలర్లు ఆవిర య్యాయి. ఈ యేడాది జూన్‌లో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ స్థాపించిన ఎల్‌విఎంహెచ్ షేర్లు భారీగా పతనమవ్వడంతో ఆయన సంపద తరిగిపోయింది. దీంతో మస్క్ మళ్లీ బెర్నార్డ్‌ను దాటి ప్రపంచ కుబేరుడి జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పుడు టెస్లా షేర్ల నష్టంతో వీరిద్దరి సంపదల మధ్య వ్యత్యాసం తగ్గింది. అయినప్పటికీ మస్కే ఇంకా తొలి స్థానంలో కొనసాగుతున్నారు.

## ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 21:** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ శుక్రవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలిరోజే ఈ ఐపిఒ బిఎస్ఇలో 59.80 శాతం ప్రీమియంతో రూ.39.95 వద్ద లిస్టింగ్ చేయ బడింది. అదే సమయంలో ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు రూ.40 వద్ద లిస్టింగ్ జరిగింది. బ్యాంకింగ్ కంపెనీ తన షేర్లను రూ.23 నుంచి రూ.25 ధరకు విక్రయించింది. అయితే లిస్టయిన తొలిరోజే మార్కెట్లలో ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ 12 జులై నుంచి 14 జులై 2023 వరకు తెరవబడింది. పెట్టుబడిదారులు దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి 3 రోజుల కాలంలో కొనుగోలు చేయడానికి లాట్ పరిమాణం 600 షేర్లుగా నిర్ణయించబడింది. అంటే ఐపిఒలో షేర్లను కొనుగోలు చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.15వేల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో కంపెనీ షేర్లు 133 సార్లు సభ్యత్వం పొందింది. ఐపిఒ జులై 14న 110.77 సార్లు సబ్‌స్క్రిప్షన్ చేయబడింది. రిటైల్ విభాగంలో 78.38 శాతం, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 135.71 రెట్లు నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 88.74 రెట్లు సబ్‌స్క్రిప్షన్ ఐపిఒ పొందింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.